Reg. No. M 4479.

ఆంధ్రపత్రిక

316145

Founder: K. NAGESWARA ROW. WEEKLY EDITION

37. vol. | Andhra Patrika Madras, Sunday, 22-10-44. తారణ సం॥ కార్తిక శు॥ పంచమి | No. 7

విడిపత్రిక 2 అణాలు.

భాషాప్రయుక్తరాష్ట్ర విభజన

రాయలసీమలో విముఖత లేదు

23 వ తేదీన బంద్ చేయవలెనని ప్రచారకసంఘసభ్యుల ఉద్బోధ

అనంతపురంలో

ఆనూరు, అక్టోబరు 19: ఆంధ్ర మహాసభ ప్రత్యేక ప్రచారక సంఘమువారు బళ్లారినుండి నిన్నటిదినము ఆదోని చేరిరి. ఆదోనిపుర ఆంధ్ర ప్రముఖులు వీరికి రైలు స్టేషనువద్ద స్వాగత మొసగిరి. సాయంత్రం 6 గంటలకు కదళేశ్వరస్వామి ఆలయములో బహిరంగసభ జరిగింది. శ్రీ టి. జి. తిమ్మయ్య శ్రేష్ఠిగారధ్యక్షత వహించిరి.

ప్రచారక సంఘమువారు యీదినము అనంతపురం చేరిరి.

అనంతపురంలో సభ

అక్టోబరు 20: ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ గా. హరిసర్వోత్తమరావు, జి. వి. పున్నయ్యశాస్త్రి, చెరుకువాడ నరసింహం పంతులు, నరసింహేశ్వర సత్యనారాయణగారు నిన్న ఇచటికి వచ్చి సాయంకాలం బ్యాంకు భవనమువద్ద జరిగిన సభలో రాష్ట్ర ఆవశ్యకతనుగురించి సవిరళముగ ఉపన్యసించిరి. శ్రీ కైప సుబ్రహ్మణ్యశర్మగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ సర్వోత్తమరావుగారు, ఇవం చేమాతరం ఆందోళన ఫలితముగ బయల్వెడలిన ఆంధ్ర ఉద్యమ చరిత్రను తెలుపుచూ దేశభాషలలో రాజ్యాంగము నడపి ప్రజాసముదాయమునకు జాతీయమగు రాజ్యాంగ పద్ధతులు సుగ్రాహ్యమైనట్లు ఈ యుద్యమములోని విశిష్ట ఆశయములను స్థూలంగా వివరించి యే ప్రభుత్వము వారు, కడప మనలోనే విభేదములు కల్పించి కొందరు రాష్ట్రవిభజనకు ప్రతికూలురున్నారనికూడ వాదింపుటకు పూనుకొన్నారనిరి. భాషాప్రయుక్తరాష్ట్ర విభజన సిద్ధాంతమునకు మనసీమలో అట్టిముఖత లేదని ప్రభుత్వమునకు రుజువుపరచుట మనవిధి కనుక ప్రజలు ఆందోళన జరిపి సరియగు ప్రత్యుత్తర మొసగవలెనని కోరిరి.

శ్రీ చెరుకువాడ నరసింహం, పప్పూరు రామాచార్యులు, కల్లూరు సుబ్బరావుగారలు భాషాప్రయుక్తరాష్ట్ర ఆవశ్యకతను గూర్చి ప్రసంగించినపిదప సభ ముగింపబడెను. ఈదినం ప్రముఖులు ధర్మవరమునకు వెళ్లిరి.

గుంతకల్లుసభలో ప్రసంగము

గుంతకల్లు, అక్టోబరు 19:

పప్పూరి రామాచార్యులుగారు (అనంతపురం) మొన్న సాయంత్రం గుంతకల్లు పంచాయతీబోర్డు ఆవరణలో జరిగిన బహిరంగసభ కధ్యక్షత వహించుచు, ఆంధ్రులలో భేదముల పుట్టించిన విశ్వవిద్యాలయస్థల నిర్దేశ క్లేశమును శ్రీబాగ్ ఒడంబడిక తొలగించెననిరి.

నరసింహేశ్వర సత్యనారాయణగారు ఉత్తరసర్కారులు సుభిక్షమగుటకు కారణము కృష్ణా గోదావరీ ప్రాజెక్టు లెట్లో, రాయలసీమ రక్షణకుకూడ తుంగభద్రా మున్నగు ప్రాజెక్టు లట్లనిరి. (స్వ. వి.)

అక్టోబరు 23

అన్నిప్రాంతాలలోను సభలు జరపండి

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు యిట్లు వ్రాయుచున్నారు:

ఆంధ్రమహాసభవారి ప్రత్యేక ప్రచారక కమిటీ ఇప్పటికి రాయలసీమలోని నంద్యాల, పాణ్యం, గుంతకల్లు, బళ్లారి, ఆదవానులకు ప్రయాణము చేసి ఆంధ్రమహాసభవారి విన్నపమునకు ముద్రాసుప్రభుత్వం వారిచ్చిన ప్రత్యుత్తరమును గురించిన్నీ, మహాసభ సభ్యత్వపు పెంపుదలనుగురించిన్నీ, సభలు జరిపి ప్రబోధగావించినారు. ఈ కమిటీవారు వెళ్లిన ప్రతీచోటను ప్రజలు చాల ఉత్సాహమును కనపరచినారు. ప్రభుత్వమువారిచ్చిన ప్రత్యుత్తరము, భారతదేశంలో భాషాధారక రాష్ట్ర నిర్మాణము ప్రజాప్రభుత్వమునకు ప్రధానాధారమనివిశ్వసించు ప్రతియొక్కరికిని నొప్పికలిగించునట్టిదిగా నున్నది. కాబట్టి ప్రజాహృదయము వ్యక్తపరచడానికి తగినచర్య ప్రజాభిమానంకలవారొక్కొక్కరునూ ఈ సదర్భమున అవలంబించితీరవలయును. అందుకుగానే ఆంధ్రమహాసభవారు ఈనెల 23 వ తేదీని అక్షేపక సభలకు ప్రత్యేకదీక్షాదినముగ నిర్ణయించినారు కాబట్టి ఈ 23 వ తేదీన ఆంధ్రదేశంలో అన్నిప్రాంతముల లోనూ ఈ క్రింది తీర్మానము చేసి మద్రాసు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికిని, ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శికిని పంపవలసినదిగా కోరడమైనది.

తీర్మానము

ఆంధ్రమహాసభవారు 18-12-43 న మద్రాసు గవర్నరుగారికి సమర్పించిన విన్నపమునకు వారిచ్చిన ప్రత్యుత్తరం మొత్తముమీద మిక్కిలి అసంతృప్తికరము. ఆంధ్రరాష్ట్రమును నిర్మించుచిమయమును ఘనస్వీకారించుటకు ఇది సదైన సమయము కాదని ప్రభుత్వమువారు అభిప్రాయపడుటకు ఈ సభవారు చింతించుచున్నారు.

మద్రాసు, చెంగల్పట్టుజిల్లాల విభజనను గురించిన్నీ బళ్లారి, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాలలోని నివాసులుఆలోచింపబడిన, ఆంధ్రరాష్ట్రములో చేరడానికి సమ్మతించు విషయమును గురించిన్నీ చాల వివాదమున్నదని ప్రభుత్వమువారు చేయువాదము విభజించి పాలించురాజనీతికి నిదర్శనముగా నున్నదని ఈ సభవారు అభిప్రాయపడుచున్నారు. ఆకారణముచేత ప్రభుత్వమువారి దృక్పథాన్ని అన్యాయమని ఖండించుచున్నారు. "రాయలసీమ జిల్లాలలోని ప్రజలుస్వయంనిర్ణయసూత్రమునఅనుసరించి నిర్ణయించే (అనగా ప్రజాభిప్రాయం) దానిని అనుసరించవలసినదని సభవారు ప్రభుత్వంవారిని సవాలు చేయుచున్నారు.

"Making "West End" Watches for you



మెయిన్‌స్ప్రింగు

గడియారములు గనుక లేకపోతే కర్మలకు మేము ప్రాణం. అది లేకపోతే మొదటి పెంపకు పుట్టుకేలేదు. ఇందులో గట్టిగా చుట్టబడి వుంటుంది. అది చక్కగా వాడి, దానిశక్తి బయట పర్చాలంటే దీనిపైన పర్చాలి అంటాడు. కడుపులో లేకపోతే చుట్టుగా గ్రేప్‌ఫ్రూట్ పరిమాణంగా "వెస్ట్ ఎండ్" మెయిన్ స్ప్రింగులు ప్రపంచమంతా వాడుతారు.

ఎవరికైనా సరిగా లేనందున ప్రపంచమంతా లక్షల్ని బాగుచేసి పెడుతుంది. మార్కెట్లలో దొరుకుతాయి. ఆర్డరు సర్వీసు అంటే క్రింద కేవలం పంపగలరనుచు చింతిస్తున్నాము.

డోర్డ్ 16" సైజు నికెల్ సిల్వర్ కేసు .... రు. 26/-
వెస్ట్ ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH CO.
BOMBAY CALCUTTA

భారతీయులస్థితి మరింత అధ్వాన్నమైనది

ద. ఆఫ్రికా కొత్త ఆర్డినెన్సుగూర్చి ఢిల్లీవర్గాల అభిప్రాయాలు

ప్రతీకారశాసనం అమలుజరుపవలెననుసూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 20: దక్షిణాఫ్రికాలో భారతీయులు ఆస్తిని సంపాదించు విషయమై ఇటీవల ద. ఆఫ్రికా పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన కొత్త ఆర్డినెన్సు ఢిల్లీలోని రాజకీయవర్గాలకు గొప్ప ఆశ్చర్యాన్ని కలుగజేసింది. ఈ కొత్త ఆర్డినెన్సు చాలా అక్రమమైనదని ఢిల్లీ ప్రముఖులు అభిప్రాయాలు తెలుపుచున్నారు.

కొత్త హైకమీషనరు

ఢిల్లీ, అక్టోబరు 20: ఇదివరలో మధ్య పరగణా ప్రభుత్వమంత్రిగానుండినట్టియు, ప్రస్తుతం నేపాలు డిఫెన్సు కౌన్సిలు మెంబరు అయినట్టియు దేశముఖగారు దక్షిణాఫ్రికాలో ఇండియా ప్రభుత్వపు హైకమీషనరుగా నియమింపబడిరనే విషయం గ్రహింపబడింది. సర్ సాఫ్రు అహమ్మదు ఖానుగారి స్థానానే వీరు యీ పదవికి నియమింపబడ్డారు.

స్మట్సు యీ విషయంలో ద్రోహం చేశాడని అంటున్నారు. పెగ్గింగు చట్టమూలన్ల ఇదివరకే దక్షిణాఫ్రికాలోని భారతీయులు అచటి స్థిరాస్తులను కొనుటకు అవరోధములు కల్పింపబడెను. యీ ఆర్డినెన్సువల్ల భారతీయుల స్థితి మరింత అధ్వాన్నమైనది. పెగ్గింగు చట్టము డర్బాను పరగణాకు మాత్రమే వర్తించింది. కాని, యీ ఆర్డినెన్సు నేటాలు రాష్ట్రాని కంతటికీ వర్తిస్తుంది. యీ ఆర్డినెన్సు ప్రకారంగా కొనబడి మండలి ఏర్పాటుచేస్తారు అక్కడ చిరకాపులైన యూరోపియను లెవరైనా, తమ ఇండ్లు వగైరా స్థిరాస్తులను అమ్ముజూపితే, యీ కొనుబడి సంఘమువారు కొంటారు. ఆవిధంగా వారు కొన్న ఆస్తులను తిరిగి కొంతకాలానికి యూరోపియనులకే అమ్ముతారు.

ఇదివరలో స్మట్సు వ్రాసియిచ్చిన ఒడంబడికప్రకారంగా, అక్కడ భారతీయులు ఆస్తులు కొనుక్కోవచ్చునని మరల ఉన్నది. వారి నివాసములను మాత్రము ప్రత్యేకంగా కొన్ని ప్రాంతాలలో ఉండేటట్లు నిబంధించవలెనని స్మట్సు అన్నాడు. ఈ వ్యవహారంలో ఢిల్లీలోని అధికారుల అభిప్రాయాలలో ఎట్లా ఉన్నదో ఇంకా తెలియలేదు. ఖరేగారు ఢిల్లీలో లేరు. 24 తేదీని ఢిల్లీకివస్తారు దక్షిణాఫ్రికాలో ఇండియా హైకమీషనరుగా వున్న సర్ సాఫ్రుగారి అభిప్రాయములు యెట్లున్నవో యీ విషయంలో తెలస్తాయి.

ప్రతిక్రియలు

దక్షిణాఫ్రికాలోని భారతీయులకు అచటి ఆంగ్లేయులు ఏవిధంగా అక్రమం చేస్తున్నారో అదేవిధంగా భారతదేశంలోని దక్షిణాఫ్రికా నివాసులకు యూరోపియనులకు కూడా ఇండియాలో అటువంటి ప్రతీకార శాసనమే అమలుపరచాలి. దక్షిణాఫ్రికాకు ఇండియానుంచి రవాణాలులేకుండా ఆర్థికమైన ఆంక్షలు ప్రయోగించాలి. దక్షిణాఫ్రికా సరకులను ఇండియాకు రానీయకుండా నిషేధించాలి దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో ఇండియాప్రభుత్వం సౌమ్యంగా సాగించిన సమాధాన రాయబారాలు విఫలమైనవి. కాబట్టి ఇండియా గవర్నమెంటు కఠినమైనపద్ధతి దక్షిణాఫ్రికా విషయంలో అవలంబించాలి. నవంబరు నెల 17 వ తేదీన ఢిల్లీలోజరిగే అసెంబ్లీ సభలో యీ వ్యవహార విషయం తప్పకుండా చర్చకు రావాలి

డా॥ ఖరేగారి అభిప్రాయం

నాగపూరు, అక్టోబరు 20: ఖండాంతర భారతీయ వ్యవహార శాఖా సభ్యులైన డాక్టరు యస్. బి. ఖరేగారు యీ వ్యవహారాన్ని గూర్చి యీ క్రింది విధంగా తమ అభిప్రాయం చెప్పారు:—

సమానహక్కు గౌరవాలు పొందడానికి, ప్రజలు రాజ్యరక్షణకై రక్తం భారపోయాలి అనేటట్లయితే, భారతీయులకు అట్టిహక్కు గౌరవాలకు పూర్తిగా అర్హత ఏర్పడింది.

బర్మాలోని భారతీయుల విషయమై బర్మాను తిరిగి బ్రిటిషువారు జయించిన తర్వాత ఆలోచించవలసియున్నది. బర్మాను జపానువారు ఆక్రమించడంవల్ల అనేక భారతీయులు చాలా నష్టపడ్డారు.

దక్షిణాఫ్రికాలోని భారతీయుల హక్కుల విషయంలో ఇండియా ప్రభుత్వ అభిప్రాయానికి భారతదేశ ప్రజాభిప్రాయానికి వ్యత్యాసం ఏమీలేదు. దక్షిణాఫ్రికాలో యూరోపియనులు నివసించే ప్రాంతాలలోని స్థిరాస్తులను అనటి భారతీయులు కొనుక్కొనే విషయంలో కొన్ని నియమనిషేధ నిబంధనలను కల్పిస్తూ ఒక ఆర్డినెన్సు తయారు చేయబడింది. ఆ విషయంలో అచటి భారతీయ కాంగ్రెసు సభవారికిన్నీ, అచటి యూరోపియను ప్రభుత్వానికిన్నీ ఒక రాజీపడింది యూరోపియన అవాసప్రాంతాలలోని స్థిరాస్తులను భారతీయులు కొనుక్కొన వచ్చునుగాని కొనుక్కొన్న ప్రదేశంలో భారతీయులు కాపురం ఉండకూడదు! ఇది మంచి రాజీపద్ధతి కాదు. కాని భారతీయులు ఆర్డినెన్సుకంటె యీ రాజీపద్ధతి మేలని అంగీకరించారు కాని, యీ సమాధానపర్యవసానం కూడా అచటి భారతీయులకు లేకుండా అట్టి స్వల్పవకాశంకూడా లేకుండా తొలగింపబడింది. అచటి యూరోపియనులు అచటి భారతీయులకు ప్రతికూలురుగా ఏకమైనారు. ఆసేక యుద్ధరంగాలలో భారతీయసైన్యములు చాలా అద్భుత ధైర్యసాహసాలతో పోరాడుచున్నవని స్మట్సున్నూ చర్చిలున్నూ చాలా ప్రశంసిస్తున్నారు. బ్రిటిషు ఆస్తికాను రక్షించడానికి వారు అపూర్వమైన త్యాగం చేసి రక్తధారపోస్తున్నారు కాని, ఆ త్యాగమునకు తగిన ప్రతిఫలంగా వారికి సమాన హక్కు స్వాతంత్ర్యాలు లభించడంలేదు

బంధుదర్శనసౌకర్యం: నెహ్రూ తిరస్కరణ

నియమాలు గౌరవప్రదంగా లేవు

బొంబాయి, అక్టోబరు 20: సన్నిహిత బంధువులతో ఖైదు గృహ కృత్యాలను గురించి సంభాషణలు చేసుకోవడానికి కాంగ్రెసు కార్యకర్తసభ్యులకు భారత ప్రభుత్వంవారు ఈమధ్యనే ప్రసాదించిన సౌకర్యాన్ని ఉపయోగించుకోవడానికి అహమ్మదునగరుకోటలో నిర్బంధితులై యున్న పండిత జవహర్‌లాలు నెహ్రూగారు నిరాకరించినట్లు తెలుస్తున్నది.

ఒకానొక చుట్టానికి వ్రాసిన ఒక లేఖలో జవహర్‌లాలుగారు ఇలా వ్రాశారు: "ఈ సందర్భ సంభాషణలకు సామాన్యంగా అనుమతిచే పద్ధతులు నాదృష్టిలో నేను పెట్టుకొన్న గౌరవ ప్రతిష్ఠా నిర్వచనానికి గాని, నా ప్రియ బాంధవుల గౌరవ ప్రతిష్ఠకు గాని అనుగుణంగా వుండేటట్లు కనిపించడంలేదు. కాబట్టి నీవు గాని, మనబంధువుల్లో మరెవరయినా కాని ఇక్కడికి వచ్చే శ్రమగాని, వచ్చి చూడడానికి అర్జీ పెట్టుకొనే శ్రమగాని తీసుకోగూడదని నా కోరిక."

మాస్కో సంభాషణల ముగింపు

భవిష్యత్సహకారానికి రష్యా కోరిన షరతు

లండను, అక్టోబరు 21: బ్రిటిషుప్రధాని చర్చిలు, ఈడెన్‌తోనూ తన ఇతర అధికారులతోనూ గూడా సుదీర్ఘంగా మాస్కోనుంచి బయలుదేరి లండను చేరాడు స్టాలిన్ విమానాశ్రయందాకా వచ్చిసాగనంపారు.

బయలుదేరేముందు చర్చిల్ ఇలా చెప్పాడు:— నామిత్రుడైన స్టాలిన్‌తో అతి సన్నిహితంగా ఇంతకాలం మాట్లాడటం నాకు చాలా ఆనందాన్ని, గౌరవాన్ని కలుగజేసింది. మాపరామర్శ ఆదరానికి స్నేహానికి ఎంతో కృతజ్ఞులము. మేము చాలా గట్టిగా కృషిచేశాము కృషీవలుల, సైనికుల కాన్సులుగా మెలగాము."

పోలిషుప్రధాని మికొలాజిక్, విదేశాంగమంత్రి రోమర్ ప్రా॥ గ్రాబీస్కీగూడా శుక్రవారం మాస్కోనుంచి బయలుదేరారు.

పోలిష్ సమస్య

చర్చిలు-స్టాలిన్ సంభాషణలలో పోలిషు సమస్య ప్రధానమైన అభివృద్ధిగాంచినదని శనివారం లండనునుంచి వెలువడిన అధికార ప్రకటన చెబుతోంది. సోవియట్, బ్రిటిషు ప్రభుత్వాలు ఈ విషయమై చాలా సన్నిహితంగా చర్చించినయి. ఈ చర్చలలో దురభిప్రాయాలు బాగా తగ్గినయి. ముఖ్యవిషయాలగూర్చి ఇంకా సంభాషణలు జరుగుతున్నాయి. అందుకి సంబంధించిన విషయంలోనూ ఆగ్నేయ ఆసియాలో గలుగుతున్న మార్పులుగూడా పూర్తిగా చర్చించారు.

బల్గేరియా యుద్ధవిరామ సంధి షరతుల సందర్భమున అగ్రిమెంటు కుదిరింది. యుగోస్లేవియాలో వెనకంజ వేస్తూన్న జర్మనుల సంహారానికి సంయుక్త కృషి చెయ్యటానికి ఉభయులూ అంగీకరించారు యుగోస్లేవియా రాజాభిమానపార్టీ, జాతీయోద్యమపార్టీకి ఏకీభావం కుదర్చి ఆసమస్యనుపరిష్కరించదలిచారు యుద్ధానంతరం యుగోస్లేవియా దానిఇష్టానుసారం వచ్చిన రాజ్యాంగాన్ని నిర్ణయించుకొనే అధికారం ఇచ్చినట్లు వీరుపోదు. అన్నిరంగాల్లోనూ మిత్రవిజయాలను గూర్చి ఆశాజనక విశ్వాసం వెల్లడించబడింది."

నిరాశాసూచనలు

మాస్కో సంభాషణల పర్యవసానాన్ని గూర్చి నాజీకి నిరాశావాతావరణం పెరిగిపోతోందని ఒక ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఆపలు తీసూ అంతా సరిహద్దుదగ్గరే వచ్చిందట. మాస్కో సంభాషణలలోనే పోలండు సరిహద్దులు పరిష్కరిస్తారని పోలిషుప్రధాని కలలోనైనా అనుకోలేదట. యుద్ధకాలంలో జరిగిన మార్పులు శాశ్వతమైనవి కావనీ, యుద్ధానంతరం జరిగేవే సవ్యమైనవనీ మిత్రరాజ్యాల నాయకులు చెబుతూ వచ్చారు గాబట్టి అల్లాగే జరుగుతుందనుకున్నారట.

తూర్పున కర్జనులైను పడమర ఓడర్ లైను సరిహద్దులు గానించుకోవాలని వారన్నారట. ప్రజలచే ఎన్నుకోబడ్డ పార్లమెంటు లేందే, వాళ్లను సంప్రదించనిదే ఎల్లా సాధ్యపడుతుందని ఈయన అన్నాడట వారన్న ప్రకారం జరిపిట్లయితే 120

4 వ పేజీ చూడుడు

బెల్‌గ్రేడ్ రష్యనుల కైవశం

తూర్పుప్రష్యాలో సోవియటు పురోగమనం

మాస్కో, అక్టోబరు 20: యుగోస్లావియా ముఖ్యపట్టణమగు బెల్‌గ్రేడ్ రష్యనుల స్వాధీనమైనదని మార్షల్ స్టాలిన్ ఉత్తరువు చెబుతున్నది.

హంగరీ రహదారులకూడలిస్థలమగు డ్రెబెజెన్ కూడా రష్యనుల కైవశమైనదని మరొకప్రకటన చెబుతోంది.

బుడాపెస్టుకు 115 మైళ్ల తూర్పునగల యీ పట్టణం లిమచేసుకు గురిపోయినట్లు నేటి జర్మన్ ప్రకటన చెబుతోంది. ప్రతివీధి, ప్రతి ఇంట్లో పోరాటం సాగించిన తరువాతనే జర్మనులైనకు లాపట్టణం కరులు కొన్నారని జర్మన్ హైకమాండ్ వ్యాఖ్యాత వాన్ హామర్ తెలిపెను.

తూర్పుప్రష్యాలో సోవియట్ల పురోగమనం

రష్యనులు తూర్పుప్రష్యాలో 9 మండి 12 మైళ్లదూరం ముందుకు తోసుకొని వచ్చియున్నారని జర్మన్ వార్తాసంఘ సైనిక విమర్శకుడు యీరాత్రి దెలిపెను.

తూర్పుప్రష్యాలో రోనీ డెనర్ హీత్ ప్రాంతంలో రష్యనులు జర్మన్ శ్రేణిని ఛేదించారని జర్మన్ వార్తా సంఘం దెలుపుతోంది.

టార్పేతియను రంగం

కార్పేతియన్ రంగంలో రష్యనులు అన్ని ప్రదేశాలలో ఆ కొండలను వెనుకకు నడిపి ముందజ వేస్తున్నారు. బ్రాటిస్లావు నుండి యుగోస్లావియాలో బిగ్ గేట్సు వరకు ఇయ్యిమైళ్లదూరానికి గల యీ దుర్గశ్రేణి దాదాపు అర్ధభాగము భగ్నమైనది. సోవియటుదళాలు స్లోవాకియాలో విజృంభించినపుడు దిగువ కార్పేతియనుల సగభాగము వెనుక యుడిపాయెను.

(రాయిటరు)

ఆకెనునగరపతనం

ఆంట్వర్పుకు ఉత్తరాన మిత్రసేనల కొత్తవిజృంభణ

లండను, అక్టోబరు 21: ఆకెనునగరం పూర్తిగ అమెరికాసేనల వశమైనదని నేటిదినం వెలువడిన అధికారప్రకటన తెలుపుచున్నది.

ఆంట్వర్పుకు ఉత్తరంగ బ్రిటిషుసేనలు కెనడాసేనలు టాంకులు విమానాల సహాయంతో కొత్తవిజృంభణ ప్రారంభించినట్లు మరొకప్రకటన గావింపబడినది.

జయప్రకాశ్‌గారిపై రాజద్రోహనేరం

లండను, అక్టోబరు 20: ఇక్కడికి వచ్చే వార్తలనుబట్టి చూస్తే కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రముఖసభ్యుడైన జయప్రకాశ్‌నారాయణగారిని రాజద్రోహనేరానికై విచారణ చేయనున్నారని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో స్వరాజ్యభవనం వారున్ను, భారతీయ సభ్యులు ఛేదకేసువారున్ను, భారతస్వాతంత్ర్యోద్యమ సమితివారున్ను కలసి జయప్రకాశ్‌నారాయణగారి పరంపరహించి ప్రపంచమంతటా ఆందోళన లేవ నెత్తడానికి సంకల్పించి నట్లుకూడ తెలుస్తున్నది. ఈ విషయాన్నిగురించి చర్చించడానికి పార్లమెంటు సభ్యుల సమావేశంకూడా జరగటి యేర్పాటు చేయబడినట్లు వినవచ్చింది.

86 వేల టన్నుల ధాన్యాలు పురుగులు పట్టినవి

కలకత్తా, అక్టోబరు 20: బెంగాలు రాష్ట్ర హిందూ మహాసభ వారికి తెలియవచ్చిన వార్తనుబట్టి, ఢాక్కా జిల్లాలోని నారాయణగంజ్‌లోని ప్రభుత్వ గిడ్డంగులలో, గోదుమలు, పిండి, బియ్యము, శెనగలు మొత్తం 86 వేల మణుగులు పుచ్చి పురుగులు కారిపోవుచున్నట్లు తెలియుచున్నది.

ఒకవారం దినములు తీవ్రమగు పోరాటం జరిగిన పిమ్మట ఆకెనునగరము అమెరికా సేనల వశమైనట్లు నేటిదినం వెలువడిన అధికార ప్రకటన తెలుపుచున్నది. యీ నగరానికై యింకను కొంతకాలము యుద్ధము జరుగవలసియుండునని సైనికాధికారులు తలచినగాని శత్రు ప్రతిఘటన అధికముగ నున్నను మిత్రసేనలు నగరమును పూర్తిగ స్వాధీనపరచుకొనగలిగిరి. ఇంకను అచ్చటచ్చట స్వల్ప ప్రతిఘటన సాగుచునే యున్నది. మొత్తంమీద యిచ్చట 12 వేల మంది ఖైదీలు పట్టువడిరి.

హాలండులో కొత్త విజృంభణ

హాలండులో ఆంట్వర్పుకు ఉత్తరంగ కెనడాసేనలు బ్రిటిషు సేనలు విమానాలు టాంకుల సహాయంతో నేడు ఉదయం కొత్త విజృంభణ ప్రారంభించిరి. ఈవుల్లాండు ప్రాంతంలోనున్న రెండు జర్మను దళాలను ప్రత్యేకించి ఈ ప్రాంతంలోయున్న మిత్రసేనల పార్శ్వములకు అపాయము తొలగించుటకై ఈ విజృంభణ ప్రారంభింపబడినది.

బెల్టు ప్రాంతం

బెల్టు ప్రాంతంలో బ్రెస్కెన్సుకు దక్షిణంగ మిత్రసేనలు పురోగమనం సాగించినవనియు, హాలండు బెల్జియం కోస్తాకు 2 మైళ్లు వైరుతిగనున్న మిడిలుబర్గు నగరము, ఆర్డెనుబర్గు నగరము మిత్రసేనలవశమైనట్లు ప్రకటింపబడినది. మిత్రసేనల పురోగమనంవల్ల శత్రుసేనలున్న ప్రదేశం మరింత సంకుచితమొనర్పబడినది. కడచిన 24 గంటలలో ఈ చక్రబంధంలో తగులుకొనియున్న జర్మను సేనలస్థితి మరింత క్లిష్టమైనది కాని శత్రువులకు గత్యంతరం లేనందున తుదివరకు వారు పోరాడక తప్పదని చెప్పవచ్చును.

నెదర్లేజు ప్రాంతంలో పురోగమనం సాగిస్తున్న మిత్రసేనలు నెదర్లేజుకు దక్షిణంగ అమెరికా స్టేషనువద్ద శత్రు ప్రతిఘటన నెదుర్కొనుచున్నవి. ఈ ప్రాంతంలో రోళ్లు బురదతో నిండియున్నందున పురోగమనం కష్టసాధ్యమగుచున్నది

ఆల్సేసులోనేను సరిహద్దువద్ద

ఫ్రాన్సుసేనలు ఆల్సేసులోనేను సరిహద్దులకు 2½ మైళ్ల దూరంలో నున్నవనియు, ఈ ప్రాంతంలో తీవ్రయుద్ధం జరుగుచున్నదనియు ఒక ప్రకటన గావింపబడినది.

బెల్ఫర్టుకు 40 మైళ్లు ఉత్తరంగనున్న బ్రూయర్స్ గ్రామాన్ని అమెరికాసేనలు స్వాధీనపరచుకొన్నట్లు జర్మన్ వార్తా సంఘవార్త

గాంధీజీ ప్రాయోపవేశ ఆలోచన అబద్ధం

నీలివార్తలను ప్యారీలాల్ ఖండించుట

బొంబాయి, అక్టోబరు 21: మత సామరస్య సాధనకై మహాత్ముడు ప్రాయోపవేశం చేసేవిషయమై ఆలోచిస్తున్నాడన్న నీలివార్తలు అబద్ధమని గాంధీజీ కార్యదర్శి ప్యారీలాల్‌గారు బొంబాయి సెంటినల్ తంతికి సమాధానంగా వ్రాశారు.

డా॥ సయ్యద్‌గారి అస్వస్థత

డా॥ సయ్యద్ మహమ్మద్ గారు చాలా బలహీనంగా వున్నారు. వార్ధా సివిల్ సర్జను, శివశర్మగార్లు వీరిని పరీక్షచేసిరి డా॥ మహమ్మద్‌గారు నిన్నను సేవాగ్రామమునకు పోదలచారు. కాని బలహీనత కారణంగా వెళ్లలేకపోయారు. నేడు వీరు గాంధీజీని సందర్శించారు. మృదులాబెన్ సారాభాయ్‌గారు మహమ్మద్‌గారికి పరిచర్యచేయుచున్నారు.

వార్ధాగాంధీ, అక్టోబరు 20: సంగీత మార్తాండ పండిత ఓంకార నాథ్‌జీ, ఇండియాకు సంగీత విశ్వవిద్యాలయాన్నికై తాను తయారుచేసిన ప్రణాళికను గురించి నేడు గాంధీజీని సందర్శించి సమగ్రంగా చర్చించిరి. విశ్వవిద్యాలయ నిర్మాణ స్థానాన్నిగూర్చికూడా ముచ్చటించిరి

ఫలాంఅను స్థలమును శత్రువు ఖాళీచేసెను

క్యాండి, అక్టోబరు 20:

ఫలాంఅండి శత్రుసేన ఉపసంహరించడి వల్ల ఆ ప్రదేశాలలో యుండే 40 వేల కొండజాతులమీద పట్టువ్రేలలో జారిపోతున్నది. జపానువారిని తరిమివేయుటకు ఆ కొండజాతులు కూడా సహాయపడ్డారు.

(ఆ. ప్రె)

బాల్కన్స్, అక్టోబరు 20: గ్రీసులో గొరిల్లాదళాలు జర్మనులను ఉపద్రవపరుస్తుండబట్టి దక్షిణ గ్రీసునుండి జర్మనుల ఉపసంహరణ తొందరగా సాగుచున్నది. బ్రిటిషు అగ్రదళాలు థెబెస్‌ను ఆక్రమించినవి ఈ పట్టణం ఏథెన్సుకు ఎనుదగా 40 మైళ్లలో ఉన్నది. (రాయిటరు.)

ది భారత లక్ష్మీ బ్యాంకు, లిమిటెడ్.

(స్థాపితం : 1929)

మచిలీపట్టణం.

బ్రాంచీలు:—నరసాపురం—గుడివాడ.

ఈ బ్యాంకు యొక్క బ్రాంచి వివాదపడ్డ జిల్లా "బొబ్బిలి" లో స్థాపించుటకు డైరెక్టర్లు నిశ్చయించిరని తెలుపుటకెంతయు సంతసించుచున్నాము. కొలది రోజులలో బ్రాంచి ప్రారంభోత్సవము జరుపబడును.

ఏజెంట్లు, అకౌంటెంట్లు కావలెను. అనుభవము గల దరఖాస్తుదారులు వచ్చును. కనీస వేతనములను తెలుపుచు దరఖాస్తులను బ్యాంకునకు 30-10-44 తేదీలోగా పంపుకొనవచ్చును

బందరు, 17-10-44. } భో॥ వెంకటరత్నం, సెక్రటరీ.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్సు.

ప్యాక్టరీ మధురరోడు తిరుచినాపల్లి

కార్యాలయము 129 పద్దబజారు తిరుచినాపల్లి

పంచ్రా క్వాలిటి వజ్రములు

అధరణములకు ప్రసిద్ధి చెందినవి

అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును.

నమ్మకమైన నీర్ లాట్లు

నూతి శ్రీరాములుశెట్టి H.S. కృష్ణమూర్తి శెట్టి

ప్రపియట్రస్టు

N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు.



NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్ రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,
225, హారిసన్ రోడ్, కలకత్తా.
సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.
మద్రాసు బ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8, గోడవున్ వీధి. జి. టి., మదరాసు.
225, Harrison Rd. Calcutta.
Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.



నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హెడ్ ఆఫీసు: — మర్కంటైల్ బిల్డింగ్స్, నెం. 9 బాలాబజారు, కలకత్తా.
బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.
సబ్ ఆఫీసు-బిసెంట్‌రోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్).



చర్మవ్యాధులకు ప్రపంచమున గొప్ప ఔషధము
జాంబక్, యెక్జిమా, కురుపులు వగైరాలను పారద్రోలును.
చర్మవ్యాధులు గాయములను మాన్పుటకు జాంబక్ ప్రపంచములో అమోఘమైన మరు ఈ ఆయింటుమెంటును కత్తిగాట్లమీద గాని లేక వ్రణముమీద గాని రాచిన, సుఖముగాను త్వరగాను మాన్పును. జాంబక్‌లోని విలువైన మూలికలనూనెలు త్వరగా రక్త నాళములలోనికి యింకి బాధను, రక్తము కారుటను మాన్పును. జాంబక్ గాయమును మచ్చపడకుండా మాన్పును.
ఏజంట్లు:—మెసర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.
ఎల్లప్పుడు జాంబక్ నే వాడుడు.
ZAM-BUK
ఇందులో జంతువుల క్రొవ్వు లేదు.

కథలు - గాథలు

క్రీ. శ. 1509 నాటి కూచిపూడి భాగవతులు

శ్రీ కృష్ణదేవరాయలవారి సభతి అన్నగారైన వీరనరసింహదేవరాయలవారు కృష్ణదేవరాయలవారికిపూర్వం అనగా 1503 మొదలు 1509 వరకూ విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించారు. ఆయనసమక్షంలో కూచిపూడిభాగవతు లొకానాటకాన్ని ప్రదర్శించినట్లున్నూ వారు ప్రదర్శించినది సాధారణమైన నాటకము గాక, అప్పట్లో ఆ సామ్రాజ్యంలో ఒకసామంతుడు చేస్తూవుండిన ఘోరకృత్యాలను గురించిన నాటక ప్రదర్శన మనిన్నీ దానిఫలితంగా రాయలవారు అక్కడి అన్యాయంసంగతి విచారించి ఆసామంతుడి శిరశ్ఛేదం చేయించినట్లున్నూ మెకంజీదొరగారు సేకరించి యుంచిన "లోకల్ రికార్డ్సు"అనే కవిలెలలో మాచుపల్లి క్రైస్తీయతులో నున్నది. ఈకవిలెలన్నీ సంపుటములుగా కట్టబడి ఇప్పుడు చెన్నపట్నం ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములో నున్నవి. ఈక్రైస్తీయతులో కొంతభాగమును డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు రచించిన విజయనగరసామ్రాజ్య మూడవ రాజవంశచరిత్రలో ఒక అనుబంధముగా చేర్చినారు. దాని నికింద నుదాహరిస్తున్నాను.

"ఆయన (సంబెటసురవరాజు) చాలా దినములు జీవించి ప్రభుత్వము చేసినందున ఆయనను తాత సురవరాజు అని చెప్పుకొనేవారు... ఆసురవరాజు ప్రభుత్వములో ప్రజలపు అతిదారుణశిక్ష చేయిస్తూవుండేవారు. ప్రజలవద్ద ద్రవ్యాకర్షణచేసి శేరెడుడల త్వరగా పొయ్యి యీవ్రకారముగానే తలాశ్శీలు చేస్తున్నారు గనుక యేలినవారికి తేటపడేటం బంబ్రాతుల వేషం వేసుకొని(యిద్దరు, కొకడు స్త్రీవేషం వేసుకొని, సంబెట సురవరాజు వలెనే ఆవేషగాడు కూర్చుండి, రాయల సమక్షమందు ఆస్త్రీయొక్క స్తనాలకు నిరుతలు పట్టించి పాయ్కి యివ్వమని తలాశ్శీలు చేసినట్టు వినికిచేసినారు అప్పుడు రాయల

* చిరతలు: రెండుకర్రలను చేర్చి ఒకకొనలో కట్టి రెండవకొనలను విడదీసి రెండు చేతులతో పట్టుకుని ఆసందున చేతిప్రేళ్లను అడక్కత్తెనను ఒత్తినట్లు ఒత్తడానికి చిరతలు

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

వేయడం అనేవారు, 'శిస్తువసూళ్లలో చిత్రహింసలు' అనే శీర్షికకింద 18-7-1943 తేదీ ఆంధ్రపత్రిక.

వారు చూచి 'అదియే'మని అడుగగా ముఖస్తులయినవారు భాగవతులుఖుతా ఆపర్తమానము తెలిసి "శిద్దనటం శీమలో సంబెట సురవరాజు అనే ఆయన ప్రజలవద్దనుంచి ద్రవ్యాకర్షణచేశేయెడల స్త్రీలను తీసుకవోయి యీప్రకారముగానే తలాశ్శీలు చేస్తున్నారు గనుక యేలినవారికి తేటపడేటం దులకై యీప్రకారం వేషములు కట్టి విరికి చేశినా" రని విన్నపం శాయగా చాలా తీక్ష్ణంచేశి, మరునాడు ఉదయమందు ఆ సంగతి తిరుగా జ్ఞాపకనేయునని సుబస్తులయినవారికి ఆజ్ఞయిచ్చినారు. ఆరాత్రి కీర్తన సాంతేన మయినపెనుక తెల్లవారిన పిమ్మట రాయలవారు కాలోచితకృత్యములు తీర్చుకుని, ఆస్థానమునకు వచ్చి పేరోలగమునందు తమవద్ద కార్యభారకులు వచ్చి సంబెటసురవరాజుగారి వర్తమానం జ్ఞాపకం చేయగా విని ప్రధానులను సేనానాయకులను పిలిపించి మెహిము [మొహిము. (మొహిము) ఒకముఖ్యకార్యము, అగత్యమైనపని.] సైన్యము శిద్ధంచేయించవలసినదని శెలవు యివ్వగా ఆస్థానపంజరములో నిలుక "జయం, జయం, జయం" అని మూడుసార్లు పలికినది. ఆపలుకులు మహారాజు విని 'యిదే మనకు శకునము' అని అప్పుడే పేషుఖానే బయట వేయించి, కోట పశ్చిమద్వారము వెలుపట భానుజెండా వేయించి శిబ్బందీ బట్టువాడాలుగ చేయించి సైన్యం యాత్రకు ఖర్చు నెచ్చములకు యిప్పించి ఆమెహిముకు రాయలకొమారుడు అనిపించుకొని వున్న యిసుమాలఖాను డనే తురక సర్దారుడుగా

(6-వ పేజీ చూడుడు)

దళవాయి సాంబయ్య - -గెజ్జెలగడికనుమయుద్ధం

"నా పేరు దళవాయి సాంబయ్య, నేనే యుద్ధంపట్ల సాంబమూర్తిని. మీరు యింతగా ఆలోచన చేసుకుని వచ్చి కేశవప్పనాయనిఖాద్ద దండ్రెత్తి యుద్ధంచేసి చంపుతా మని అనుకున్నారు. అతణ్ని బ్రతికించుకొనిపోయి గాయాలు కట్టించే వాణ్ని నేను ఉన్నాను. ఆ యుద్ధమొక్క మంత్రిని నేను. ఇక్కడెంతమాత్రము యుద్ధం చేస్తారో నేను చూస్తాను. రమ్మ'న మని సమాచారం అంపిస్తే వారు తిరుగా సమాచారం అంపించినదయనం - 'నీవు బ్రాహ్మణుడవు. ఎక్కడనైనా పంచాంగం చెప్పుకొని బ్రతికేవాడివి. ఇంత ఔత్రవంతం యక్కడి నుంచి వచ్చింది? ఇదిగాక యీమాటు నీకున్న పౌరుష్యకాలం వచ్చింది గనుక యింతగా మా రాజ్యంలోకి చొచ్చి వచ్చినావు." అని సమాచారం అంపించినంతట్లో తిరిగి సాంబయ్యగారు బహుకోపంచేసి, బ్రాహ్మణికి పరశురాములవారు చెప్పినవాక్యం 'ఇదం బ్రాహ్మణదు ఔత్రం శాపాదపి శరాదపి' అన్న న్యాయం వున్నది గనుక నేను యుద్ధం శాయనాయను. మీరు క్షత్రియులన్న మాట నిబద్ధి గనుక మీరు యుద్ధంలో తొలగిపోక రమ్మన మనిన్ని, యిది గాక యీమాట మీరు తొలగిపోతే..." అని సమాచారం అంపించినంతట్లో మైసూరువారు అతిత్వరగా యుద్ధానికి తర్లి వచ్చినారు. అప్పుడు పక్కమొనను పటాభిరామయ్యగారు నాల్గువేల కాలిబలంతోను, రెండు వేలసుర్రంతోను ఉత్తరపు పక్కను, దక్షిణంగా నరసయ్యగారు రెండువేల కాలిబలంతోను, మెడట సాంబమూర్తిగారు నాలుగువేలసుర్రమున్ను, అరువేల కాలిబలమున్ను, నూరు ఫిరంగీలు, మందుసంకు పట్టించుకొని సిద్ధంగా వున్నారు. ఆసమయంలో మైసూరువారు అధికరోషంతోను రాత్రి రెండు ఝాములప్పుడు గొంగళ్లు కప్పుకొని: "బ్రాహ్మణికిచేత యింతమాట పడి ఇంకా ప్రాణాలు దాచుకొని మనం యేమిశాయను?" అని పారా వున్న బారును కొట్టి పారవేసినంతలో సాంబయ్యగారిసైన్యం సిక్కస్తు అయింది. సాంబయ్యగారు సుర్రం యెక్కి కత్తి కేదయం వేసికొని, వెనక్కు వచ్చిన వార్ని యిద్దర్ని నరికి పారవేసినంతలో కొంతసైన్యం నిలబడ్డవి. ఫిరంగీలు కాల్చేవాళ్లు వోరు తెరుచుకొని నిలువబడ్డారు, కాని ఫిరంగులు కాలువలేదు. ఇంతలో పట్టాభిరామయ్యగారున్ను, నరసయ్యగారున్ను వచ్చి కలిసి, మైసూరివారి సైన్యం పఖ మనిపిని అయినా పోనీయకుండా సరమపదయాత్రకు అంపించినారు. ఇంతలో సూర్యోదయకాలం అయినది. అప్పుడు సూర్యబింబం బయట ఉదయించగానే యీ రక్తపు కాలువలనున్ను, ప్రాణాలు పోయినవాండ్లనున్ను, ప్రాణాలు పోక కాళ్లు చేతులు తన్నుకుంటూ ఉండేవాళ్ని మాచిరి. ఇక్కడ నాల్గుఘడియలకు ప్రాణాలు పోతూ రక్తంపారుకుని అప్పుడే నీళ్లనిండాం దలు అరచి చచ్చినారు. అప్పుడు సాంబయ్యగారు ఉభయసేనలకు మనుష్యులచేత నీళ్లు తెప్పించి పోయించినారు. ఇందులో కొందలు సుక్కడు నీళ్లుత్రాగి ప్రాణాలు విడిచినారు. ఇట్లా జరిగిన మరి ఘడియకు తమ సైన్యములో మృతి పొందినవారు యెంత అని వెదుకుచూచినంతట్లో రెండువేల సుర్రమున్ను, యింకా దేవుళులు, కాలిబలం మొదలయినవి ఆయిరువేలా రోమనూరు మృతిపొందిపోయినారు. వారి తాలూకు దేవుళులు, సుర్రాలు, పరికరాలు, అర్థం, ఆభరణములు కొమరిశాని పెమముఖ్యనేనానాయకుడైన విజయనాథ్ నాయుడు చినకేశవప్పనాయనివారిసముఖాన

కు తీసుకొనివచ్చినంతట్లో చినకేశవప్పనాయనివారు యేలినస్వామి అయిన శ్రీరాజా పెద పీనప్ప నాయనివారి సముఖమందున, యుద్ధం చేసి గెలిచిన నియోగులు ముగ్గుర్నీ తీసుకొనిపోయి, వీనిని గురించి యేలినవారితోను బహుఔత్రవంతం కలిగినవారున్ను, మంత్రాంగశక్తికి యింతటివారు లేరని విన్నపం చేసినందుకు "పర్యపోగట్టినారు కారు, ఈముగ్గురు త్రిమూర్తు లని చెప్పవలెను కాని మరి వేరే కాదు" అని బహుస్తోత్రం చేసినంతట్లో ప్రభువువారున్ను బహు సంతోషపడి "ఔత్రవంతంలో నీయంతవాడు లేడని అనుకుంటిమి, అంతకంటే మించిపోయినాగు నీవు సంపాయించిన దళకర్తలు." అని నిండా స్తోత్రం చేసిరి.

[6 వ పేజీ చూడుడు]

సంగీతపోటీ పరీక్షలు:

సూచనలు

గానంలోని ఉత్తమత్వ మధ్యమత్వ అధమత్వాదులు నిర్ణయించడం యెంత దుస్సాధ్యమో గమనించారా! కాని 'జెవుడిపెళ్లికి అందరూ పెద్దలే' అన్నట్లున్నది మన యిప్పటి నవనాగరకుల వివేచన. కొంచెం ఆరవదేశంలో 'ఇంసువ కట్టిన గుడ్డ' సామెతగా గాయకులగానాన్ని పరిశీలించి వినగల రసజ్ఞులూ, తేడాలు నివేదింపగల విచక్షణులు అని వ్రాతమూలంగా విశదీకరింపగల లక్షణజ్ఞులూ అక్కడక్కడ వున్నారు. మన తెలుగుదేశంలో నూటికి కాదు, కోటికైనా ఒక్క శ్రోతైనా అలాటివాడు ఉన్నాడో లేడో చెప్పలేను. 'బ్రహ్మానందమైంది, తన్మయత్వం గలిగింది. మోక్షం చిగిర్చినాయి, గాంధ్రాలు బిడ్డతల్లైనది.' ఈలాటివిధంగా అభండార్థం నిర్ణయించే రసికులే, విమర్శకులే, దాక్షిణికులే, వ్రాతగాళ్లే గోచరిస్తున్నారు. కాని గాత్రవాదకుల గానవిశేషా లిట్టివని నిరూపించి తమసిద్ధాంతాలను ప్రమాదజనితాలు కావని చెప్పగలవారు కాన్పింపరు. ఈవిషయమున కవిసమ్రాట్టు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు వ్రాసినట్టిన్నీ, పా. రా. పం. గారి పవ్యాజ్ఞ సన్మాన సంచికలో ప్రచురింపబడినట్టిన్నీ 'ఆంధ్రశ్రోతలు-సంగీతము' అనే వ్యాసం వ్యంగ్యకావ్యంవలె ఉత్తమోత్తమంగా విరాజిల్లుతోంది. ఆవ్యాసంవల్ల శ్రీ సత్యనారాయణగారికి గల గాన విద్యానుభవ మెంత గాఢమైనదో సమగ్రమైనదో సూక్ష్మాతిసూక్ష్మమైనదో నేటతెల్లమౌతోంది. ఈలాటి శ్రోతలు ఆంధ్రదేశంలో పెక్కండ్రు బయలుదేరితేనేగాని మనదేశంలోకూడా ఇతోధికంగా నుత్తమోత్తమ గాయకులు వాద్యకులూ బయలుదేరి ఆరవదేశంతో పోటీచేసే దేశం కానేరదు. శ్రీ సత్యనారాయణ మహాకవి సమ్రాట్టులవ్యాసం పత్రికలవారందరూ ఉన్నదున్నది ప్రచురిస్తే బాగుంటుంది.

ఈవ్యాసంలో నేను చేసిన లక్షణశ్లోక వ్యాఖ్యానమూ దాన్ని అనుసరించిన నాఆశయాలు కీటలో దోసిన లేమైనా ఉంటే పిల్లలు నిరూపిస్తే దిద్దకుంటాను. ఆలా కాక నావ్యాఖ్యానం ప్రమాదకరమైనదే

[6-వ పేజీ చూడుడు]

వాగ్గేయకారరత్న
శ్రీ హరినాగభూషణం

తమాలు

ఒకనాటి ముచ్చట

రోమకులు హిందూదేశవస్త్రముల సౌందర్యముయొక్క వ్యామోహములో బడి యెంతవెలకయినను మల్లినులను, దుకూలములను, బంగారు పరిగంచు వస్త్రములను కొని కోట్ల కొలది ధనమును ఇండియాకు బంపుచుండుటచే 'ఎల్డర్‌ప్లినీ'అను రోమకచరిత్రకారుడు తమదేశమునకు గలుగుచున్న ఆర్థికనష్టమునకు చింతించుచు తమదేశమునుండి సంవత్సరమునకు పదికోట్ల సెస్టరులు పోవుచున్నవని వ్రాసియున్నాడు.

—ఎన్. ఎస్. వరదాచార్యులు.
ఎస్. వి. పున్నాంబెకారు.

* * *

శిలావిగ్రహాలు

ఈవిగ్రహమైనకళ—ఏయేకాలాల్లో ఎట్టెట్టి అభివృద్ధి గాంచింది, ఒక శతాబ్దిలోకంటె ఇంకొకశతాబ్దిలో వచ్చిన మార్పు లేవి, శిల్పులు చూపినవిన్నాణ మేది, క్రమక్రమంగా మనకళ ఏవిధంగా వృద్ధినంది చివరకి ఏవిధంగా పరిణమించింది? విదేశీయసంపర్కంవల్ల మనకళలో వచ్చినమార్పు లేవి అనే విషయాలు తెలుసుకోవాలంటే మనం ఈశిథిలములయిన శిల్పాలనూ, విగ్రహాలనూ, దేవసూర్యాల్యలనూ ఆధారంచేసుకొనే తెలుసుకోవాలి. అందువల్ల మన ఆంధ్రరాచరిత్రమున కీశిథిలవిగ్రహాదులన్నీ సాధనాలు. అటువంటిచరిత్ర మన కింకా రావలసేఉంది. ఈవిగ్రహాలు, ఈశిల్పాలు పోయినట్లయితే మన కళాచరిత్రలోని కొన్నిప్రకరణాలు వ్రాయుటకే అవకాశం ఉండదు.

—మల్లంపల్లి సోమశేఖరశర్మ.

* * *

పరంగీ

పరంగీ అనేమాటను పోర్చుగీసువారని కాని, ఐరోపా దేశీయులని కాని, క్రైస్తవులనిగాని అనే అర్థంలో ప్రజ [హిందువులు] వాడకంలేదు. ప్రజలకు వీరి సంగతి తెలియనే తెలియదు. పరంగీ అంటే నీతిధర్మాలు గాని, మన మర్యాదలుగాని లేక త్రాగుబోతులుగా వుంటే అసహ్యకరమైన జంతువుల మాంసాలనూ, తుదకు మనుష్యమాంసాన్నీ కూడా తీసుకుతింటూ శాస్త్రబుద్ధి ధర్మాలు లేని పశుప్రాయులైన వీచ మానవు లని ఆ మాటకు అర్థం.

—రాబర్టో డీ నోబిలీ.



ప్లేయర్సు సిగరెట్లు వర్జీనియా పొగాకులో లభ్యమగునంత ఉత్తమతరగతి ఆకులనుంచి తయారుచేయబడినవి. ఇవి చట్ట మనుమతించిన గరిష్టప్రమాణమువరకు అమెరికానుంచి దిగుమతియగు వర్జీనియా పొగాకులనుంచి తయారుచేయబడినవి.

పన్ను అమలులోనున్న స్థానములందు గాని రాష్ట్రములందుగాని పన్ను అదనము.
JOHN PLAYER & SONS, ENGLAND

22-10-44 ఫ్యాక్టరీ: తిరుచినాపల్లి. Tel: "VENKATESA"
ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు
(మంచి కాంతి గలవి)

రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు
(నాణ్యమునకు పేరొందినవి)
షరాపు వర్తకులవద్ద ప్రతిచోటను దొరకును.
రాళ్లవేసిననగలు ఆర్డరుకు చేసి యివ్వబడును.
ప్రొప్రయిటరు: పి. సంబినాయుడు,
షరాపుమర్చంటు, బిగ్‌బజారు, తిరుచినాప.

మా మద్రాసు బ్రాంచి అడ్రెసులో మార్పును గమనింపుడు.
లక్ష్మీ యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
హెడ్డాఫీసు: లాహోర్.
విశ్వాసమును పురిగొల్పు అంకెలు
1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.
(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)
అమలులో నున్న వ్యాపారం 10-1/4 కోట్లు పైగా
మొత్తం ఆస్తులు ,, 2-1/2 ,,
జీవిత ఫండ్ ,, 2-1/3 ,,
ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.
మా ఎక్స్‌పాషన్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.
సి. ఆర్. శేషన్, ఎం. ఏ., బ్రాంచిమేనేజరు:
లక్ష్మీ యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
4/105, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం
చింతలూరు. ఆలమూరు పోస్టు. తూ॥ గోదావరి.
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.
ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 34 బ్రాంచీలు గలవు.

కుమారిలభట్టు మతసేవ

భరతఖండమందు అనాదిసిద్ధమైన మత మొక్కటియే కలదు. అదే వైదికమతము, హిందూమతము. దీని కున్న పుట్టుపట్టు మే మతానికిని లేదు. ఇది దుర్నిరీక్ష్యము లైన వేదపర్వతములు పునాదులుగా నిలిచియున్నది. పరమత ఝంఝూవాతములకు కదలదు, కరగదు. దీనిని ప్రతిష్ఠించిన మహాత్ములు సిద్ధసంకల్పులు, స్థిరహృదయులు. కావున దీని కెన్నటికిని మోసము రాదు. సుమారు రెండువేల సంవత్సరములు హోరాహోరిగా నాస్తికమతములతో పోరాడి వాటిని దిగద్రొక్కి నిలుచుటయే యిందుకు నిదర్శనము. ఆ పోరాటము సామాన్య మైనది కాదు. గృహకలహము, పరదేశమతములతో వచ్చిం డైతే అంత క్లేశపడనక్కరలేదు. ఆర్యజాతి లోనే పుట్టిన చిచ్చు గావున దానిని చల్లార్చుటకు బహుకాలము పట్టినది.

షడ్దర్శనాలు

వాల్మీకిమహర్షి కొకటిరెండు శతాబ్దులు ముందే నుండుగా 'లోకాయతము' బయలు దేఱినది. వేదాలపై దండెత్తుటకు మొదటి దారి తీసిన దదే. అది చేసిన వేదనిందా వాక్యములనే నేటి వేదనిందకులు పారాయణ చేయుచున్నారు. గాని వేద మంటే యేమిటో తెలిసి కాదు.—దానికంటె కొత్త దారి త్రొక్కి వేదము ప్రమాణము కాదనుచునే యది యుపదేశించిన సత్యదర్శనం హింసాది పరమధర్మములను స్వీకరించిన నాస్తికములు లైన బౌద్ధములు.—ఈ మూడింటి నడఁగద్రొక్కుటకే షడ్దర్శనము లవతరించినవి. వానిలో మొదటిది పూర్వమీమాంస. లోకాయత మేది ప్రమాణము కాదని తెగనాడినదో, ఆ వేదమే పరమప్రమాణమన్న సిద్ధాంతమును నెలకొల్పిన మొదటి నిరీశ్వరుడు వైదికమతమునకు చేసినసేవను వేఱు శాస్త్రమిడ్డ. మొదట దానిని, తరువాత గా కొనియాడ నక్కఱలేదు.

(6-వ పేజీ చూడుడు)

శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రి

విషయమున శంకరాచార్యులకు మార్గదర్శి యైనవాఁడు. ప్రాభాకరమతము లేవనెత్తిన ప్రశ్నకారునికి గురు మని కొందఱు తలంచిన వాఁడు. జగదేకమాన్యుఁడు. తంత్ర వార్తిక కర్త. భాట్ట మత మూలపురుషుఁడు. వేద ప్రామాణ్యవాదమును గెలుపొందించిన మహాశూరుఁడు. తరువాత వెలసిన వందలకొలఁది శాస్త్రగ్రంథములకు ప్రథమాచార్యుఁడు. ద్రవిడ కర్ణాట దేశములందును, ఉత్తర హిందూదేశమందును ఆంధ్ర విద్వాంసుఁ డంటే పెద్ద గౌరవము కలుగునట్లుండఁటకిని మొదట భక్తి పుట్టించిన లోకైకపండితుఁడు. ఈ మహనీయుఁడు పరమతములమీఁద దండయాత్ర చేయుటతో జైన బౌద్ధములు రెండు నడుగంటఁజొచ్చిన వనుటకంటె జైన మన్న సిద్ధాంతమును నెలకొల్పిన మొదటి నిరీశ్వరుఁడు వైదికమతమునకు చేసినసేవను వేఱు శాస్త్రమిడ్డ. మొదట దానిని, తరువాత గా కొనియాడ నక్కఱలేదు.

జైన బౌద్ధములను నిర్మూలము చేయుటకు సమర్థులైన విదియును, దీని తరువాతి దగు నుత్తరమీమాంసయును. అందు పూర్వమీమాంసకులలో నగ్రగణ్యుఁ డనఁదగినవాఁడును మన కుమారిలభట్టు.

లోకైకపండితుడు

ఇతఁ డాంధ్రుఁడు, గంజాంజిల్లాలో జయమంగళ మను గ్రామమందు చంద్రసుణా యజ్ఞేశ్వరుల గర్భమున జన్మించినవాఁడు. ఆసేతు హిమాచలము భరతఖండమంతటను పరమత విదళనము గావించినవాఁడు. భవభూతిమహాకవికి గురు వని చెప్పఁబడుచున్నవాఁడు. బౌద్ధమత ఖండనవిషయమున శంకరాచార్యులకు మార్గదర్శియైనవాఁడు. ప్రాభాకరమతము లేవనెత్తిన ప్రశ్నకారునికి గురు మని కొందఱు తలంచినవాఁడు. జగదేకమాన్యుఁడు. తంత్ర వార్తిక కర్త. భాట్ట మత మూలపురుషుఁడు. వేద ప్రామాణ్యవాదమును గెలుపొందించిన మహాశూరుఁడు. తరువాత వెలసిన వందలకొలఁది శాస్త్రగ్రంథములకు ప్రథమాచార్యుఁడు. ద్రవిడ కర్ణాట దేశములందును, ఉత్తర హిందూదేశమందును ఆంధ్ర విద్వాంసుఁ డంటే పెద్ద గౌరవము కలుగునట్లుండఁటకిని మొదట భక్తి పుట్టించిన లోకైకపండితుఁడు. ఈ మహనీయుఁడు పరమతములమీఁద దండయాత్ర చేయుటతో జైన బౌద్ధములు రెండు నడుగంటఁజొచ్చిన వనుటకంటె

(6-వ పేజీ చూడుడు)



సౌగసైన కురులకు అరవిందముల వాసనగల

కొబ్బరి నూనె

వాడినపుడు వాటి లావణ్యము తెలియును

ఈ నూనె జాగ్రత్తగా పరిశుద్ధమైన దినుసులతో తయారుచేయబడినది. పసుర్లకు బలాన్ని కలుగజేసి, కురులను నిగనిగలాడునట్లు జేయును.

BENGAL CHEMICAL, CALCUTTA - BOMBAY.

ఏజెంట్లు: ఎన్. దేశాయిగౌండర్ అండ్ కో, 41, బందరువీధి, మద్రాసు.

హిందూధర్మశాస్త్రం సవరణ

హిందూపదనిర్వచనం, వారసత్వం

హిందూ ధర్మశాస్త్రం క్రోడీకరించుటలో హిందువు లందరికీ చాలా లాభము కలదు. ఆచారములమీద ఆధారపడు కొన్ని అలవాట్లను శాస్త్రము ఆమోదించుచున్నది. ఇవన్నీ క్రోడీకరించిన, శాస్త్రములో నిరూపించినయెడల, అలవాటు ఆచారములమీద ఆధారపడనవసరము లేదు. అనవసర వ్యయము పోవును. న్యాయమూర్తుల శ్రమ తగ్గును. పార్టీలయొక్క హక్కులు నిర్ధారణమగును. అన్నిటికంటె చాలా ముఖ్యమయిన హిందూమతావలంబకుల ఐకమత్యము పెంపొందును. హిందువులందరునుఒకటే, ఒకేశాస్త్రము వారి నందరిని బంధించు నని, హిందువు లందరికి తెలియును. వారి కలయికకు అవకాశములు ఎక్కువ ఏర్పడును. హిందూదేశ ఔన్నత్యమునకు హిందూధర్మశాస్త్ర క్రోడీకరణము అత్యవసరము. ఒకభాష, ఒకమతము, ఒక ధర్మశాస్త్రము, దేశస్వాతంత్ర్యమునకు ప్రథమసోపానము.

హిందుకోడునందు, మొదటిభాగములో, పదములయొక్క నిర్వచనము గలవు. మనము ముఖ్యముగా గమనించవలసినది—'హిందువు' అను పదనిర్వచనము. ఈ పదనిర్వచనములో, హిందూమత, బౌద్ధమత, సిక్కు, జైనమతస్థు లందరును, ఆచారములను, అలవాట్లనుబట్టి ఈహిందూకోడులో పేర్కొనబడిన ఏవిషయము వారికి అన్వయించినను అట్టివారును, హిందువు లనబడుదురు. ఉదాహరణలో,

(ఎ) హిందూమతము స్వీకరించినవారు హిందువు లగుదురు.

(బి) తల్లిదండ్రు లిద్దరును హిందువులయినయెడల, వారు వివాహము చేసికొన్నను, లేకున్నను, పుట్టినపిల్లలు, హిందువు లగుదురు. తల్లి గాని, తండ్రిగాని హిందువయినయెడల, హిందూమతపద్ధతులమీద పెంచినయెడల హిందు వగును.

(సి) హిందూమత సనాతనపద్ధతులమీద నమ్మిక లేకపోయినను, హిందూధర్మశాస్త్రము వర్తించును గనుక, అట్టి హిందూ, బౌద్ధ, సిక్కు, జైనమతస్థులును, హిందువులగుదురు.

(డి) బ్రహ్మసమాజము, ఆర్యసమాజమునకు చెందినవారు హిందువు లగుదురు.

బౌద్ధులు, సిక్కులు, జైనులు, హిందూధర్మశాస్త్రమును చక్కగా అవలంబించుచున్నారు.

వర్ణము:—అనగా చతుర్వర్ణములు. వర్ణములలోఉండు తెగలకు వర్తించును.

ఈకోడులో అన్వయింపచేసిన ఆచారములు, అలవాట్లు, కోడులో అంగీకరింపబడినవి గనుక, ఇవి ఆచారములు, అలవాట్లు కావు.

హిందూపదనిర్వచనములో, పంచములు, హరిజనులు, షెడ్యూలుకులములకు చెందినవారిని చేర్చినయెడల, పదనిర్వచన పూర్తిగా తృప్తికరముగా నుండును. వారిస్థానమును, హిందువులు గుర్తించినవారనుదురు. వున్న అసమానతలు సర్దుబాటు అగును. హిందూ సంఘసంస్కర్తల అభిలాషలు నెరవేర్చిన వారనుదురు. కొన్ని కొండజాతులవారు, కొన్ని విషయములలో హిందూశాస్త్రము నవలంబించుచున్నారు. వీరును హిందువులుగ పరిగణింపబడుచుందురు.

శ్రీ కామరాజు కృష్ణమూర్తి

హిందూకోడులో రెండు, మూడు, మూడు (ఎ) భాగములు కలిపి, విమర్శింపవచ్చును.

వారసత్వం

వారసత్వమంతయు మూడుభాగములుగా విభజింపబడినది. సమష్టికుటుంబఆస్తి, వీలునామాద్వారా, ఆస్తి ఏవిధముగా సంక్రమించవలయునో ఏర్పాటు చేసినయెడల, యిండియన్ వారసత్వపుచట్టము (1925) వర్తించును. ఈవిషయము మూడవభాగమున చర్చించబడినది. ఆస్తి ఎటుల సంక్రమించవలయునో ఏర్పాటుచేయక ఒక హిందూవ్యక్తి చనిపోయినయెడల, ఎవరు వారసులనుదురో రెండవభాగములో సూచింపబడినది. మూడు (ఎ) భాగములో, సమష్టికుటుంబ ఆస్తికూడా పై నుదాహరించినవిధముగా ఆస్తి సంక్రమించు నని చెప్పబడియున్నది. జన్మించగానే ఆస్తిలో హక్కుగలదనే మితాక్షరాశాస్త్రసూత్రము తొలగించబడినది. సమష్టికుటుంబము, కుటుంబ ఆస్తి, తండ్రిచేసిన ఋణములకు కొడుకునిబాధ్యత; పంపిణీవిషయములో, సమష్టికుటుంబవ్యక్తి ఒకడు కుటుంబములోనుంచి, తాను వీడిపోవుచున్నానని తెలిపినప్పుడు, సమష్టిత్వము నశించుట, చనిపోయిన సమష్టికుటుంబ సభ్యునిభార్య తన భర్తవాటా పంపిణీచేయుమని కోరుహక్కులతో, ఆస్తిలోనుండు జన్మహక్కు, సమష్టిత్వము, సమష్టి ఆస్తి అంతయు విచ్ఛిన్నమయినది. మితాక్షరాశాస్త్రము ఛాయామాత్రముగ జీవించియున్నది. ఏవ్యక్తి ఎంత వాటాయున్నదో నిరూపించిన మంచిది. జననమరణములతో వాటాలు మారక, నిశ్చలముగా నుండును. మరణములతో జీవించియుండువారి ఆస్తి పెమగుట, జన్మించినవెంటనే వాటా తగ్గుట మొదలయినవి పోవును. బెంగాలు రాష్ట్రములో అమలులోనుండు దాయభాగధర్మశాస్త్రమే మనకును వర్తించును. తండ్రి జీవించియుండగా కొమారుడు పంపిణీకోరుటకు హక్కు వుండదు. పంపిణీ కోరకయే వారికి ఉండుఆస్తిని అన్యాక్రాంతము చేయవచ్చును. చనిపోయిన వ్యక్తియొక్క భార్య పంపిణీ కోరవచ్చును. వారసత్వమంతయు, పిండప్రాధాన్యము, ఔన్నత్యము బట్టి, ఆధారపడియుండును. ఇవి, దాయభాగ

[6 వ పేజీ చూడుడు]

లంబాడీల నేరాలు

మన ఆంధ్రదేశంలోని ఎరుకలు, ఏనాదులు, వడ్డెరల వలెనే లంబాడీలు గూడా దొంగజాతిగా చూడబడుతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరుజిల్లాల్లోని, లంబాడీలను క్రిమినల్ ట్రైబ్స్‌లో చేర్పించారు.

ఇల్లా వీళ్లని దొంగజాతిగా పరిగణించటానికి కారణాలు లేకపోలేదు. ముఖ్యంగా పూర్వంరోజుల్లో వీళ్లు బిడారీవర్తకం - అంటే ఊరూరే తిరుగుతూ, ఉప్పు, ధాన్యం అమ్ముకొనేవ్యాపారం- చేసేరోజుల్లో వీళ్లు చాలా దురంతగాలు చేసేవాళ్లు.

అసలు లంబాడీవాళ్లు బహుముండివాళ్లు. వాళ్లచేత నిజంచెప్పించటంగూడా చాలా కష్టం. ఏనాదివాడు ఎల్లాంటి దొంగతనం చేసినా ప్లేటుకుతీసుకుపస్తే భయపడి నిజం చెప్తాడు. కాని లంబాడీలు సామాన్యంగా నిజం చెప్పరు.

పూర్వకాలంనుంచీగూడా, వీళ్లు మామూలుదొంగతనాలే కాకుండా శిశుహత్య, నరబలి, స్త్రీలను, పిల్లల్ని ఎత్తుకోపోవటం, బందిపోటు దార్లు కొట్టటం మొదలయిన ఘాతుకకృత్యాలుసల్పినవాళ్లే, కాని పోలీసువారు పరిఅయినకట్టుదిట్టాలు చేయటంవల్ల ఈ ఘోరాలు కొన్ని ఇప్పుడు రూపుమాసిపోయినవి. వీళ్లుచేసే కిరాతకాలు ఇప్పటికి గూడ కొన్నిచోట్ల కథలుగా చెప్పుకొంటారు. పూర్వకాలములో వీళ్ల సరఫరావ్యాపారం రాజులకు, నవాబులకు, అత్యంతావసరమవటంచేత, వాళ్లు ఎన్నితప్పులు చేసినా గూడా తమించేవాళ్లు. హైదరాబాద్ మొదటినవాబైన అసాఫ్‌జా "మీరు గనుక, నాసైన్యము ఎక్కడఉంటేఅక్కడ హాజరుగా ఉంటే మీకు రోజుకి 3 ఖూనీలు చేసినాక్షమిస్తాను!"అనిహుకుంజారీచేశాడు.

ఆరోజుల్లో ముఖ్యంగా వీళ్లు సైన్యాల వెంట నెళ్తూ ఉండేవాళ్లు. యుద్ధం ముగియగానే, వీళ్లు ఊళ్లల్లో ప్రవేశించి, దోపిడీలు చేసి, అల్లా సంపాదించినదాన్ని సైన్యాలకు అమ్మేవాళ్లు. వీళ్లుమైసూరుయుద్ధంలో ఇంగ్లీషువారికి చాలాసహాయంచేసినారట. కాని వీళ్లు చేసిన దురాగతాలు, శత్రుసైన్యాలు సహితం సల్పనటువంటివవటంచేత, ఇంగ్లీషువారు వీళ్లతో విసిగి కొంతమంది లంబాడీనాయకులను ఉరితీశారనికూడా చెప్తారు.

పిల్లల్ని ఎత్తుకుపోవటం ఆ రోజుల్లో కాస్తో కూస్తో, ఇటీవలగూడ, బొంబాయి రాజధానిలో-స్త్రీలను మాయంచెయ్యటం, వీళ్లు సల్పిన నేరాల్లో మొదటిది. ఈవిషయమై వ్రాస్తూ రస్సెలు, హీరాలాలు ఈ క్రిందివిధంగా తెల్పారు. "ఎత్తుకుపోయిన పిల్లల్ని గోసెపంచీల్లో పడేసి, ఎద్దులమీద తీసికుపోయేవాళ్లు. వీళ్లు మకాంచేసిన ప్రతి స్థలంలోను ఒక ఆడది వచ్చి, వీళ్లను తీసి, పాలు పట్టి మళ్లీ గోనెల్లో పెట్టేది!!

ఇంతేగాక గుజరాత్‌కు మధ్య ఇండియాకు మధ్యప్రదేశంలో, ఈలంబాడీలు స్త్రీబానిసవ్యాపారం, యథేచ్ఛగా సాగించారని, మాల్కాం వ్రాస్తున్నాడు.

నరబలి

వీళ్లు చేసే నరబలివిషయమై కొద్దిగా వ్రాస్తాను. ఈఘోరం చెయ్యటంలో ఆర్థికావసర మేమీలేదుగాని, వీళ్లు చేసేవ్యాపారం వృద్ధిపొందాలంటే, వీళ్ల దేవతల అనుగ్రహం సంపాదించాలి. నరబలులు చెయ్యటం వాళ్ల దేవతను సంతోషపెట్టటానికే.

ప్రఖ్యాతపరాసు మతవ్యాపకుడైనది. ఆబిజె.ఎ. డుబోయిస్ వీళ్లు నరబలి ఏవిధంగా చేస్తారో ఈక్రిందివాక్యాలలో వర్ణించాడు

"వీళ్లకి నరబలి ఇద్దామని. ఉద్దేశ్యం కలిగినప్పుడల్లా, మొదటగా ఎవరు కన్పడ్తాడో, వాణ్ణి ఎత్తుకువచ్చే వాళ్లు. వాణ్ణి ఒకరహస్య ప్రదేశానికి తీసుకోవెళ్లి, ఒకగొయ్యిత్రవ్వి అందులో పాతేసేవాళ్లు. కంఠందాకా పూడ్చిపెట్టి వాడి నెత్తిమీద ఒకప్రమిదపెట్టి, దానిలో చురుకుపోసిదీపం వెల్గించేవాళ్లు. వాడిచుట్టూ స్త్రీ పురుషులు చేరి, కళ్లారంగా ధ్వనిచేస్తూ, వాడు చచ్చేటంతవరకు నాట్యమాడేవాళ్లు."

లేకపోతే ఏపిల్లవాణ్ణయినా పట్టుకొని వాణ్ణి కంఠందాకా పూడ్చి, వాడిమీదిగా వేలకొలదిగా గొడ్లమందలు తోలేవారు.

ఇంక వీళ్లు చేసే దోపిడీలు, జరిపే బందిపోట్లనుగూర్చి మేజర్ గంథ్రోపు స్పష్టంగా ఏమని వ్రాశాడో చూడండి!

దోపిడీ చెయ్యాలంటే, బయలుదేరే ముందు, 100, 150 మంది జట్టుగా బయలుదేరుతారట. మొట్టమొదటగా ప్రయాణీకుల మీద రాళ్లురువ్వటం మరుక్షణంలోలాటీల ప్రయోగం చెయ్యటం, జరుగుతుండట. ఇల్లా దార్లు కొట్టేటప్పుడు జట్టులో ఎవ్వరూ మాట్లాడుకోరు. ఒకవేళ అవసరమైతే మాత్రం, హిందూస్థానీలోనేమాట్లాడుతారు.

గ్రామాల్లో ప్రవేశించేటప్పుడు ఊరికి నాలుగువైపులా తమ మనుష్యుల్ని కాపలా పెడ్తారు. ప్రతివాడిదగ్గర సుండ్రటి రాళ్ల కుప్పలు ఉంచుతారు. ఖర్చుంచాలక ఎవడైనా కొత్తవాడు వచ్చినా, వాళ్ల ప్రతిని ఘటించాలని చూచినా వాడికి ఎంతప్రమాదమో గ్రహించండి! ఇల్లాంటి గ్రామదోపిళ్లే ఎరుకలవాళ్లుగూడ చేసేవాళ్లు.

మరోవిషయం. వీళ్లు ఇల్లా దోపిళ్లు, దార్లు కొట్టటం జరిపేముందు జట్టు అంతా ఒకతంతు చేస్తారు. నేను పర్యటనంచేసిన లంబాడీ తండాల్లో కొన్నిచోట్ల తెల్లనిజండాలతో గూడిన చిన్నిగుడిసెలు కన్పించినయ్. W. క్రూక్, ఈజండాలనుగూర్చి వ్రాస్తూ, ఎక్కడయితే ఇవి కన్పిస్తాయో అక్కడ దొంగల జట్టు ఉందని అర్థంచేసుకోవా లన్నాడు. ఇల్లాంటితండాల్లో ప్రత్యేకంగా ఒకగుడిసె ఉంటుంది. దానిలో "మిస్తుభుక్య" అనే ఒకదేవుణ్ణి పెడ్తారు. ఇంతేగాక 'సతి' అనే విగ్రహంగూడ ఉంటుంది. ఒకప్రమిదలో నెయ్యిపోసి, దీపారాధన నెలిగిస్తారు. తమ కార్యక్రమమంతా సన్నిగొంతుకతో విన్నవించికొంటూ తమకు జయ మగునట్లుగా ఆశీర్వదించు మని ప్రార్థించి, అవత్తిని తదేకదీక్షగా చూస్తారు. నత్తిగనుక ఆరిపోతే, అది మంచిశకునంగా భావించి అంతా బయలుదేరుతారు. దారిలో ఎవరేనా కొత్తవాడు పలకరిస్తే, జవాబు ఇవ్వరు. వాడు గనుక వీళ్లను అనుమానిస్తే వాణ్ణి నంపుతారట. ఇంతేగాక దారిలో ఎవరైనా తుమ్మితే వాళ్లు అంతా ఏమీ దోపిడిచెయ్యకుండా తిరిగివచ్చి, మళ్లీ శకునంచూచుకోటమో, లేకపోతే అసలు ఆపని మానెయ్యటమో చేస్తారు.

దోపిడినుంచి తిరిగివచ్చినతరువాతగూడా 'మిస్తుభుక్య'కు పూజచేసి, తెచ్చిన జాంట్లో కొంతభాగం ప్రత్యేకించుతారు. ఎవరైతే మొదటగా దెబ్బకొడతాడో వాడికి ఎక్కువభాగం ఇస్తారు. తండానాయకుడికి రెండుభాగాలు పెడ్తారు. మిగిలినజాంట్లో పంచుచేస్తారు, త్రాసుతారు. [సశేషం]

శ్రీ ఏ. ఎం. సోమసుందరం

కవులు భిక్షాటకులేనా ?

పిండిప్రోలికవి

కాకి యిచేలవారిలో

పిండిప్రోలికవిని

చెప్పవలసి వుంటుంది-యీయన పెద్ద విద్వత్కవి కాకపోయినా నిగ్రహానుగ్రహసమర్థుఁడు. విద్వత్కవులు గల సభలో నిర్భయంగా తనకవిత్వాన్ని వినిపించఁగలవాఁడు. యీయనకున్నూ, శిష్టు కృష్ణమూర్తి విద్వత్కవిగారికిన్నీ తఱచుగా యుక్తిప్రయుక్తులూ వాదోపవాదాలూ జరుగుతూవుండేవి. వాట్లలో యీ పిండిప్రోలికవి యెప్పుడూ తీసిపోయినట్టు లేదు. దీన్ని బట్టి యీయన నేటి కేవలకవులవంటివాఁడు కాఁడని స్పష్టం.—రావు దమ్మన్నగారు యీనా చిన్నతనంనాఁటికి యీ—లక్ష్మణకవిగారిని ప్రత్యక్షంగా యెఱఁగిన వృద్ధులు కొంతమంది వున్నారు.

(1) మర్ల పేరు సోమయాజులుగారు—(యూనాంధ్రఫెంటినవును)

(2) ఉప్పులూరి రామజోగన్న సిద్ధాంతిగారు - (కొత్తపల్లి ఐలంకు) పీఠిదత్తపల్లనూ నాకు లక్ష్మణకవిగారినీ, శిష్టు కృష్ణమూర్తి భాగాతెలుసుకొనే భాగ్యం కలిగింది - యిందులో (1) కృష్ణమూర్తిగాను. వేదం, శాస్త్రం, సంగీతం యింకా చాలావిద్యలలో ప్రవేశంకల మహావిద్వాంసులు, మంచి కవులూను, గొప్ప రాజాస్థానాలలో పేరు ప్రతిష్ఠలు పొందినవారున్నూ, సంస్కృతంలోనూ తెలుఁగులోనూ కొన్నిగ్రంథాలు రచించారు. చిరకాలం జీవించారు. చిన్నయసూరి, కోరాడ రామచంద్రశాస్త్రుల్లుగారు (బందరు) మొదలైనవారు వీరిశిష్యులు. దివ్యమైన అత్యాశువులో ఆకాశపురాణం (సంస్కృతంలో) చెప్పే అసదృశప్రజ్ఞకలవారు. కాని లక్ష్మణకవిగారిపేరు భాషాప్రపంచంలో శాశ్వతంగా నిల్చినట్లు - (అంతఘాటుగా నన్నమాట) కృష్ణమూర్తిగారిపేరు నిలవడానికి ఆస్కారం లేకపోయింది.

(1) యజ్ఞోల్లాసం,

(2) సర్వకామదాపరిణయం వగయిరాలు ఉభయభాషలలోనూ ప్రబంధాలున్నాయి వీరివి. మంచి చాటువులున్నూ వున్నాయి. వున్నప్పటికీ లక్ష్మణకవిగారివి యిందులో యెన్నోనంతూ లేకపోయినా భాషాప్రపంచంలో లక్ష్మణకవిగారు నేటి తారలలో వొకరుగా నిల్వఁగల్గినారు. కృష్ణమూర్తిగారు వారి జీవితకాలంలో

[6 వ పేజీ చూడుడు]

శ్రీ చెల్లపిల్ల వెంకటశాస్త్రి, శతావధాని

యన లంకభూమిని యేడుపందులు (24 యకరాలన్నమాట) పసుబలంచేత అపహరించే టప్పటికి—

లంకావిజయం

అనే పేరుతో వొక ద్వ్యర్థికావ్యం రచించి తన భూమిని (కోర్టుకు వెళ్లకుండానే) తిరిగి సంపాదించుకున్న అభిమానశాలి. ఆద్వ్యర్థికావ్యానికి

రావణదమ్మీయం

అని నామాంతరం వుంది -లంకావిజయం అనే పేరుకన్న రెండోపేరే లోకంలో మిక్కిలిగా వ్యాప్తిలో వుంది -రాములవారి భార్యను అపహరించిన రావణాసురుఁడికి పట్టిన దుర్గతే దమ్మన్నగారికి పట్టిం దని చెప్పఁగా విన్నాను.

వాణి అవార్జు

బెజవాడ - మారుతి
కాకినాడ - మినర్వా
గుంటూరు - న్యూ బాంబే

యందు జయప్రదంగా ప్రదర్శింపబడుచున్నది.

మరియు

మద్రాస్ - సత్య, క్రౌన్

లోను యింకా యితర ముఖ్యకేంద్రాల లోను చూపబడుచున్నది.

జెమిని ప్రొడక్షన్

ఫ్యాక్టరి - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు

నెం. 61228

రిజిస్టర్డు

నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

New Globe న్యూ గ్లోబు
శని, ఆదివారములు 3 ఆటలు
మ॥ 3-30, సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు
పారమౌంటువారి ఉత్తమ సంగీత హాస్యచిత్రము
And The Angels Sing
లో నటించిన
DIANA LYNN, DOROTHY LAMOUR, FRED MAQ MURRAY, BETTY HUTTON
బుక్కింగు మరుకుగా సాగుచున్నది.
హెల్లింపబడని రిజర్వేషనులు ఆట ఆరంభమునకు 15 నిముషములకు ముందు అమ్మివేయబడును.

Roxy రాక్సీ
శని, ఆదివారములు 3 ఆటలు
మ॥ 3-30, సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు
మెట్రో గోల్డువిన్ మేయర్ వారి
ఉత్తమచిత్రము
"Somewhere I will Find You"
నటీనటులు:
ROBERT STERLING, PATRICIA DANE, REGINALD OWEN
పెందితెరపైనడచిన అత్యున్నత ప్రేమసమరమున
ముద్దులు, ముచ్చటలు!

ప్రకటన

మార్కాపురము తాలూకా మల్లప్పేట గ్రామములో మా దత్తు తండ్రి టంగుటూరి లక్ష్మయ్య నన్ను ఇప్పటికి 12 సంవత్సరములు పైబడి తనకు యేలాటి సంతతి లేనందున నన్ను దత్తతీసుకొని, నా వివాహములు నగైరాలు వారే చేసినారు. తదాది నేను నా దత్తు తండ్రి హిందూమితాక్షర జాయంటు కుటుంబముగా వుంటూ యావదాస్తులు మే మిరువురము అనుభవిస్తూ యున్నాము. మా దత్తుతల్లి సహా చనిపోయినది. మా దత్తుతండ్రికి ఇప్పుడు సుమారు 70 సం॥ వయస్సుగలిగి మా తల్లి చనిపోయినప్పటినుంచి మనస్సు స్థిమితములేక అవివేకముగా వున్నందున యావత్తు కుటుంబము మేనేజిమెంటు నేనే జరుపుచున్నాను. మా కుటుంబము లోకులకు యేలాటి ఋణములచేయ నవసరములేదు. ఋణములు లేవు. ఇట్టి స్థితిలో నాకు జతపడనివారు. వృద్ధుడు మతిస్థిమితములేని నా తండ్రికి దుర్బోధనలు చేసి మా జాయంటు కుటుంబపు ఆస్తిని నా తండ్రివల్ల విక్రయించుకొనవలెనని దురాలోచనలు చేయుచున్నారు. కనుక యవ్వరేకాని నా తండ్రివల్ల జాయంటు కుటుంబపు ఆస్తిని, ఆయక విక్రయములు చేయించుకొనిన అట్టివారిపైన సివిల్ క్రిమినలు చర్యలు జరిపి విక్రయములు రద్దుచేయబడును. మరిన్ని నా మా తండ్రి జాయింటు కుటుంబమునకు నేనే మేనేజిమెంటు చేయుచున్నందున మా కుటుంబపు ఆస్తిని మా తండ్రి యేలాటి అన్యాక్రాంతములు జరిపిన చెల్లనేరవు.

టంగుటూరి ఆదిశేషయ్యవ్రాలు,
మల్లప్పేట, 17-10-44.

కుష్ఠు
ఆఫ్రికా
జాన్ కొల్లాకో,
C/o పో. బా. 86
డార్‌యెస్ సలాం.

డార్‌యెస్ సలాం,
2-8-1944.

సంవత్సరంక్రింద మీరు పంపిన మందు నాకు బాగా పనిచేసినదని మీకు తెలుపుచున్నాను.

మీకు మణియార్డరు ద్వారా పంపిన రు 56/-లకు మీ మందును పంపగలందులకు నిక్కిలి కోరుచున్నాను.

దయచేసి మొగటికరకం మందుపంపుడు.

మీ విశ్వాసపాత్రుడు,
(సం) జే. కొల్లాకో.

బొల్లి, సెగ, సవాయిలకు కూడాగ్యారంటీ చికిత్స.
త్యాటలాగు ఉచితము.
REDDY & CO., (Regd.)
GOPALAPURAM,
East Godavary, TANUKU,

ఇత్తడి, ఇనుము, కొయ్య స్క్రూలు
ధరలు సరసము.
విదేశరకములతో సమానమైన నాణ్యము గలవి.
గోస్‌రిస్ లిమిటెడ్,
బజారములు:
క్లాత్ బజారు రోడ్,
యెర్నాకులం.

ప్రకటన

మదిరలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ వి. ప్రకాశరావు చౌదరిగారిని మానేజింగ్ వెండరుగా ది 11-10-44 తేదీనుండి నియమించినాము.

మేనేజరు.

గంటల పంచాంగం

తారణ సం॥ కార్తిక శు॥ పంచమి 1944 సం॥ అక్టోబరు 22 ఆదివారం
ఆ॥ పం ప 2-50 మూల తె 5 24 వర్జ్యం రా 3 47 మొ 5 24 కు.
శు॥ షష్ఠి అక్టోబరు 23 సోమవారం
సో॥ ప ప 2 14 పూషా తె 5-10 వర్జ్యం ప 2-55 మొ 4-30 కు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు. దా నొరులకు నవి సేయకునికి, పరాయణము పరమదర్మ పథముల కెల్ల.
(మహాభారతము)

1944-వసం॥ అక్టోబరు నెల 22-వ తేదీ ఆదివారము

మూఢ విశ్వాసము!

"భారతదేశ పరిశ్రమలు సంపూర్ణంగా అభివృద్ధిచెందవలెనని (బ్రిటిషు) ప్రభుత్వం వాంఛిస్తున్నది. భారత పారిశ్రామికాభివృద్ధి వెనకబడితే నే గాని బ్రిటిషువారియొక్క ఎగుమతులు వృద్ధిచెందవన్న అభిప్రాయం బ్రిటిషు పారిశ్రామికులకు ఎంత మాత్రం లేదు."

ఈస్టు ఇండియా సంఘం యాజమాన్యం కింద కాక్స్‌టన్ హాలు సభలో భారత కార్యదర్శి ఎమెరీగారి నోట వెలువడిన వాక్యాలివి. నిజంగా ఎమెరీగారాడిన మాటలను బట్టి, భారత దేశం విషయమై బ్రిటిషు ప్రభుత్వం యొక్కా, బ్రిటిషు పారిశ్రామికుల యొక్కా దృక్పథంలో మనః పూర్వకమైన ఇలాటి మార్పు కలిగిన మాటే యథార్థమే ఐతే మాకంటె హర్షించే వారుండరు.

ఎమెరీగారాడిన మాటలను విశ్వసించేటందుకు మే మెంత ప్రయత్నించినా, రెండువందల యేండ్లుగా భారత దేశాన్ని బ్రిటిషు రాజ్యాంగ రథచక్రానికి అంటగట్టిన ఆంగ్లరాజనీతిజ్ఞత, సర్వసంపన్నమైన తన రాజ్యం తూ వచ్చిన భారతభూమిని అవిద్యకూ, అజ్ఞానానికీ, దుర్భరదారిద్ర్యానికీ ఆకరంగా జేసిన బ్రిటిషు 'ధర్మకర్తృత్వమూ' మాకు అడ్డు తగులుతూవున్నది.

రాజకీయంగానూ, అంతకంటె ఎక్కువగా పారిశ్రామిక విషయాల్లోనూ బ్రిటిషు, భారతదేశాలకు వైమనస్యం ఏర్పడివున్నదని ఎమెరీగారు అంగీకరిస్తున్నారు. కాని, ఈ వైమనస్యానికి బ్రిటిషు పెద్దల యొక్క, బ్రిటిషు వ్యాపారస్థుల యొక్క సదుద్దేశాల గురించి భారతీయులకుండే మూఢవిశ్వాసమే కారణమని ఎమెరీగారు సెలవిచ్చినారు. ఈ మాటలవల్ల భారతీయుల జ్ఞాపకశక్తిని ఎమెరీగారు పూర్తిగా శంకిస్తున్నారు. నూరు, నూటయాభై యేండ్ల బ్రిటిషు భారతదేశ చరిత్రను తలక్రిందులు చేయటానికి సంకల్పిస్తున్నారు. ఈస్టిండియా కంపెనీ అడుగు పెట్టింది మొదలుకొని నేటివరకు భారత పరిశ్రమ లే విధంగా నాశనమైనవో ఆ పూర్వ చరిత్ర అంతా ఇక్కడ ఏకరువు పెట్టనవసిన పనిలేదు. రెండు శతాబ్దాల 'బ్రిటిషు ధర్మకర్తృత్వం'కింద దినదిన ప్రవర్ధమానమై, ప్రపంచ దేశాల్లోగాని, బ్రిటిషు సామ్రాజ్యస్థ దేశాలలోగాని భారత దేశం పారిశ్రామికంగా నేడు ఎట్టిస్థానం ఆక్రమించివున్నదో తెలుసుకుంటే చాలు. బ్రిటిషు దేశంలో పరిశ్రమలద్వారా ఒక్కొక్క వ్యక్తికి సగటున సంవత్సరాదాయం రు 800 లు. అమెరికా సంయుక్త రాష్ట్రంలో రు 1000 లు. భారత దేశంలో అక్షరాలా పదిహేను రూపాయలు! బ్రిటిషు ప్రభుత్వం భారత పరిశ్రమలను ఏ విధంగా ప్రోత్సహించిందో తెలిపేటందుకు ఈ అంకెలు చాలవా?

50 యేండ్ల క్రితం జపానులో మిల్లు గుడ్డల నేగుమతి చేసిన భారత దేశం యొక్క పరిస్థితి ఇంతలో తలకిందు కావలసిన అవస్థ ఎందుకు పట్టింది? నౌకానిర్మాణానికి భారతీయులు తయారై వుండ, ఇండియాకు గాను ఆస్ట్రేలియాలో నావలను తయారు చేయించటానికి హేతువేమి? బ్రిటిషు సామ్రాజ్యంలో కెల్లా చౌకగా ఇండియాలో ఉక్కు తయారవుతూండగా, ఈ పరిశ్రమ యొక్క అభివృద్ధిని అరికట్టటానికి కారణ మేమి? మోటారుకారులు, విమానాలు నిర్మించేటందుకు భారతపారిశ్రామికు లీమధ్య చేసిన ప్రయత్నాలు ఎందుచేత విఫలమైనవి? యుద్ధ మారంభమైనది మొదలు, గత నాలుగైదేండ్ల లోపల, కెనడా, ఆస్ట్రేలియాలలో అదివరకు పాతికేండ్లల్లో జరగనట్టి పారిశ్రామికాభ్యుదయం జరిగి వుండగా, ప్రధాన యుద్ధ కేంద్రమైవుండి స్వీయ భారత దేశంలో పరిశ్రమ వైనా నెలకొల్పక పోవటానికి బ్రిటిషువారేమి సమాధాన మిస్తారు?

ఈ విషయమై నేడు ఎమెరీగారేమి మాట్లాడినా, వీరిని బోలిన వారనేకు. లిదివరలో తమ వుద్దేశాలను దాచకుండా బయట చెబుతూనే వచ్చారు. 'ప్రకృతమే గాదు, ఇంకా దీర్ఘకాలంవరకూ, ఇండియా వ్యవసాయ దేశంగా వుండక విధి లేదు' అని మాజీ రాజప్రతినిధి లిన్‌లిత్‌గో ప్రభువు ప్రకటించాడు. ఇదీ నిజమైన రంగు! ఇండియా వ్యవసాయ దేశంగానే వుండి బ్రిటిషువారికి మార్కెట్టుగా వుపకరించవలెనేగాని, పారిశ్రామికంగా వృద్ధిచెందరాదు. అందుచేతనే భారత పారిశ్రామికాభ్యుదయాన్ని తలపెట్టిన బాంబై ప్రణాళిక బ్రిటిషు ప్రజలను కలవరపరిచింది. అందుచేతనే, భారత ప్రభుత్వం పరిశ్రమల మాట విప్పడు పాటించక, రోడ్ల అభివృద్ధికీ, రైల్వేల అభివృద్ధికీ, చిల్లర మల్లరనీళ్ళకు అనేకం సూచిస్తున్నది. అందుచేతనే, రోజర్ కమిషన్‌నివేదికగాని, గ్రేడిమిషను సిఫార్సులు గాని బయటపెట్టటానికి ప్రభుత్వం వెనుదీస్తున్నది.

ఎమెరీగా రుపన్యసించిన ఈస్టు ఇండియా సంఘ సమావేశంలోనే భారత దేశంనుంచి వెడలిన శాస్త్రవేత్తల రాయబార సంఘానికి అధ్యక్షులైన సర్ శాంతి స్వరూప భట్నాగర్ గారు భారత దేశంలో శాస్త్ర పరిశోధనను గాని, భారత పరిశ్రమలను గాని, ప్రభుత్వం ప్రోత్సహించలేదనిన్నీ, జాతీయ ప్రభుత్వం ఏర్పడితే నే గాని భారత దేశం వృద్ధిపొందలేదనీ, బ్రిటిషువారు భారతీయుల అనుమానాలను తొలగించవలెననీ అసందిగ్ధంగా ప్రకటించి, ఎమెరీగారికి చక్కని సమాధాన మిచ్చినందుకు సంతోషిస్తున్నాము. మూఢ విశ్వాసం ప్రదర్శించినవా రెవ్వరో ఎమెరీగారిలాటి నైనా గ్రహించగలరా?

ఫిలిపైన్సు బవిష్యత్తు-
రూజ్‌వెల్టు అభయము

లిటేతూర్పుకోస్తా ఆక్రమణ

వాషింగుటన్, అక్టోబరు 20: అమెరికా సేనలు ఫిలిపైన్సులో దండయాత్ర ప్రారంభించిన యీ సమయములో ఫిలిపైన్సు ప్రజలకు తాను వెనుకటినిన స్వాతంత్ర్యవాగ్దానమును మళ్లీ దెలుపుతూ రూజువెల్టు అధ్యక్షుడు ఒక సందేశం ఆ దేశీయులకు అందజేసెను. ఇతర స్వతంత్ర దేశాల కూటమిలో ఫిలిపైన్సుకూడ స్వతంత్రదేశంగా నుండగలదని వారు తెలిపిరి.

మహార్థరు ప్రకటన

వాషింగుటను, అక్టోబరు 20: ఫిలిపైన్సు దండయాత్ర ప్రారంభమైనదని సైరుతి పెసిఫికు సర్వసేనాని జనరలు మెకార్థరు గారు ప్రకటించిరి. భారీ ఎత్తున సాగిన యీ దండయాత్రలో ప్రారంభమునే మనసేనలు ఫిలిపైనుదీవుల సమూహంలోని లిటేదీవి తూర్పుకోస్తాను దాని ముఖ్యపట్టణమును ఆక్రమించుకొనెను.

లిటేదీవి మెరోటాయికి 600 మైళ్ల ఉత్తరమునను మణిలా అఘాతమునకు 2500 మైళ్ల దూరములోనూ యున్నది. అమెరికాసేనలు దిగిన యీ దీవి లూజాన్, మిండానోలకు మధ్యగానున్నందున ఒక్కదెబ్బతో ఫిలిపైనులలోని జపాను సేనలు రెండుగా చీలిపోయినవి. మిండానోమీద దండయాత్ర జరుగునేమోయని శత్రువు ఎంచెను. కాని లిటేపై దండయాత్రను శత్రువు నిరీక్షించలేదు. టాక్లోబాన్ కొద్ది నష్టాలతో మిత్రసేనలకు వశమైనది. మిత్రసేనలు దిగకపూర్వం అతి తీవ్రమైన విమానదాడులవల్ల శత్రులక్ష్యాలు సర్వనాశంగా గావింపబడెను. మన మెట్టసేనలు తమ స్థావరమును అభివృద్ధిపరుచుకొంటున్నవి. ఈ యుద్ధచర్యలందు ఆస్ట్రేలియా సైనికులు కూడా పాల్గొనుచున్నారు. మార్షల్ టెరాచి నాయకత్వముక్రింద యుండే 2 లక్షల 25 వేల జపాను సేనలు ఉన్నచోట మిత్రసేనలు దిగినవి. ఈ దీవిలో విశేషముగా సప్లయిలు దింపబడుచున్నవి.

సప్లైమార్గాలు విచ్ఛేదమగును

ఈ దండయాత్రవల్ల బోర్నియావంటి స్థావరాలకు జపానుతో సంబంధం తెగిపోయి సప్లయిమార్గాలు విచ్ఛేదమగును; 5 లక్షల జనులు ఎట్టి సహాయము ఆదరువు లేక చిలిపోవుదురు. ఫిలిపైన్సు మిత్రస్వాధీనమైతే డచ్చి యీస్టుఇండీసు, మలయా, బర్మా, బోర్నియా దేశాలు జపానుదేశంనుండి తెగిపోవును. అపుడు జపానుకు ముఖ్య యుద్ధసామగ్రి సప్లయిలు కూడా నిలిచిపోవును. జపాను జీవాధారమగు సప్లయి మార్గాలను ఛేదించి జపానుమీద దాడి సాగించుటకు మిత్రబలాలు యిలాంటి చర్యలు సాగిస్తున్నవని శ్వేతభవనంప్రకటన తెలుపుచున్నది.

దండయాత్ర వ్యవహారాలు అనుకొన్నరీతిని సాగుచున్నవి

దండయాత్రవ్యవహారాలు అనుకొన్న రీతిని సాగుచున్నవనియు, నష్టాలు అతి స్వల్పంగా మాత్రమే కలుగుచున్నవనియు రూజువెల్టు అధ్యక్షుడు ప్రకటించెను. మిండానోయందలి జపానుసేన యిపుడు చీలిపోయినందున వాటివల్ల మిత్రసేనలకెట్టి ఉపద్రవంలేదని వారు తెలిపిరి. అమెరికా సేనల నష్టాలు నమ్మరానంత తక్కువగా నుండెను. మిత్రసేనలు కోస్తాప్రదేశములో దిగుచుండినపుడు శత్రువు మనవారిని ప్రతిఘటించుట కేలాటియత్నము చేయక పోవుట ఆశ్చర్యం కలిగించెను. ఒకే శత్రు విమానం అగపడెను. అది వెంటనే కూల్చబడెను. ఉత్తరకోస్తాలో మాత్రం మన సేనలు శత్రువుయొక్క ప్రతిఘటనను కొంత ఎదుర్కొనవలసివస్తున్నది. అక్కడ జపానువారు కొండలమీదనుండి శతఘ్నులను తీవ్రంగా పేల్చుచున్నారు.

ఫిలిపైన్సు అధ్యక్షుడు కూడా సేనలతో దిగెను

ఫిలిపైన్సు అధ్యక్షుడు సెర్గియో ఒసేమానాగారు కూడా సేనలతో పాటు లిటేలో దిగెను. ఫిలిపైన్సు ప్రజాప్రభుత్వ సభ్యులు కూడా స్వదేశపు కోస్తాలో దిగారు సివిల్ పరిపాలనా విషయములు వారికి సలహాయిచ్చి సహాయపడే అమెరికా సలహా ఉద్యోగులును దిగియున్నారు.

ఫిలిపైన్సు జనులు నిరీక్షించుచుండిన రోజు యిపుడు అరుదెంచినదనియు తమ దేశస్వాతంత్ర్యం యిక త్వరలో సిద్ధించగలదనియు, ఫిలిపైన్సు అధ్యక్షుడు అనెను.

మిండానోపై దాడి

50 పైగా మిత్రవిమానాలు మిండానోమీద కడు ఉగ్రముగా దాడిజరిపినవనియు, 106 బాంబులు పడవేసెననియు మిత్రకార్యాలయప్రకటన తెలుపుచున్నది.

అక్టోబరు 17 వ తేదీని కొన్ని మిత్రవిమానాలు డావోపై దెబ్బతీసెను. ఈనెల 18 వ తేదీని పోరాట విమానాలు ఆ దీవి ఉత్తరాన కొటబాటో అను స్థలమును బాంబు చేసెను.

టాక్లోబాన్ వద్ద శత్రుప్రతిఘటన

టాక్లోబాన్ పట్టణంవద్ద శత్రు ప్రతిఘటన ఎక్కువ అవుతున్నదని ఒకవార్త తెలుపుచున్నది. లెటే తూర్పుకోస్తాలో ఏకకాలమున అయిదుస్థలాలలో దిగిన వేలకొలది అమెరికా సైనికులు, తమ స్థావరాలను బలపరుచుకోటానికి తీవ్రంగా పోరాడుచున్నారు. వారికి సప్లయిలు సంతతధారగా అందుచున్నవి. 600 నావల కాన్వాయిలో మిత్రసేనలు దిగినవి. అవి దిగిన నాలుగు గంటలలో ఒక యుద్ధనావలో నుండిన జనరలు మెకార్థరు కూడా ఆ దీవిలో దిగుటకు ప్లాను అలోచించుచుండెను.

అమెరికన్ సేనలు ప్రబల శత్రునిరోధమును జయించి ముందుకు తోసుకొని పోతున్నట్లు యిటీవల అందిన వార్తలు తెలుపుచున్నవి.

సెబూ, సెగ్రాన్ దీవులపై విమానదాడులు

సెబూ, సెగ్రాన్ లెటే దీవులపై విమానదాడులు అక్టోబరు 19 వ తేదీని 20 వ తేదీని జరిగెను. శత్రులక్ష్యాలు చాలా నాశనమైనవి. 23 శత్రువిమానాలు, 28 చిన్న నావలు బహుశా నష్టమైయుండును.

(రాయిటరు)

జాతీయ ప్రభుత్వ స్థాపన

భారత అర్థికాభివృద్ధికి అవసరం

వర్తకప్రముఖుల ప్రకటనలు

బొంబాయి, అక్టోబరు 20: అమెరికాలో ఈ లోగానే జరుగనున్న అంతర్జాతీయ వ్యాపార మహాసభకు పయనం కాబోయే భారతీయ ప్రతినిధి వర్గానికి నాయకుడైన సర్ చునీలాల్ భాయ్ చందు మెహతాగారు తమకున్ను, తమ సహచరులకున్ను గౌరవార్థం వాల్చందు హీరాచందుగారు నేటిరాత్రి ఇచ్చిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ తన వర్తక, వాణిజ్య, పరిశ్రమలకే కాక తన భవిష్యత్కార్యక్రమానికి గూడ హానికర మయ్యేటట్టి ఏ యే పాయ మారకపుటెత్తుకూ భారతదేశము వొప్పుకోదని ప్రభుత్వానికి స్పష్టపరచవలెనంటూ చెప్పారు. భారతదేశీయ ఆర్థికోద్ధరణకూ, అభ్యుదయానికీ, పురోభివృద్ధికీ మూలసూత్రమై ముఖ్యంగా కావలసిన సాధనోపాయ మేమిటంటే జాతీయప్రభుత్వ స్థాపనమేనని చునీలాలుగారు వచించారు. ఈ విషయంలో అభిప్రాయభేదాలు లేనే లేవని తెలిపారు.

తరువాత వాల్‌చందు హీరాచందుగారు ప్రసంగిస్తూ ఇలా చెప్పారు.

"ఈ ప్రతినిధివర్గంవారు ఆ అమెరికా మహాసభలో భారతదేశంయొక్క యథార్థ చిత్రణాన్ని ప్రదర్శింపగలుగుతారని నేను ఆశిస్తున్నాను. ఆ మహాసభకు హాజరయ్యే వివిధదేశాల ప్రతినిధులకూ ఈ ప్రతినిధి వర్గం వారు భారతదేశం ఏమేమి తలపోస్తున్నదో, దాని హృదయాంతరాళంలో ఏమేమి వున్నదో, అది ఏస్థితిగతుల్లో వున్నదో, దాని అవసరాలేమిటో విశదీకరించి తెలియపరుస్తారని కూడా నేను విశ్వసిస్తున్నాను. ఇంతవరకూ ఏ అంతర్జాతీయ సభల్లో చూచినా భారతదేశం తరఫున మాట్లాడే నోళ్లు భారతీయులవికాక పక్కా బ్రిటిషువారివే అవుతూవుండడం భారతదేశపు దౌర్భాగ్యమునకు తప్పదు. కాబట్టియిప్పుడు భారత వర్తక వాణిజ్య పరిశ్రమల విషయంలో భారతీయ హృదయాన్ని వెల్లడించడానికి భారతీయులే వెళ్లగలగడం నాకు పరమానందంగా వున్నది."

లావల్‌కు మరణ దండన

లండను, అక్టోబరు 20: మాజీ ఫ్రెంచి ప్రధాన మంత్రి పియరే లావల్‌కు మరణదండన విధించెను. యీతీర్పు లావల్‌గారి పరోక్షమున తెలుపబడెను.

ఐదు సంవత్సరాల యుద్ధానికి 238930 లక్షల పౌన్ల ఖర్చు

లండన్, అక్టోబరు 20: సెప్టెంబరు 2 వ తేదీతో నిండిన ఐదు సంవత్సరాల యుద్ధానికి బ్రిటెను 238930 లక్షల పౌనులు ఖర్చు చేసింది. అని ఖజానా కార్యదర్శి రాల్ఫ్ ఆట్లీ నేడు కామన్స సభలో ప్రకటించారు.

గాంధీ అభిమానించిన అర్థిక ప్రణాళిక

అగర్వాల్‌గారి గ్రంథానికి మహాత్ముని పీఠిక

వర్ధాగంజ్, అక్టోబరు 20: భారత దేశానికి పనికివచ్చే ఒక క్రొత్త అర్థిక ప్రణాళికను నిరూపిస్తూ వర్ధా వాణిజ్య కళాశాలాధ్యక్షులయిన ఆచార్య నారాయణ అగర్వాల్‌గారు క్రొత్తగా వ్రాసిన ఒక గ్రంథానికి గాంధీమహాత్ముడు ఈ దిగువ నిచ్చిన పీఠిక వ్రాశారు:

"మాతృదేశసేవకోసమై ఉత్తరోత్తరాభివృద్ధి గలిగిన సౌభాగ్యజీవితాన్ని త్యాగం చేసిన యువకుల్లో ఆచార్య శ్రీమన్ నారాయణ అగర్వాల్ గారు ఒకరు. ఇంతే కాక, ఆయన సరిగ్గా నేను కాంక్షిస్తున్న జీవిత విధానంలో సంపూర్ణ సానుభూతి కలవాడుగా కనిపిస్తున్నాడు. ఆ జీవిత విధానాన్ని ఆర్థనిక రాజకీయశాస్త్ర పుస్తకాలలో విశదీకరించి నిరూపించే యత్నమే ఈ పుస్తకం. ఈ విషయాన్ని గురించి వ్యాప్తిలోకి వచ్చియున్న వర్తమాన సారస్వత మంతా అగర్వాలుగారు నిశిత పరిశీలనచేసి గట్టిగా పరిశీలించినట్లు ఈ గ్రంథావలోకనం విశదం చేస్తున్నది. చూడవలసినంత గాఢశ్రద్ధతో ఈ గ్రంథాన్ని ఆద్యంతం చూడలేక పోయిన నా అశక్తతకు నేను చింతిస్తున్నాను. కాని, ఈ గ్రంథ రచనలో ఏమూలా కూడా ఆయన నన్ను అపార్థంచేసి అవకతవకగా చూపెట్టలేదని ఘంటా ఘోషంగా చెప్పగలగడానికి యెంత కావలెనో అంత మట్టుకు సావధానంగా చదివాను. చర్చా ఆర్థిక నీతిలోని అంతరార్థాలను సమగ్రంగా నిరూపించడంలో లేనిపోని నటనలు లేవు. అహింసమీద ఆధారపడిన చర్చా ఆర్థిక సూత్రాలకూ, లాభసాటిగా వుండవలెనంటే హింసమీద-ఆనగా పారిశ్రామిక సౌకర్యాలు లేని దేశాలను కొల్లగొట్టడంమీద ఆధారపడవలసిన పారిశ్రామిక ఆర్థిక సూత్రాలకూ గల పోలికనూ, సామ్యవైషమ్యాలనూనిరూపించే తులనాత్మక సమీక్ష ఈగ్రంథం. గ్రంథకర్త వాదధోరణిని ముందుగా పురస్కరణచేయడం నాకిష్టంలేదు. దేశంలోని ప్రస్తుత దౌర్భాగ్యస్థితిని గమనిస్తున్న ప్రతి విద్యార్థీ ఈ గ్రంథాన్ని సావధానంగా చదివితీరవలెనని నేను సిఫారసు చేస్తున్నాను."

మాస్కో సంభాషణలు

1 వ పేజీ తరువాయి

లక్షల ప్రజలను విల్నా-ఇవాల్ మధ్యప్రాంతాలు పోలండ్ నుంచి తొలగిపోవలసి వుంటుంది. యుద్ధం జరుగుతూన్నా ఇది యిచ్చెయ్యాలట. ఈ విధంగా అయినట్లయితే ఒక మిత్రరాజ్యం మరోమిత్రరాజ్యంవల్ల కొంత ప్రాంతాన్ని బలికోరుతోందన్నమాట. ఇంతకన్న యుద్ధకాలానికి ఏదో పరిహారం తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొని అనంతరం శాశ్వతమైన పరిష్కారం చేసుకోవటం వుత్తమమని వీరిభావం.

చర్చిలు సాధించి తెచ్చింది?

ఖండితంగా సంభాషణల పర్యవసానం యిది అని చెప్పలేము. చర్చిలు ఏమున్నా సాధించాడా అంటే మాస్కోలో మంచి మర్యాదగా వాళ్లతో కలసిమెలసి తిరిగి వచ్చాడని అంతా ఒప్పుకుంటున్నారు. యుద్ధానంతరం జర్మనీమీదగూర్చి రష్యా తనతోవ తనే చూచుకొంటానన్నదని రాజకీయవర్గాల్లో కొంచెం కొంచెం తెలుస్తోంది. రష్యన్ సెక్యూరిటీ మరతులు కొంచెం కఠినంగా వున్నాయటగాని అమెరికాకు బ్రిటనుకు మొత్తంమీద అంగీకారయోగ్యంగానే వున్నాయట.

అయితే ఒక్క విషయంమటుకు చాలా కోపకారణంగా వుందట. జర్మనులు బుద్ధిపూర్వకంగా నాశనం చేసిన వాటిని జర్మన్లచేతనే పునర్నిర్మాణం రష్యా చేయించదలచుకున్నదట. సిద్ధాంత రీత్యా బ్రిటన్ కిందుకేమీ ఆక్షేపణలేదు కాని అమెరికా అంతగా ఇష్టపడలేదట.

రష్యా భల్లూకపు పట్టు

రష్యన్లు ఒక్క అంగుళం వెనక్కి వేసేట్లు లేదు. ఈవిషయంలో తామెల్లా నెబితే అల్లా బ్రిటను, అమెరికా ఒప్పుకుంటేనే తప్ప భవిష్యత్తులో సహకారం వుండదని పట్టుబడుతున్నారు. పైగా దీన్ని ఒక పరీక్షగా గూడా పరిగణిస్తున్నారు. జర్మను కార్మికుల సంఖ్య సందర్భంలో అమెరికా పట్టుగావున్నా చర్చిలు యెల్లాగో సరిపుచ్చగలడంటున్నారు. 20 లక్షల జర్మను కార్మికులను రష్యా కోరుతోంది. అసలు రష్యా సరసంగానే వున్నదనీ, ఐరోపాలో యుద్ధం అయిపోతే పైబీరియాలో విమానాశ్రయాలిస్తానని రష్యా అన్నదని తటస్థరాజ్యాల నుంచి వార్తలు వచ్చినయి. పోలండు విషయమై అయినా యింకా ఆశవదలకోలేదు. చర్చిలు ఒక్కసారి ఏదో సమాధానానికి రాగలిగితే అది రూజ్వెల్టుకు గూడా ఇష్టమే అవుతుందట.

పట్టణ వార్తలు

నౌకాదళ దినము

మదరాసు, అక్టోబరు 21: భారతీయ నౌకాదళ వార్షికోత్సవం సందర్భమున నేడుదయం మదరాసులో ప్రభుత్వమందిరం ఎదుట పెరేడు జరిగెను. నౌకాదళమునకు చెందిన సైనికులు, పుమన్స ఆక్సులకీ కోరువారు తెల్లని రుస్సులతో కవాతుచేసి 7 వ ఎడ్వర్డు విగ్రహం ఎదుట నిలచిన గవర్నరుగారికి సలాంచేసిరి. గవర్నరు చేయెత్తి వందనం స్వీకరించెను. సైనికుల వెనుక నౌకాదళమునకు చెందిన మోటారులు ఒక టార్పెడో ఊరేగింపులో త్రిప్పబడెను.

కొటలీనా విమానాలు రెండు పైన ఎగురుచుండెను. అవి నగరంపై అతిదిగువగ భవనాలపైగా ఎగిరిపోతూ, కరపత్రములను పడవైచెను. నౌకాదళమున చేసిన యిరువురు స్త్రీల బొమ్మతో "పెకుక్కుమ: ది నౌకాదళమున చేరి జపానుమీప్పు తొలగించండి" యను హెచ్చరికలు ఆ కరపత్రమునందు గలవు. సాయంకాలం కువమునదిలోనికి నౌకాదళ విమానాలు సబుమెరైనులను ముంచే డెప్తు ఛార్జీలు వేసినవి. అనేకమంది ప్రేక్షకులు నౌకాదళ చర్యలు చూసి ఆనందించిరి.

కృష్ణ కలక్టరు

టి. ఎన్, ఎస్. రాఘవను ఐ. సి. ఎస్. కృష్ణజిల్లా కలక్టరుగ రంగప్పబంగారాగారి స్థానే నియమింపబడిరి.

రా. సా. కె. సుబ్రహ్మణ్యంగారు జాయింటు కో ఆపరేటివు రిజిస్ట్రారుగను జి. విశ్వనాథం చెట్టిగారు అడిషనలు జాయింటు కో. ఆపరేటివు రిజిస్ట్రారుగను నియమింపబడిరి.

పింఛనులు మొత్తంగా పుచ్చుకోవచ్చు

ప్రభుత్వోద్యోగులు పింఛనులు కమ్యూటు చేసి మొత్తంగా పుచ్చుకొనే అవకాశం 1939 జనవరిలో తొలగించబడెను. ప్రభుత్వంవారు నిబంధనలు మార్చి తిరిగి అట్టి అవకాశ ముండునట్లు చేసిరి. ఈ వత్సరం బడ్జటులోనే ఏర్పాటు చేసిరి.

వస్తువిక్రయంపన్ను సవరణ

మదరాసు, అక్టోబరు 21: మదరాసు వస్తువిక్రయంపన్ను చట్టము ప్రకారం ప్రభుత్వోద్యోగులు వర్తకుల ఆకౌంటు పుస్తకాలు జప్తుచేయుటకు అధికారము యిచ్చు చుక్రొత్తగా గావింపబడిన సవరణచట్టమును నిరసించుచు పలువురు వర్తకులు నిన్న సాయంకాలం ఆంధ్రవాణిజ్యసంఘమునందు జరిగిన బహిరంగసభలో మాట్లాడిరి. సి. రంగనాయకులు చెట్టిగారు అధ్యక్షత వహించిరి. సవరణయొక్క ప్రయోజనము వర్తకులకుగల కష్టములను ఎతిరాజులుచెట్టి, ఆదిశేషు, కె. ఎల్. నరశింహారావుగార్లు బోధపరచిరి.

"వస్తు విక్రయం పన్నుచట్టం అనేక విధముల వర్తకులకు కష్టం కలిగించుచున్నది; ఈ సవరణ ప్రభుత్వోద్యోగులకు అనవసరమయిన అధికారములను యిచ్చుచున్నది; అక్కౌంటుపుస్తకాలు జప్తుచేసినచో వ్యాపారానికి చాల చిక్కు లేర్పడును; కనుక యీ సవరణ చట్టము అమలు జరుపరాదని ప్రభుత్వం వారిని కోరుచు తీర్మానించిరి.

ఆంధ్రదేశంలో అత్యధిక మగు వర్షాలు

ఈనెల 14 మొదలు 16 వరకు గుంటూరు పశ్చిమ గోదావరిజిల్లాలలో అత్యధికమైన వర్షములు కురిసినవనియు, కొన్ని గ్రామాలు జలమయమైనవనియు, ఇంతపెద్దవర్షం 1936 నుండి పడలేదనియు, చీరాల, నిడుబ్రోలు, ఛీమవరం, తాడేపల్లిగూడెం, నర్సాపురం, పాలకొల్లు బాపట్ల తెనాలి మున్నగు ప్రాంతాల మా విలేఖరులు మాకు వార్తలను పంపియున్నారు.

ఆంధ్రరాష్ట్ర దీక్షాదినం

ఆంధ్రరాష్ట్ర దీక్షాదినం సందర్భమున రాబోవు సోమవారం 23 తేదీ సాయం 5-30 గం జిలా ఆంధ్రమహాసభ యాజమాన్యమున సౌందర్యమహాలులో బహిరంగ సభజరుగును. శ్రీయుతులు జి. రామబ్రహ్మం, డా॥ గిడుగు సీతాపతి, బి. ఎస్. మూర్తి, శ్రీమతి అమ్మన్నరాజా, మున్నగు నారుపన్యసింతురు. శ్రీ యన్. నారాయణమూర్తిగారు అధ్యక్షత వహింతురు.

ఆంధ్రదేశ మోటారు ట్రాన్స్‌పోర్టర్ల సభ

ఆంధ్రదేశ మోటారు ట్రాన్స్‌పోర్టర్ల సభ రామమోహన్ లైబ్రరీలో అక్టోబరు 24, 25 తేదీల

పాపులర్ టాయ్‌లెట్ పౌడరు

మీ ముఖానికి మృదుత్వం, తేజస్సును చేకూర్చి సౌందర్యాభివృద్ధికి తోడ్పడుతుంది.

పాపులర్ టాయిలెట్ వర్క్స్,
40, రామకృష్ణన్ వీధి,
జి. టి., మద్రాసు.

జాగ్రతగా వుండండి



...కొంతమంది వర్తకులు **ఆఫ్‌గన్ స్నో** ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని యేదోనాశిరకంస్నోతో నింపి **ఆఫ్‌గన్ స్నో** అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. **ఆఫ్‌గన్ స్నో**ను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరికొనండి.

PATANWALA LTD.
BOMBAY. 3.

అధ్యక్ష మధుర్ బాబు శక్తి ఔషధాలయ, ఢాక్కా.

హెడ్ ఆఫీసు : ఢాక్కా (బెంగాల్) బ్రాంచీలు : ఇండియా, బర్మా అంతటను కలవు.
మద్రాసు బ్రాంచి : 157, బ్రాడ్వే, జి. టి.

1. చ్యవనప్రాశ : శరీరమునకు బలము చేకూర్చి, ఊపిరితిత్తులు, నరముల నిర్మాణమును చక్కపరచును. దగ్గు, ఉబ్బసము, క్షయ, మొదలైన సమస్తమగు ఊపిరితిత్తుల వ్యాధులను, వార్ధక్య చిహ్నములను పోగొట్టును. ఖరీదు శేరు రు. 10/- (64 తులాలు)

2. సిద్ధ మకరధ్వజ : మిక్కిలి శక్తివంతముగా పనిచేయు గొప్ప శాస్త్రీయ ఔషధము. సరియైన అనుపానములతో సేవించిన యెడల, నాడీ బలహీనత వ్యాధులన్నిటిని, హెచ్చు శ్రమవల్ల గాని, హెచ్చు రతివల్ల గాని యేర్పడిన బలహీనతను, పోగొట్టును. పుంస్త్వ హీనతను గుణమిచ్చుటలో దీనికి సాటిలేదు. ఖరీదు తులము రు. 32/-

3. వసంతకుసుమాకరరసము:

ఇంద్రియ-మూత్రసంబంధమైన సమస్తవ్యాధులకు రామబాణమువలె పనిచేయు అమోఘమైన శాస్త్రీయ చికిత్స, అతిమూత్రమును పోగొట్టును చక్కరను తగ్గించును. బలమును శక్తినిచేకూర్చి పుంస్త్వమును హెచ్చించును. ఖరీదు 7 మాత్రలు రు. 4-3-6.

ప్రాప్రయిటర్లు:—అధ్యక్ష, మధుర మోహన్, లాల్ మోహన్, శ్రీ ఫణీంద్ర మోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

విరేచన బద్ధకం

ఉపేక్షచేయవద్దు
అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద బొక్కలు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫిన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి టిక్లలు

CASTOPHENE

C. 3

'శ్రీ గణపతిస్' జ్వర హరి

చలిజ్వరము గట్టు; విడుపుగల జ్వరములను గ్యారంటీగా కుదుర్చును. బెల 1 బో॥ సీసా 1-కి 1-0-0 వి. పి. చార్జీ రు. 0-10-0

ఈ క్రింది బోట్లు దొరకును:

1. సెంట్రల్ మెడికల్ హాలుగారు, పీఠాపురం.
2. పూర్ణ గోపాలంగారు, పీఠాపురం.
3. వరి సుబ్బరావుగారు, నందిరాజు రోడ్.
4. గుడివాడ హనుమంతరావుగారు, రేపల్లె.
5. బా॥ పి. ఎ. ఇద్దిగారు, రేపల్లె.
6. దా॥ సుందరి మెడికల్ హాలు బ్రహ్మచారిగారు, జాగర్లమూడి.
7. వడాలి మెడికల్ హాలు, రాజమండ్రి.
8. యిమ్మిడిశెట్టి బస్సయ్య అండ్ బ్రదర్సు, చీరాల.

ట్రాక్టరు వూట్ల పాపయ్య, చీరాలు, గుంటూరు జిల్లా, బ్రాంచి: చీరాల.



IT WORKS LIKE A MAGIC WAND ON THE SKIN IF USED REGULARLY AFTER BATH AND BEFORE GOING OUT FOR A WALK. MAKES THE SKIN SOFT AND DELICATE, & IS SWEETY FRAGRANT. IT IS VERY POPULAR AMONGST MODERN LADIES & THEIR CHILDREN. TRY ONCE AND BE CONVINCED OF IT'S MAGIC EFFECTS.

AVAILABLE AT EVERY BIG STORE OR CHEMIST.

Mfd by:
THE NATIONAL TRADING CO.
MANGALDAS Rd BOMBAY. 2. TELE 33866

ఆంధ్ర, దక్షిణదేశాలకు యేజంట్లు:
కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

పెదరుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి పెత్తని కురులను పెంచును.

టెన్నెసీవాలీఏజన్సీ జలవిద్యుత్సమారంభాలు

టెన్నెసీవాలీ అథారిటీవారు స్థాపించిన జలవిద్యుత్ సమారంభాలను (హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజక్టులను) పరిశీలించి తెలుసుకొనే నిమిత్తం యూరోపియను, చీన ప్రాచ్య, దక్షిణ అమెరికా ప్రభుత్వములు జలిగేషనులను పంపినట్లు వార్తలు ఓడ్డెను అనే వార్తా ప్రేత్త కుడు వాల్‌స్ట్రీటు జర్నలులో వ్రాస్తున్నాడు. ఇటీవలి కొలదిమాసములక్రింద ఇండియా, రష్యా, చైనా, గ్రేటుబ్రిటన్, దక్షిణాఫ్రికా, పోలెండు, మరికొన్ని దక్షిణ అమెరికా రిపబ్లిక్కులు మొదలగు దేశాలపటు వైన విద్యుదుత్పాదక సాధన సంపత్తిగల దేశాలనుంచి ఇంజనీర్లు, ప్రభుత్వోద్యోగులూ వచ్చి టీవీఏ (T V A) శాస్త్రజ్ఞులతో సంప్రతించి, ముఖ్యంగా టివియే ఆనకట్టలగురించీ, విద్యుదుత్పాదక యంత్రాగారాల (Power plants) గురించీ, ప్రవాహవశీకరణోపాయాలను గురించీ ముచ్చటిస్తున్నారని కూడా ఆ వ్యాసము వ్రాస్తూవుంది. ఈ డెలిగేషనులతో జరిగే సంభాషణ లన్నీ యుద్ధానంతరం జరుగగల గొప్ప పారిశ్రామికాభివృద్ధిని సూచిస్తూవున్నవి.

గోదావరిమీద ఆనకట్ట కట్టేయత్నం

"ఇంచుమించుగా 'టివిఏ' విద్యుదుత్పాదక యంత్రాగారాలతో సరిసాటగల 7 లక్షల కిలోవాట్ల విద్యుత్తును పుట్టించే యంత్రశాలలను గట్టించాలని పూనుకొని వున్నది ఇండియా కోటానకోట్ల ద్రవ్యం వెచ్చించి. కోటానుకోట్ల ద్రవ్యవ్యయంతో స్థాపింపదలపెట్టిన పారిశ్రామికాభివృద్ధి విధానంలో ఈ విద్యుత్ యంత్రాగార నిర్మాణం ఒక విభాగం" అని ఓడ్డెను యొక్క కథనం. గోదావరి కడ్డంగా మైలు పొడుగుగల ఆనకట్ట నిర్మింపబడుతుందని ఇండియావిమయక కార్యక్రమం సూచిస్తూవుంది. ఈ ప్రాజక్టు బంగాళాఖాతంనుంచి నందమైళ్లు ఎగువ గోదావరిమీద నిర్మితమవుతుంది. అందువల్ల లక్షలాది యకరాల భూమి సాగుబడికిందికివస్తుంది, జలవిద్యుత్ యంత్రాగారాలను స్థాపించవచ్చు. ప్రవాహవశీకరణోపాయములనుగూడా నిర్మించవచ్చు.

సవ్యమైన సలహాలు

రెండో బ్రహ్మాండమైన నిర్మాణం వుత్తర ఇండియాలో గంగ దృఢమైన రాతికొండల పార్శ్వములను తొలిచికొని ఎక్కడ ప్రవహిస్తుందో అక్కడా. ఇండియను ఇంజనీరు కె. యల్. రే (కె. లక్ష్మణ రావుగారు) టెనెస్సీలోయకు విమానంమీద వెళ్లాడు ఉపర్యుక్త దుష్కర నిర్మాణ విషయంలో అడిగి తెలుసుకోడానికీ వాళ్ల సహాయాన్ని పొందడానికీ. టీవియే ఇండియా హైడ్రోప్రాజక్టులన్నింటికీ సవ్యమైన సహాయాన్ని ఇస్తుంది.



ఆవుపొదుగుకు చిన్న విద్యుచ్ఛక్తి యంత్రము తగిలించి పాలుతీయుట.

రష్యాకూడా

ఇదేపద్ధతులమీద 13 విద్యుదుత్పాదక శాలలను నిర్మించడానికి రష్యాకూడా పన్నుగడలు వేస్తూవుంది. దక్షిణ అమెరికాలోని అనేక దేశాలు కూడా పెద్ద పరివరదలవల్ల బాధలు తప్పినవి.



ఈ ప్రదేశములో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఆస్కారమైన 1300, అడుగుల వీలరు ఆనకట్ట దృశ్యము.

టెన్నెసీవాలీ ఏజన్సీ

సాధారణంగా దీన్ని 'టివిఏ' అంటారు అమెరికనులు. టెన్నెసీనదీ ప్రాంతవాసులకు ఉత్తమజీవితం కల్పించడానికి 1930 లో అమెరికాసంయుక్త రాష్ట్రములు ప్రభుత్వ మేర్పరచిన ఏజన్సీ పేరిది. ఇప్పుడదే ఆనదీప్రాంతీయులకేగాక సమస్తప్రపంచానికీ మార్గదర్శిగా పరిణమించింది. ఆప్రాంతీయులు కలలోనైనా చూచియెరుగని, మనస్సుతోనైనా పూహించజాలని పరివర్తనలు గలిగాయి ఏజన్సీ ప్రయత్నాలవల్ల.



పైరును గాలి వరదదెబ్బలు తగలకుండుటకుగాను చుట్టూ తాటి మొక్కల పాతుచున్నారు. ఇక్కడ నర్సరీ ఏడేండ్లలో 11 కోట్ల మొక్కలను తయారుచేసినది.

1930 వరకూ 2,60,00,000 యకరాల ఈలోయప్రదేశం మహారణ్యంగా వుంటే అడవిని కొట్టి పానుచేసుకొనడం మొదలెట్టారు. కాని తగిన మరమ్మతులు లేకా, కృషి లేకా భూమియావత్తూ నిస్సారమైంది. వర్షాలవల్ల నేలంతా కోసుకొనిపోయి కయ్యలేర్పడి కృషికనర్హమైంది. జనులు సరిగా కూటికీ గుడ్డకూ లేనివారైనారు. కేవలం కొంతవరకు ప్రత్తినీ, పొగాకునూ పండించుటకు తగినదైంది భూమియావత్తూ. సుమారు 25 లక్షల జనులు విద్యాగంధం లేక కొండవాళ్లతో సమానమైనారు.

సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వంవారు 1933, మేనెల 18-వ తారీఖున ఈప్రాంతాన్ని బాగుచేసే ఉద్దేశంతో ఏజన్సీని ఏర్పరిచారు. భూమిని పాడుచేస్తున్న ప్రవాహముల వశపరచుకొని మరల కృషియోగ్యం చేయడానికీ, విద్యుత్తుద్వారా కృషకుల కన్నివిధాలా తోడ్పడి వారిని బాగుచేయడానికీ పూనుకొన్నారు. ఏడేండ్లకాలంలో 11 కోట్ల చెట్లను నాటించీ, 5 లక్షల యకరాలను తోటలుగా మార్చీ, కోతపడకుండా ఉండేలాగు భూమిని క్రమంగా సోపాన పంక్తివలె గట్లతో మళ్లను గట్టించి బాగు చేయించారు.

దేశంలో జలమార్గ నిర్మాణం

ఆనకట్టలూ, వాటిద్వారా పెద్దచెరువులూ, నిర్మించి దేశంలో గొప్ప జలమార్గాన్ని ఏర్పరచారు. 10 ఏండ్లక్రింద కొంతదూరమైనా నది మీద ప్రయాణం చేయుటకు వీలుండేది కాదు. ఇప్పుడు వందలకొలదిమైళ్లు ప్రయాణంచేయవచ్చు. సుమారు 650 మైళ్ల దూరం ప్రయాణసౌకర్య మేర్పడవచ్చు కొద్ది కాలంలో.

నదిద్వారా సరుకుల రాకపోకలు అపరిమితంగా పెరిగాయి. 1939 లో 7,07,00,000 టన్నుల వ్యాపారం 1943 నాటికి 14,86,00,000 లకు పెరిగింది. సగానికి సగం పెరిగింది.

ఆనకట్ట నిర్మించి, జలాశయముల కల్పించడంవల్ల ఈ ప్రాంతీయులకేగాదు ఓహియో, మిసిసిప్పీనదుల తీరవాసులకు సైతం వరదలవల్ల బాధలు తప్పినవి.

కేవలం ఈనదికేకాదు దీని ఉపనదులకు గూడా ఇట్టి విధానములనే అవలంబిస్తూ ఉంది ఏజన్సీ - స్వయంగా ఆనకట్టలను కట్టించడమేగాకుండా ఇతరకంపెనీల అధీనంలో వున్న కట్టడాలనూ తనవశం చేసుకొంటూ వుంది.

ఆనకట్టలంటే విద్యుత్ శక్తులే

1941 లో 10,17,000 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతూఉండేది. 1994 నాటి కది 16,40,000 కిలోవాట్లకు పెరిగింది.

దేశమంతటా విద్యుత్తుకాఖ్యానాలే

ఇప్పుడిక్కడి విద్యుత్తు కేవలం ఈనదీప్రాంతాలకేగాక ఉత్తరాసర ప్రదేశానికి (Lake Country) దక్షిణాన మెక్సికోతీరప్రాంతానికి పస్లయి అవుతూ ఉంది. అందువల్ల కృషి, వైజ్ఞానికసమారంభాలెన్నో సంపన్నమవుతూ వున్నవి. ప్రస్తుతం ఇక్కడి విద్యుత్తు యావత్తూ యుద్ధం నిమిత్తం వ్యయమవుతూవుండికాని తదనంతరం ఇదంతా జనోపయోగానికీ, తదభివృద్ధికీ వినియుక్తమవుతుంది.

టివిఏకృషికి అత్యంతలాభకారి

ఈఏజన్సీవల్ల వ్యవసాయానికి అపరిమితమైన సాయం కలుగుతుంది అనేకప్రకారాలుగా- వ్యవసాయంలో నైతేనేమి, పశుపాలనంలో నైతేనేమి తత్ప్రాంతీయులకు ఇదివరకు అనుకోనిలాభాలు గలుగుతున్నాయి. వారిజీవితమే మారిపోయింది.

భూమికోత బొత్తిగా నిలిచిపోయింది

ఇప్పుడు వర్షపాతంవల్ల వరదలవల్ల భూమికోత ఆగిపోవ ధాన్యమూ, గేలాలూ, పాలూ, పెరుగులూ ఎక్కువగా చేసుకొంటూ జనులందరూ సౌఖ్యసమృద్ధిలో తేలుతున్నారు. ఆరోగ్య, గృహనిర్మాణ, క్రీడా పరంపరలతో జనులు సౌఖ్యజీవనం చేస్తున్నారు; ఇదివర కెప్పుడూ లేనిది, కడుపునిండా తిండీ,వంటిండా గుడ్డా కలిగింది. ఆనందంతో ప్రజకాలం గడుపుతున్నారు

ఆంధ్రా ఆయిల్ ఎక్సుపెల్లర్లు

END DRIVE EXPELLER



బలిష్టమైన భాగములు నూనెచాలా హెచ్చుగా యిచ్చును. సులభమైనపనితనం. దిగుబడికి గ్యారంటీ ఇవ్వబడును. ఇంతవరకు యే ఎక్సుపెల్లర్సులోను వుపయోగించనటు వంటి స్పెషల్ పరం డ్రైవు అమర్చబడినందువలన కనగా నడవడమే కాకుండా పనరు చాలా తక్కువగా తీసుకొని హెచ్చు పని యిచ్చును. బిల్ పీల్సు అవుసరములేదు.

ఎక్సుపెల్లర్సు బెజవాడ స్టేషనుంచి నెంటనే డెలివరీ యివ్వబడును.

మాన్యుఫ్యాక్చరర్సు: డైమండు మెషినరీ మాన్యుఫ్యాక్చరింగువర్క్సు, బెజవాడ.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు: ఆంధ్రా యింజనీరింగు కంపెనీ, బెజవాడ.
ప్రొప్రయిటరు:—సి. వి. రెడ్డి, బి. ఏ.

మంచి కాంతి! నాణ్యమైన రకం!! చౌక ధరలు!!!

ఇండియన్ "స్టార్లో" వజ్రములు

(రిజిస్టర్డు)

అన్ని సైజులలో తగ్గింపు రేట్లు.	¾, 1, 1½ & 2½	సైజు	100	స్టోనుంబు	రు. 20/-
	2½, 3, 4 & 5	..	100	..	.. 15/-
	6. 7. 8. 9 & 10	..	100	..	.. 13/-
	11 to 20	..	100	..	.. 12/-

ఎస్. జే. సుబ్రహ్మణ్య శెట్టి,
జాయలర్, :: తిరుచునాపల్లి.

లోకప్రసిద్ధి పొందిన
పి. వి. రాజన్ అండ్ కంపెనివారి
శ్రేష్ఠమైన మదరాసు నశ్యం
గ్రీ S. సుగంధ ముక్కుపొడి.
అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయండు.

తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెని,
అర్కోణం Arkonam, N. A. Dt

WANTED

APPLICATIONS ARE INVITED from holders of Drug Control License to distribute RAYMANN PRODUCTS throughout Madras Apply: General Manager, Raymann Laboratories, Post Box 12210, Calcutta.

కూరగాయ విత్తనములు

అక్టోబరు నవంబర్ మాసములలో వేయడానికి ఇంగ్లీషు-ఇండియన్ కూరగాయల విత్తనములు 20 ప్యాకెట్లు. 4-0-0.
S. G. నాగన్న బ్రదర్స్, అలసూరు బెంగుళూరు.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం.
మైథున్, మైథాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.
లోకల్ స్టాకిస్టులు:
రవి అండ్ కో, బందర్ వీధి, మద్రాసు.

ఆంధ్రరత్న మెమోరియల్ క్లబ్

చెడుగుడులోర్నమెంట్స్, ముట్లూరు
పోటీల ప్రారంభం—11-11-44
దరఖాస్తు రుసుము—రు. 3-0-0.
అప్లికేషన్ 2-11-44 నాటికి తగ్గించివారికి పంపవలెను. వివరములకు:
టోర్నమెంట్సు కమిటీ,
ఆంధ్రరత్న మెమోరియల్ క్లబ్, ముట్లూరుపోస్టు
(Via) పొన్నూరు, గుంటూరుజిల్లా.

కావలెను

ఒక తెలుగు హిందూనర్సు కావలెను
లాడ్జింగు శాకాహార భోజనము ఉచితము. కనీసజీతం తెలియపరచుచు దరఖాస్తులు దినవ అడ్రెసుకు పంపుకొనవచ్చును బాక్సు నెం. 1268 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

ఇంద్రియ సింధూరము

మంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

బహిష్టు ఏకారణముచేతనైనా నలే 4, 5 మాసములుగా నిలిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గం॥లో గుణము కన్పించును. చెడుపుచేయదు. ఖరీదు రు 2/8. సంతాన నిరోధమునకు "వర్ధని" శాశ్వతము రు. 3-0-0. శాశ్వతికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists:- Appah & Co., Esplanade, Madras.

జ్వరమునకు కార్బిస్ ఫీవరు మిక్చర్ ఉపయోగించండి

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

"స్టైడ్"



గ్రామోఫోన్ సూదులు

ఇంకను హెచ్చు శబ్దమునకు పెద్దకంపెనీవారి గ్యారంటి
జె. స్టైడ్ అండ్ కో., లి॥ షెఫీల్డు.

సుఖప్రసూతి

ఇవి గర్భిణులకు ఉపయోగించు. ఆర్తవ దోషము, గర్భస్రావము మున్నగు ఉపద్రవములను పరిహరించి సుఖప్రసవమును కలిగించును. తల్లికి పుట్టు ఆరోగ్యమును సంరక్షించును. గర్భసంరక్షణ క్షేమకరము. అద్వితీయమైనది.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107, బ్రాడ్వే, మద్రాసు.

పాడిన కొన్ని క్రొత్త రికార్డులు

N. 18745 { ఘల్ ఘుల్లనగా / హాయి హాయి
N. 18738 { పోబోకుమా / చేయరా
N. 18704 { పండుగకు / పల్కుమా

సూదుల క్రొత్త ధరలు

"హెచ్. ఎం. వి." హైఫిడెలిటి సూదులు 10 సూదుల పాకెట్ 1-కి . రూ. 1/8/-
"హెచ్. ఎం. వి." ఉక్కు సూదులు 200 సూదుల డబ్బీ 1-కి రూ: 1/8/-
"ట్విన్" ఉక్కుసూదులు 200 సూదుల డబ్బీ 1-కి రూ. 0-14-0

"హెచ్. ఎం. వి." గ్రామఫోన్ వ్యాపారులందరియొద్ద రికార్డులు దొరకును.

హిస్ మాస్టర్స్ వాయ్స్

ASAFOETIDA R.C G.T. MADRAS
EXTRA SUPERIOR QUALITY BLACK MISKY MADRAS.
ASAFOETIDA R.C
REGISTERED TRADE MARK
1-LB. NET
M. RUNGIAH CHETTY SONS
9, ANNAPILLAY STREET MADRAS

ఎల్లప్పుడు
ఆర్. సి. మిస్కీ యింగువ
వాడుడు. అది యింగువలలో శ్రేష్ఠమైనది.
జీర్ణకోశమును చక్కబరచి రక్తమును వృద్ధిచేయును

ROVER FOUNTAIN PEN FREE

A SUN RISE (SURYA KIRN) a wonderful Tonic second to none in the world. If you are weak and rundown, try to-day. It will make you a man of true spirit, healthy strong and full of driving force SUN RISE is the very best treatment. Price Rs. 4/- per bottle, postage free. Simply to popularise the medicine a "Rover" fountain pen with 14-ct. gold nib (England made) will be given free to the first few purchasers of every town through distribution which we send with medicine. Note:-See the remark of "First purchaser" on the V. P. Parcel so that you may be entitled to get the pen free as above. Send order to-day for the medicine as to-morrow may be too late. Such chance comes rare in life. Write in English to:—
THE EUROPEN SCIENCE INSTITUTE & LABORATORIES,
Mohini Bhavan, Ferozepur City (N. I.)
5 (2-69)

రు 4 లకు గడియారం ఇతరవస్తువులు



పుష్పరాజ్ హెయిర్ ఆయిల్ 4 బుడ్లు రు 4/- జర్మనీవారికి పురిటరంగా ఒక పెద్దగొలుసు, 5 సంవత్సరాల గ్యారంటీ టైటుడియారం లేక చిన్నసైజు సొగసైన టిన్‌టాయ్ రిస్టువాచి, 1 టార్చిలైటు, 1 సేఫ్టిరేజర్ బ్లేడు, 1 బ్రష్, 4 షడ్డగుండీలు, 1 డబ్బసంచి, 1 చేతిరుమాలు, 1 సబ్బు, 1 సేఫ్టిపిన్, 1 కలము, 1 పెన్సిల్, 1 అక్షరబుద్ధి యివ్వబడును. ప్యాకింగు పోస్టేజి 12 అణా. డాబులు ఇంగ్లీషులో వ్రాయాలి.
UNIVERSAL WATCH CO.,
103, Hari Ghosh Street, Calcutta.

సవయౌవనము

ధాతుపుష్టి, బాలకళికి రమణవిలాసిని యుద్ధమైనదుమందు పెర్యడుము వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యదీవనానందం కల్గించును. డబ్బా రు. 1/4- మదనమంజరిఫార్మసీ, 184, బ్రాడ్వే, మద్రాసు.
మీరూరు:—రాజన్ మెడికల్ స్టోర్సు, రాజమండ్రి: సర్వేశ్వరదాసు అండ్ కో., సెయింట్‌రోడ్డు. పాలకొల్లు:—లాంబే డ్రగ్గిస్టు కంపెని.
పోనూరు:—శక్తి మెడికల్ ఎంపోరియము.
బళ్లారి:—ఎ. యస్. సుబ్బయ్య, కంచిలజారు.
తిరుపతి:—లక్ష్మీ మెడికల్ స్టోర్సు, సంధిరోడ్.
ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

దళవాయి సాంబయ్య

(2-వ పేజీ తరువాయి)

అటుతర్వాత మైసూరివారికి బహుభయంతోచి సాంబయ్యగారివద్దకి తమ స్థానాపతిని అంపించి "తమగు క్షత్రియులపాలిటికి పరశురాము అవతారమనేమాట సత్యం అయినప్పటికి శరణు అన్నవారిని రక్షించవలెను. ఈ మాటు మీరు తిరుగా మైసూరుసంస్థానం నిలబెట్టవలెను. శ్రీ కేశవప్పనాయనివారితోను యీ మాటలు అనుపర్చుకోవడానికి బిడియమవుతున్నది. మీరే ఆయనతో సలహా జెప్పండి. గజ్జెలగడి కనుమకు దిగువ మేము రాకుండా హ్రాయించియిస్తా" మని సలహా మాట్లాడినంతట్లో చినకేశవప్పనాయనివారు "ఇంతమాత్రం సలహాలోకి రావడం వుత్తి నుకార్యమేను. ఈ పరికి యిక్కడ ఛేదమైన పైన్యం లెఖమట్టకు మితంలేదు. అనేక అర్థం సెలవు అయింది గనుక ప్రభువువారితోను మనవిచేసి ఈసలహా కుదుర్చవచ్చునని తాము ప్రభువువారిసమక్షానకు పోయి యీ సమాచారం కూలంకషంగా చెప్పి రేలినవారిదగ్గఱ అనుజ్ఞ పుచ్చుకొని వీరికి చెప్పి కుదర్చమన్నారు.-సాంబయ్యగారు, ఈయిద్దఱు బ్రాహ్మలు పోయి అన్నమాటలు.-"మాయొక్క ప్రభువువారికి మీచోట అసహ్యంవచ్చింది. వారి బలం తగ్గిపోయిన దనిన్ని, ఖిల యేమి వున్నదనిన్ని, యీమాటు వఖయుద్ధం చేసి సంతెట్లో మనం గెలుస్తామనిన్ని, యిదిగాక రాజ్యం యావత్తు ఆక్రమించవచ్చునని చెప్పినారు" అంటే "ఇందుకు యెట్లానయినా తెమరు ముస్తురు త్రిమూర్తులు గనుక సంవర్భం శాయవలెనని కంఠీరాయడి రూకలు మూడులక్షల మాట్లున్ను, ప్రభువువారికి కలభై యేనుగులున్ను, యింకా సంస్థానంలో మేలైన నగలున్ను, నూటయిరవై సుగ్రములున్ను — యిదిగాక చినకేశవప్ప నాయనివారికి, విజయమీనాక్షి నాయనివారికి, రెండు లక్షలమాటలు కానుకగానున్ను, మేలైన యిరవై కత్తులున్ను, తమరుయెక్కే సుగ్రాలున్ను, యింకా కొన్ని వస్త్రభూషణములున్ను, మేలైన కత్తులు రెండున్ను వారిచేత తీసుకొని, చినకేశవప్ప నాయనివారికి, తమకు యిచ్చిన రూకలు మాత్రం కేటాయించి, ప్రభువువారికి కొంతి అర్థమున్ను, యిచ్చిన కానుక వస్త్రములు, నగలు యివి మొదలయినవి పట్టించుకొని వచ్చి చినకేశవప్పనాయనివారున్ను, ప్రభువువారున్ను, యిద్దఱూ కొలువులో కూర్చున్న సమయములో తెచ్చి యెదటపెట్టినారు అప్పుడు చినకేశవప్పనాయనివారు చూచి ప్రభువువారితోను కిరిని అనేకవిధాల స్తోత్రం దసి తనకు తెచ్చిన బహుమానంలో కత్తున్ను, యేనుగులు, సుగ్రాలుమాత్రం తాము వుంచుకొని, వస్త్రములు, భూషణములు మొదలయినవి ప్రభువువారు చూస్తూవుండగా 'బ్రాహ్మణపొమ్ము మాకు అక్కఱలేదు' అని వీరికి బహుమానం చేయించినంతట్లో యేలినస్వామివారున్ను, అర్థమున్ను, వస్త్రభూషణములున్ను వీరికి బహుమానం చేసి, మైసూరువారిచేత వ్రాయించుకొన్న ఖరారు చీటీ అడిగినారు. అపుడు కరారుచీటీ వ్రాయించి,వారి స్థానాపతిని దూరంగా వుంచినారు. అప్పుడు సమక్షానికి తీసుకునివచ్చి 'ఇఖ బుద్ధి కలిగి తిరగ'మని ఆజ్ఞాపించి వారిస్థానాపతికి వస్త్రములు, సుగ్రములు బహుమానం చేసి అంపించినారు. వాటి నెనం గజ్జెలగడి కనుమమీద దళవాయి స్తంభం కట్టించి, సరిహద్దు యేర్పరచినారు. ఈ బ్రాహ్మలు తమ యింటికి వచ్చేటప్పటికి అనేక అర్థం వ్యయం చేస్తూవచ్చిరి. అక్కడనుంచి తమరాజ్యం మధుర సీమకు వచ్చినారు. ఇంకా అనేక యుద్ధాలు చేసినారు.

(లోకల్ రికార్డులు.)

పరిపేటి యార్కాటి సాదులాభానుతో
ఘటియించె నెవ్వాడు ఘనత మీఱ
జేర్మి దంజాపురీపీషుహా యానంద
రావును నెవ్వాడు రహి నణంచె
మయిసూరి నందరాజయ గారి ప్రియవాక్య
సంధికి నెవ్వాడు శక్తిం జాల్చె
నలుపది వేల్ బంట్లు నాలు వేల్ గుఱ్ఱంబు
కని కొల్చె నెవ్వాని కలిమి బలిమి
నతడు తేనునాజితనైరి యక్కుజారి
సత్వసంయుక్తగుణహారి సత్వసీరి
తిలకితపురారి బొప్పూడిపసలబలారి
సదుపకారి శ్రీదళపతి సాంబశౌరి!

౨

వేదశాస్త్రపురాణవేది ధరామర
లనితాగ్రహారంబులను ఘటించి
హరిహరదేవాలయ స్థిరగోపుర
ప్రాకారసన్మంటపము లూనర్చి
సర్వవిద్యాభ్యాస సంపత్సరగ్రాస
నక్షితపాకశాలలు రచించి
సకలశేశగతజనమనోరంజన
ప్రవరాన్నదానసత్రముల నుంచి
గయ్యపాణీయశాలి కారామకూప
దీర్ఘికాతటాకాదుల దివ్యమగును
గరము సవరించెఁ గీర్తి నిక్కటుల మించ
బాండుదళవాయి మేటి సాంబయకిరీటి.

(భానుమద్విజయము.)

సవరణ

ది 21-10-44 ఆంధ్రపత్రిక 3 వ పేజిలో హిస్ మాస్టర్స్ నాయ్స్ ప్రకటనమున 'ట్విన్' ఉక్కు-సూదులు 200 సూదుల డబ్బీ 1 కి వెల పొరబాటున రు. 1-8-0 లు అని పడినది. ఇది రు. 0-14-0 లు అని చదువుకొనవలెను.

పిండిప్రోలికవి

[3 వ పేజీ తరువాయి]

యెంతగా ప్రకాశించినా ఒక్కపద్యం కూడా(చాటువులుతప్ప) గ్రంథాల శాలాకు కృష్ణమూర్తిగారిని వోటికి వచ్చినవారు కనుపడరు. లక్ష్మణకవిగారి రామణదమ్మాయం (చాలా చిన్న పుస్తకం)లో పద్యాలు చాలాయుందికి కంఠోపాఠంగా వచ్చును. దీనికి 'లంకధూమిని' అపహరించిన దక్ష్మన్న (ధర్మారావు) గారే కారణం. యీ పుస్తకం తప్ప లక్ష్మణకవిగారు మఱియేదిన్నీ రచించినట్టు లేదు. యిది కొందఱు తిట్టు కవిత్వంగా యీసడించినా మృదుమధుర పాకంలో వుంది. పేరు నిల్పింది. దీని రచనకు యీయనకు—

"చ॥ హయ మది సీత, పోతవసుధాధిపుడారయ రావణుండు నిశ్చయముగ నేను రాఘవుఁడ సహ్యజ వారిధి మారుఁ డంజనా ప్రియతనయుండు సింగన విభీషణుఁ డా గుడిపెట్ట లంకనా,జయమును బోతరక్క సునిచావును నేనవనాఁడు చూడుఁడి॥"

అనేపద్యం (యెవరి నో జ్ఞాపకం లేదు) మార్గదర్శకం.లక్ష్మణకవికి ఆయీపద్యంలో వున్న—సింగన్న పేరుకూడా తోడ్పడింది-యింతకూ చెప్పే దేమి టంటే? తగిన 'మేటరు' దొరకడంచేత లక్ష్మణకవిగారికి పేరు నిల్పేకవిత్వం వుదయించింది-కృష్ణమూర్తిగారికో అట్టిభాగ్యం పట్టిందికాదు.

"తద్వచనైన సార్థం విచ్ఛేదమాప
భువి యస్తు కథా ప్రబంధం"

అన్నాఁడు బాణుమహాకవి కొడుకు.

యింతకూ లక్ష్మణకవిగారు పనిపడితే ఆయుధం చూపి కార్యాన్ని సాధించేకవేగాని—భిక్షాటకుఁడు కాఁడని ఫలితార్థం. అయితే,

నాకబలి

పద్యాలకు లక్ష్మణకవిగారు వెళ్లడం కొకటి వుంది. యీపద్యాలంటే యేమిటో యిప్పటివారికి తెలియనే తెలియదు. నాకు యిరవైయేళ్ళు వచ్చేవఱకున్నూ కవులకు, తోలుబొమ్మలకు, హస్యగాళ్లకు, యింకా యెక్సెట్రాలకు కోమట్లయిండ్లల్లో జరిగే నివాహాలలో పద్యాలు (సన్మానాలన్నమాట) కంపల్సరీగా యిచ్చే ఆచారం వకటి వుండేది. ఆయేర్పాటు మన పూర్వజమీందారులు యేర్పఱచి ఆయావిద్యలకు పట్టాలిచ్చివున్నారు. అందుచేత యిచ్చితీరవలసిందేకాని రెగ్గొట్టడానికి వీల్లేదు. నేనుకూడా వొకటి రెండు పద్యాలు యెత్తినవాణ్ణే. మావంశం కవితావంశం కావడంచేత ఆగౌరవం మా ప్రాంతంలో మావంశస్థులకు (కవిత్వం చేత కానివాళ్లకుకూడా) వుండేది. యిటీవల కోమట్లు తెలుఁగుమీఁఱయివ్వడం మానేశారు. పిఠాపురప్రాంతం గొల్లప్రోలుగ్రామంలో కోర్టుదాకా వెళ్లింది యీవిషయం. దానిలో కోమట్లే గెల్చివుంటారు. పిండిప్రోలుకవిగారు పెళ్లిఅయినసంవత్సరంలోగా యెస్వడేనా పెళ్లి వసూలుచేసేవారట! పకాలంలో మీరు రాలేదు గనక యిచ్చేదిలేదని వొక కోమటి నిర్బంధంగా శతాయించి కూర్చునే టప్పటికి మన కవిగారు

పిండీ, ప్రోలూ

లేకుండా నీయింట్లో పెండ్లేలా జరిగింది? బాగా ఆలోచించుకో జాగ్రత్త-అని కన్నెర్ర జేసేటప్పటికి అవర్తకుఁడు భయపడి కాలదోషంక వదలుకొని పెండ్లిమామాలు యిచ్చి పంపించినట్టు చెప్పఁగానినాను.

కథలుగాథలు

2 వ పేజీ తరువాయి

మొదటగ్రు [మొక్కరు = నిర్ణయము.] చేసి, ఆతనిని పిలుపించి సమక్షమందు పలసిన బుద్ధిమతులు శలవు యిచ్చి తాంబూలం యిప్పగా ఆసరదారుడు తాంబూలం అందుకొని, సంబెట గురవరాజు తల లెస్తున్నానని ప్రతిజ్ఞ పలికి, సైన్యమును వెంట బెట్టుకవచ్చి గురవరాజుగారు వున్న కోటకు పశ్చిమంవైపు పునవున్న బండ్లకనుమ మీద లడాయి చేసి, కనుమపైవున్న చౌకి (కావలిస్థలము) విరగబడిన్ని, కనుమఫారు అయివచ్చి కోటకు పశ్చిమభాగమందు దిగి వుండి ఆదివంరాత్రి కోటకు పశ్చిమంవైపున వున్న గుండ్లకట్ట అనే పన్న కొండమీదను దనుదనులు యెత్తి, మొహర్చాలు ఖాయం చేసి, కోటమీద లడాయి షురువుచేసినంతట శక్తి వున్నంతేమట్టుకు కోటలోనుంచిన్నీ వేటువాడు జవాబు యిచ్చినాగు. అంతట కోటలో నిభావు వెయ్యలేక కాలు మీద కోట యివ్వగా అప్పుడు గురవరాజును పట్టుకొని తల కోట తీసుకొని పోయినారు. కోటలో స్త్రీలు బాలులు అందఱు దేహత్యాగము చేసినారు. (The Kaifiyat of Machupalli Local Records No. 56 p. p. 66 ff; Studies in the History of the Third Dynasty of Vijayanagara Dr N. Venkataramanayya pp. 462-463)

1. నిభావువెయ్యలేక (నిభాయించలేక) తాళలేక.

2. శత్రువుకు లోబడేటప్పుడు పుచ్చుకునే అభయము.

ధర్మశాస్త్రునవరణ

(3-వ పేజీ తరువాయి)

శాస్త్రమునొక్క- కొన్ని ముఖ్యసూత్రములు.

ఆస్తి సంక్రమించువిషయములో దాయభాగసూత్రములు, మితాక్షరాసూత్రములు, అన్వయింపుచేసి, క్రోడీకరించినయెడల, మనరాష్ట్రములోనున్న ఆస్తి విషయమై జరుగుచున్న తగాదాలు చాలావరకు తగ్గును.

ఈవిషయములు మూడు 'ఏ' భాగములో చర్చించబడినవి. కొన్నిసవరణ చట్టములవల్ల, కొంతవరకు దాయభాగసూత్రములు మనకు అన్వయింపజేయబడినది. తండ్రి, కుమారుడుఉండి, కుమారుడు చనిపోయినప్పుడు అతనిభార్య యున్నయెడల, ఆమె తనభర్త వాటాఆస్తి పంపిణీ చేయునని కోరుకొన్నప్పుడు, సమష్టిత్వము వశించినది. వ్యక్తిత్వమునకు ప్రాధాన్యము యివ్వబడినది. కుటుంబఆస్తి ఆదాయముచేత, ఒక కుటుంబసభ్యుడు, విద్య నభ్యసించి, ఆస్తి నార్జించినయెడల, ఆ ఆస్తి కుటుంబాస్తికాదు. దాని స్వార్జితమే అగును. కుటుంబమునకు ఏవిధమయిన సంబంధ్యతలేదు. ఈ విషయమునుగురించి "హిందూగెయిన్సు ఆఫ్ లెర్నింగుచట్టము ఆఫ్ 1930" చట్టముగా చేయబడినది. "లెర్నింగు" అనగా విద్య. ఈవిద్య ప్రాథమిక, టెక్నికలు (పారిభాషిక) సైన్సు, ప్రత్యేక విషయములలో విద్య నభ్యసించి, లాభము సంపాదించిన యెడల, నట్టివిద్య నభ్యసించుటలో, కుటుంబ ఆస్తిమీదగాని, కుటుంబసభ్యుని ఔదార్యముమీదగాని ఆధారపడినప్పటికి, ఆ సంపాదన, ఆ లాభము, అతని స్వార్జితమగును. ఈచట్టము అమలులోనికి వచ్చినప్పటినుంచియు, సమష్టిత్వము, ప్రాతిలోకపు ఆశయ మనియు, నవీనవ్యక్తిగత పరిస్థితులలో సమష్టిత్వమునకు చోటు లేదనియు తేలుచున్నది. ఇప్పటి పరిస్థితులు, పరిశీలించినయెడల, హిందువులలో, ప్రత్యేకత, వ్యక్తిత్వము ప్రబలుచున్నది. జనాభా, బాగా పెరిగిపోవుచున్నప్పుడు, ఆర్థికపరిస్థితులు సన్నగిల్లును. ప్రతివ్యక్తియు ప్రత్యేకకృషి చేయవలయును. కుటుంబ ఔదార్యముమీద ఆధారపడియుండుటకు వీలులేదు. కుటుంబ ఆస్తియు, పంపిణీలవల్ల, అన్యాక్రాంతములవల్ల క్షీణించినది. "కడుపులో నీళ్లు కదల నవకరము లేదు" అనేసామ్యమునకు, నవీనపరిస్థితులలో తావు లేదు. స్వయంకృషికి, మలుకక్రవలె, ఈచట్టము ప్రబోధము చేయుచుండును. ఈ హిందూధర్మశాస్త్రములో, సూచించిన మార్పు చాలాఅవసరమని నాఅభిప్రాయము.

కుమారిలభట్టు

(3 వ పేజీ తరువాయి)

జైమినిసూత్రములును, శాబరభాష్యమును వేదమకంటె వేఱే ప్రమాణము లేదని నిరూపించి, అది ప్రమాణము కాదన్న నాస్తికవాదమును ఖండించినవి గాని, ఈశ్వరుఁడున్నాఁడని నిరూపించలేదు. దానిచే జైమినిమతము కూడా (భర్తృమిత్రాదుల మూలముగా) నాస్తికమతమే యనెడి యపవాదము పుట్టినది. దానిని తొలగించి యీశ్వరాస్తిత్వము నిరూపించి లోకమును విశ్వసింపఁజేసినవాఁడును ప్రాచీన మహర్షిమతమును పునరుద్ధరణము కావించినవాఁడు నైనైదిక మత వేదాంతమతములు రెండింటికిని బహుళవ్యాప్తి కలిగించిన యితనిమతసేవయే యార్య హిందూమతమునకు పునరవలంబన మైన దనుట నిశ్చయము. ఇందు కితని మొదటి శ్లోకమే ప్రమాణము.

"ప్రాయేణైవ హి మీమాంసా
లోకే లోకాయతీ కృతా,
తా మాస్తికపథీ కర్తు
మయం యత్నః కృతో మయా."

క్రీ. పూ. 200-300 నడుమ నున్న యీ మహనీయుఁడు శ్లోకవార్తిక, తంత్రవార్తిక, టుప్టీక లన మూఁడు తెఱఁగుల మహాగ్రంథములు రచియించునాఁటికి నలందలో బౌద్ధమతవిద్యాపీఠము వర్ధమాన దశలో నున్నది. బౌద్ధాచార్యుల ప్రచారము హెచ్చుగా నున్నది.

వారి మాటలతోనే వారి మతాన్ని ఖండించడం

తన్మత గ్రంథకర్తలగు ధర్మకీర్తి మొదలగువారి నిందఁ జెఱుఁగుదు. అందుచే బౌద్ధమతరహస్యము లన్నియు సంగ్రహించి వారిమాటలతో వారిమతమును ఖండించినట్లుగా శ్లోకవార్తికములో నెన్నో సందర్భములు కనవచ్చును. ఇందులి విశేష విషయములన్నియు నారచియించిన సంస్కృత వాఙ్మయచరిత్ర ద్వితీయ సంపుటమున విశదీకరింపఁబడినవి. ఈ విషయము నిట్లు సంగ్రహముగా తెల్పుచు నిపుడు చెప్పవలసిన మాట యొకటియే.

ఆంధ్ర మహాపురుషుఁడైన కుమారిలభట్టు నాఁటి నాస్తికమతములను రూపుమాపి వేదమంతటను హిందూమతము మరల సర్వత్రా ముఖముగా వ్యాపింపఁజేసిన యశస్సు నార్జించినాఁడు. నేటి యాంధ్రులు కొందఱు విదేశీయాగతతాత్వామోహమున విదేశాచారము నవలంబించుచు దానికి కలంకమాపాదించుచున్నారు. ఈవిషయ మెఱిఁగి యాంధ్రసోదరులు స్వమతరక్షణము గావింపుదురుగాక. జాతికి మతమే ప్రాణము.

సూచనలు

(2-వ పేజీ తరువాయి)

అయితే దానిని విజ్ఞులు గ్రహించి దాని ప్రకారం గార్హస్థ్యాదికుల తరతమభావం నిన్న యించి పోటీపరీక్షలు వగయిరా కార్యక్రమాలలో అమలులోకి తెస్తురుగాక.

మనదేశంలో ఇప్పుడు సంగీత పోటీపరీక్షలు, బిరుదప్రదానాలు, గాయకసన్మానాలు ఈలాటి కార్యక్రమాలు కడువిరివిగా జరుగుచున్నాయి. ఇది చాలా ముదావహం. కాని అంధపరంపరాన్యాయంగాగాక వివేకయుక్తంగా అవి కొనసాగిస్తూవుంటే దేశం యథార్థమైన మహోదయాన్ని పొందుతుంది. త్రికరణశుద్ధులైన లక్షణజ్ఞులూ రసజ్ఞులూ విద్యాగురుణులు ఈలాటివిజ్ఞుల అభిప్రాయాలు సేకరిస్తూ ఆలాటి కార్యక్రమాలు నడపాలని నానిశ్చయం. అట్టి యెడల ఈక్రింది నానూచనలు గమనింపవేడుచున్నాను.

శ్రీ పల్లవి గోపాలయ్యగారి తోడి, కల్యాణితానవర్ణాలలో ఏ ఒకటైనా త్రికాలాలలో పైన్న నేను వివరించిన లక్షణయుక్తంగా గానంచేయాలి, శ్రీ ముద్దుస్వామిదీక్షితులవారికీర్తనలలో (1) అక్షయలింగ (2) శ్రీ సుబ్రహ్మణ్యాయ (3)మానస గురుగుహ (4) మీనాక్షి ఈలాటి విశంబకాలకీర్తనలలో ఏఒకటి రెండైనాను, శ్రీ త్యాగరాజకీర్తనలలో (1) పక్కలనిలబడి (2) నాజీవధార ఈలాటి వాటిలో యే ఒకటి రెండైనాను శ్రీ క్షేత్రయపదాలలో (1) అలిగితే (2)ఏమాటలాడిన ఇత్యాదిపదాలలో నేదైనా పదమూ గానం చేసి, రాగం, తానం, పల్లవులకు (1) కీరవాణి (2) గౌరీమనోహరి(3) వాగధీశ్వరి (4) ఘూలవరాళి (5) భవప్రియ (6) మధ్యమార్జిణి (7) లతాంగి(8) పావని ఇత్యాదిరాగాలలో దేనినోగ్రహించి సమగ్రంగా ప్రస్తరించి గానం చేయాలె. పల్లవి పాడుటలో వార్షిక దక్షిణమార్గాలలో (అనగా దెబ్బకు 16 లఘ్వక్షరములుగాని 32 గాని నడిపేకాలంలో) దేనియందైనా విషమగ్రహం యుక్తంగా సాగ్యమైతే త్రికాలం చూపిస్తూ గానం చేయాలె.

ఈపై సూచనలు గమనించి తగిన మధ్యవర్తులద్వారా తరగతులు నిశ్చయించి బిరుదాది సన్మానాలు జరపడం భాగ్య మని నా తాత్పర్యం. ఈపై సూచనలను తాము అనుభవపూర్వకంగా ప్రదర్శింపగల గాయకులు సుప్రసిద్ధులు మాధ్యస్థ్యం వహించవలసి ఉంటుంది; శ్రీమైగరు వరదాచార్యులుగారు, శ్రీముత్యయ్య భాగవతార్‌గారు, శ్రీరామానుజయ్యంగారుగారు, శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుగారు లోనావారు. శ్రీ నారుమంచి సుబ్బారావుగారు తాము సూచించిన పరీక్షలు త్వరలోన సెలకొల్పి ఆంధ్రాభ్యుదయానికి తోడ్పడగలరని ఆశిస్తూ విరమించువాడను. వారి అనుమతి పొందకనే వారి పేరిందు ఉదాహరించినందుకు క్షమింపవేడుచున్నాను. (సంపూర్ణం)

ఆతంకనిగ్రహ

దేనికివినియోగపడునో మీకు తెలియునా? వీర్యనష్టము, అకాలములోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, గుండెదడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి,సంతృప్తిపొందుడు 32 మాత్రల డబ్బీ ఖరీదు రు 1/4-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు, బెజవాడ. నీలం & కో, మైన్‌రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యస్. శర్మ, రాజమహేంద్రవరము.

ఉబ్బసము, క్షయ

ఒకరోజులో క్రిములను సంహరించు గ్యారంటీ మందు. "ఆస్త్రోడైన" (రిజిస్టర్డు) ఇది భర్తదాస్ నాగమోగ (దక్షపోయిన భోపాల్ గారుచూచుని (లతకింపివి)చే కనిపెట్టబడినది. బుడ్డి రు. 2-8-0. డాబులు అంగ్లములో వ్రాయుము.
W. DYE & CO.,
P. O. Wari, Dacca A. P. (Bengal)
స్టాకిస్టు:-రాజా మెడికల్ హాల్, 31, ధరంతాలా స్ట్రీటు, బెంగుళూరు కంటోన్మెంటు.

THE PEOPLES INS. CO., Ltd.,
Madras Branch:—30. Moore St., G. T., Madras.
మద్రాసు బ్రాంచి: 30, మూర్ స్ట్రీట్, జి. టి., మదరాసు.
మా తాలూకు రోజుకు ఒకఅణా పాలిసీలను అమ్మి మీరు సులభంగా డబ్బు సంపాదింపవచ్చును. ఇంతవరకు 30,000 పాలిసీలకు పైగా అమ్ముడుపోయినవి. బాగా పనిచేయువారికి జీతం, కమీషన్ రెండూ యివ్వబడును. వివరములకు నేడే మేనేజరుపేర వ్రాసి తెలిసికొనుడు.

సైనింగ్ స్టార్ డైమెండ్సు (రిజిస్టర్డు)

ఫ్యాన్సీ సగలకు ప్రత్యేకముగా చేయబడినవి.

ధరలు

స్టోనుల ఒక్కొటికి	½, ¾	100 స్టోనులకు	రు.	30 0 0
సైజు	2½, 3	,,	,,	25 0 0
	4, 5	,,	,,	23 0 0
	6, 7	,,	,,	20 0 0
	8, 9, 10	,,	,,	17 0 0
	11 to 20	,,	,,	14 0 0

కే. అళగియ మనవాళన్ చెట్టి అండ్ కో.,
జూయలర్సు, తిరుచునాపల్లి ఎస్. ఐ.

మారబ్బరు వస్తువులు

రబ్బరుగుడ్డ
వేడినీళ్ల సంచులు
మంచుగడ్డ సంచులు...
గాలితడగలు
గాలిచుట్టలు, కూపనులు
సర్జికల్ తొడుగులు
వగైరా.

మంచుగడ్డ సంచి. వేడినీళ్ల సంచి.

మా డక్ బాక్
వాటర్ ప్రూఫ్‌ల మాదిరి
నాణ్యాదనములో సాటిలేనివి.

బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు (1940) లి॥
ఫ్యాక్టరీ & హెడ్ఆఫీసు:-పనిహాటి, 24 పరగణాలు, (బెంగాల్)
కలకత్తా :: నాగపూర్ :: బొంబాయి.

ఈస్టర్న్ రెమిడీస్ (బెంగాల్)

EASTERN REMEDIES CALCUTTA-MADRAS

అన్నిరకముల శుద్ధమైన ఆయుర్వేదౌషధములు మావద్ద దొరకును. మీర్థు మద్రాసు ఆఫీసులో మా ఫిజిషియన్ డాక్టర్ ఏ. సర్కార్, ఆయుర్వేదాచార్య (బెనారెస్) గారితో స్వయముగా గాని ఉత్తరము ద్వారా గాని ఎంతకాలమునుండి యున్న యేవిధమైన, క్లిష్టమగు జబ్బుకైనను, సంప్రదించి వ్యాధిస్వభావమును, చికిత్సను, సలహాను తెలిసికొనవచ్చును.
మద్రాసు సెంటరు: 17-సి, బ్రాడ్వే.
ఆంధ్రజిల్లాలకు సోల్ ఏజంటు:-సి. కృష్ణమూర్తిగారు, బెజవాడ.
కలకత్తా ఆఫీసు :-143-బి. కే. మెయిత్రారోడ్, బార్నగోర్.

వాటిని సక్రమంగా ఉపయోగించు కొనుటవల్ల, యుద్ధకృషికి తోడ్పడినవారయ్యెదరు
MICHELIN TYRE (INDIA) LTD.
Distributors for South India :—
Messrs : PARRY & Co, Ltd. MADRAS

మదనకామేశ్వర లేహ్యం

మేహము, నిశ్శక్తత, నిస్త్రత్వ, శుక్లస్రవము, అతిమూత్రమును హరించి మక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బీ రు. 2/- వి. పి. 10/- అ. క్యాటలాగు ఉచితము.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
శ్రీయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)
మదరాసు ప్రాంతము—7, వీనుమొలిపిక్, బ్రిడ్జిరోడ్.
పెట్టె టా॥కు ఎదురుగ.

అన్నిదగ్గులు
ఉబ్బసమునకు
అయాసమునకు
కాస్మిన్
దివ్యమైనది

గిరిజా కంపెనీ,
రాజమండ్రి.

బహుమానము రు. 1,000.

మెనో రైస్ ఏడ్సు అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో రక్తపరచును. వెల రూ. 5-8-0 మెన్సో రైస్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుట కిగంది వెల రు. 12-4-0 గ్యారంటీ: సాంబ: 2 నం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE, 3-2-91)

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 1/12/- నవగ్రహ వశీకరణయంత్రము రు. 3-8-0 లు. పండిత సేమాని పోమేశం శర్మ, కాకినాడ.

సిద్ధ మకరధ్వజ మాత్రలు:—బలహీనత, క్షీణ మొ॥ వానికి 40 మా॥ రు. 15-0-0
వసంతకుసుమాకరం మాత్రలు:—మధుమేహము, అతిమూత్రము మొ॥ వానికి 60 మా॥ రు. 15-0-0
ఆనందసుధ:—నపుంసకత్వాదులకు 8 బా॥ రు. 3/-
పూర్ణచంద్రోదయం మాత్రలు:—బలహీనతకు, వీర్యవృద్ధికి 40 మా॥ రు. 10-0-0
స్త్రీసుధ:—స్త్రీ నపుంసకత్వాదులకు 60 మా॥ రు. 4
ఆరోగ్యసుధ:—సమస్త మేహవ్యాధులకు 60 మా॥ రు. 4
మావద్ద యింకను 250 రకముల మందులును మా గ్రంథములును ఎల్లప్పుడును సిద్ధముగావుండును.
Dr. శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి, (ఎం. ఎస్. ఎం. రైల్వే.

లక్ష్మీ బ్రాండు
(లక్షా)
ధూమ ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమర్ చంద్ శోబావత్, P. T. Madras

సరములపటుత్వమునకు మహాతాకం పేసీనా!
భాస్వర తైలము
(పైపూతకు)
శరీరములో ఏభాగమునందున్న నొప్పులైనను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన తీక్ష్ణింపచేసి సరములకు పటుత్వము చేకూర్చును.
K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
250, China Bazar, MADRAS

బహిష్ఠు నిలిచి పోయిన డాక్టరు భార్గవ "త్రిబాట్" మాత్రలతో తప్పక బహిష్ఠు సక్రమముగా అగును నిరపాయకరమైనది. సీసా ఖరీదు రు 5-8-0 వైద్యసలహాకు వ్రాయుము
B. C. SERVICE 42 (A. P.) Church gate Street, Fort, Bombay (T. No. 21343)



ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA
ARSENO-TYPHOID
Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
6, CHOWRINGHEE ROAD, CALCUTTA.

"ఏం కావాలండి?"

"పెరుగు."

"కొంచెం అన్నం పెట్టనా?"

"అన్నం వద్దు, గిన్నం వద్దు. ఇప్పటికే ఎక్కువయింది." పైట చీకటిలో నిలబడి ఈమాటలన్నీ విన్నాడు కేశవరావు. ప్రొద్దుటినుంచీ తన కసలే తిండిలేక యేడుస్తూంటే వాళ్లు కక్కుపై అపహాస్యిస్తున్నారు... అతని కడుపు మరి మండిపోయింది.

హోటళ్లలో కబుర్లూ నవ్వులాటలూ ఎక్కువయినాయి. అతని కాకలి మోర్చిపోయింది. చీకటితో బాటు మబ్బులు మూసుకు వస్తున్నాయి. లోపలనుంచి బఝుటపడి ఎవరి దారిని వారు తొందర తొందరగా జల్లిపోయారు. లోపలివెలుగుని చూస్తూ అతనలాగే నిలబడిపోయాడు.

నిజమే. హోటల్ యజమాని ఎన్నాళ్లరువు పెట్టగలడు?..... కానీ నెలనెలా కాస్తో కూస్తో బాకీ తీరుస్తున్నాడుగా!... ఆకలి. మనిషన్నవాడికి జాలుండాలి... అయినా, అన్న మమ్ముకునేవాడికి జాలే రుచి?... తన బ్రతు కెంత పాడయింది! తిండికి చాలనిజీతాలు...ఎందు కానాకరీ? పిచ్చితలపు లెన్నో రేగుతున్నా యతని తలలో.

బ్రతుకంతా తలపోసుకుంటూ, చీకటిలోకి మబ్బుల్లోకి చూస్తూ నిలబడ్డాడు కేశవరావు. ఇంతలో మెరు పొకటి తళుక్కుమంది. ఆకెలను తట్టుకోలేక కళ్లు మూసుకున్నాడు; ఒక్కనిముషం; మళ్లీ తెరిచే సరికి ఎదురుగా నిలబడి తనకేసే చూస్తుందామె.

కేశవరావు ఉలిక్కిపడ్డాడు. కాని వెంటనే తేరుకుని "ఎవరు నువ్వు?" అన్నాడు. వింకంగా.

"గట్టిగా అరవకు. నే నెవరైతేనేం గాని, నీకూడా ఆకలవుతూందికదూ?" అంది నెమ్మదిగా.

"నా గడప దగ్గిర కెందుకు?"

ఆతనికి జవాబు చెప్పక హోటల్ కేసి చూపించింది.

"లోపల కావలసినంత అన్నం మిగిలిపోయుంటుంది. అడిగితే లేదంటూ డయ్యరు. కూడు పూటలనుంచీ నాకు తిండి లేదు..."

"అయితే, ఇప్పు డేమంటావు?"

"నువ్వు దొంగతనం చెయ్యగలవా?"

"దొంగతనమా!" అతను నెల్లపోయాడు. ఆమెవంక పరకాయించి చూశాడు. ఇరవయ్యేళ్లు పడుచు. చిక్కిపోయినా, మొగంలో చక్కదనం తరగలేదు. చెదిరి పడుతూన్న ముంగురుల్లోనుంచి సోగలైన కళ్లు చురుగ్గా మెరిసిపోతున్నాయి. చిరిగిన ముతకోటైనా, అందుగానే నప్పింది దామెకు. అతనెలా చూస్తూ నుండిపోయాడు.

"నెల్లంకొట్టిన రాయిలాగ మాట్లాడవేం? నే నడిగింది వినిపించలేదా?" అంది కొంచెం గట్టిగా.

"వినిపించింది... నే నెప్పుడూ దొంగతనం చెయ్యలేదు" అన్నాడు, జవక్కిజరుగుతూ. "నువ్వో?"

"అప్పుడప్పుడు చేస్తూంటాను. ఇంకొక దారి లేకపోతే పొట్టకోసం ఏపనిచేనా తయారవాలి."

"అది చాలా తప్పుకాదా?"

"తిండిలేక మాడడం మరీతప్పు. ఆకలేవాదించక నేను చెప్పేది విను. ఈగోడ అంతే యెత్తుగా లేదు, చూశావు. దాటగలవా?" అని అడిగింది.

"నాచేతకాదు."

"చేతకాదు; అన్నంమాత్రం కావాలి... పోనీలే. నేను దాటతాను. నీబుజాలమీద నిలబడితే నా కందుతుంది, గోడ. రా..."

"నేను రాను. నిన్నీ దొంగతనం చెయ్యనియ్యను. అమ్మాయి! ఎవ రనుకున్నావో గాని, నేను..."

"పిరికిపందవు. ఆకలితో చస్తూ అన్నం తెచ్చుకోలేని దద్దమ్మవు. ఏదీ చేతకాదు. దొంగతనం చెయ్యలేవు సరిగదా, కాస్త సాయానికేనా రావు; ఇంకెందుకు పనికి వస్తావయ్యా? నీలాంటి మగవాళ్లుండబట్టే ఈగరువు. లేకపోతే బంగారంపండే గెడ్డలో పందలూ పేలూ తిండిలేక చావడమేమిటి?..."

ఆమెమాటలకి కేశవరావు విస్తుపోయాడు. ఏమనాలో ఏమి చేయాలో తోచలేదు. ఆమె చెప్పేది నిజమేమో! "చాలా ఆకలవుతూంది. చెయ్యంపట్టినవాడిలాగ చూడక, త్వరగా రా. గోడ నానకుని నిలబడు; అంతే. నేనన్నం తెచ్చిపెడతాను" అంటూ అతన్ని ముందుకు నెట్టింది. అతనిలో నిరోధకశక్తి నశించింది. కీలుబొమ్మలాగ ఆమె చెప్పినట్లల్లా చేశాడు. ఆమె నెమ్మదిగా తన భుజాలమీదినుంచి గోడపై కెగబ్రాకి "ఇప్పుడే వస్తానుండు"మని లోపలికి దూకింది. ఆ చప్పుడికి కతని గుండెలో దిబ్బమండింది.

అయిదునిముషా లలాగ నిలబడ్డాడు. చిన్నతుంపర పడుతూంది. పది నిముషాలయింది, వానజల్లు మొదలుపెట్టింది. అక్కడనుంచి వెళ్లిపోదామా అనుకున్నాడు; కాని కాళ్లాడలేదు. చీకటి; గాలివాన; ఉరుములూ మెరపులూ—అతనికేమీ తోచలేదు. ఇంతలో గోడమీద అలికిడయింది; ఉలికిపడి పైకి చూశాడు.

"చేతు లెత్తు, అందిస్తాను" అన్నమాటలు వినిపించాయి. ఒక్కొక్కగిన్నే యిస్తూంటే, అందుకుని క్రింద పెట్టా డతను—ఏమి చేస్తున్నదీ తెలియకుండా. ఆమె కిందికి దూకి, లేచి, ఒళ్లు దులుపుకుంటూ "లోపల చీకటి. గిన్నెల్లో ఏమున్నాయో గాని, చేతి కందినవి తెచ్చాను. మన కిపూట కిపే ప్రొద్దు" అంది.

"పోనీలే...వానకురుస్తూందిగదా, ఎక్కడ తినడం?" అన్నా డతను తొందరతో.

"ఆ పొగడచెట్టుకింద ఎక్కువగా కురవదు. రా" అంటూ బయలుదేరింది, రెండు గిన్నెలు పుచ్చుకుని. అతను ఆమెకూడానే నడిపాడు. చీకటిలో చెట్టుకింద కూర్చుని అయిద్దరూ భోజనం ప్రారంభించారు. ఆమె ముద్దలుకలిపి అతనికి పెడుతూ తాను తినేది.

"కూరలో కారం మెక్కువయింది" అన్నాడతను.

"సాంబారు బాగుంది. తిను" అంటూ కలిపిపెట్టింది.

"అన్నం చిమిడిపోయింది కాదూ?"

"త్వరగా అరుగుతుంది...పెరుగుకోసం చతికాకుగాని, కనిపించలేదు...దొంగతనం తప్పే. నాకు తెలుసు. కాని అవసరాన్ని బట్టి పెద్దపెద్దలే ఇంతకన్నా తప్పుపనులు చేస్తున్నారు... మనం చేసినంతకా కొప్పు తప్పా? కడుపుకోసం, కొంచెం దెప్పుకెగబ్రాకి "ఇప్పుడే వస్తానుండు"మని లోపలికి దూకింది. ఆ చప్పుడికి కతని గుండెలో దిబ్బమండింది.

"నీకు పెళ్లయిందా?" అంది కొంచెంసేపయాక.

"లేదు. నీకో?"

"అయిందిగాని, అతగాడు నాదగ్గిర లేడు."

"ఏమయాడు? మిలిటరీలో చేరాడా?"

"కాదు; ఎవరో డబ్బున్నామిడ లేదనిసుకుపోయింది. మూడేళ్లనుంచీ జాడలేదు."

"అయ్యో! ఎలా గడుస్తూంది నీకు?"

"ఎలా గేమిటి? నీలాగ చేతకానిదాన్నా నుకున్నావా?... ఏమి టలా పొడిపిపోతున్నావు? అయ్యో! తడసి ముద్దయావు... తుడుస్తా నుండు." అని తనపైటకొంగు నీళ్లు పిండిని, అతనితల తుడిచింది—అతను వద్దంటూన్నా వినిపించుకోలేదు.

"నీ కేమేనా ఉద్యోగమా?"

"చిన్నవౌకరీ. మిల్లులో నుసూస్తా పని."

"మిల్లులోనా? మేస్త్రీ నెరుసుదువా?"

"ఎరుసుదును. ఏం?"

"చాలా చెడ్డవాడు. నామీద వలపంతా నిజ మనుకున్నాను. కాని దాచుకున్న రూపాయో అర్థో లాక్కుని, తెగతాగి చావకొట్టి పోతాడు. ఏం చెయ్యను చెప్పు..."

ఏమి చెప్పాలో తోచలే దతనికి. నీరు కారుతూన్న పంచీ చొక్కా పిండుకుని ప్రక్కకి జరిగాడు.

"భోగా చలి వేస్తూంది కాదూ?"

అవు నన్నా డతను పరధ్యానంగా.

"అయితే నాదగ్గర, నన్నానుకుని కూర్చో. వెచ్చగా ఉంటుంది. ఫరవా లేదు లే... ఎంతెబ్బరివాడవు! తప్పా? నీ కన్నా తప్పలే. ఆకలితో చస్తూంటే తింటి తెచ్చుకోవడం తప్పు. చలి చేస్తూంటే..."

కేశవరావు నెమ్మదిగా లేచాడు.

"లేచావేం? అక్కడ కురుస్తూందా? వాన తగ్గినట్టుందే!"

"అవును. తగ్గింది. ఇంటికి పోతాను."

"ఇంటికా! నీ కిల్లుందా?"

"ఉంది. చిన్నగది అద్దెకు తీసుకున్నాను..."

"చెప్పవేం? నా కివూరు కొత్తలే. నాకులాగే నీకూ ఇక్కడ తలదాచుకుందుకి చోటులేదనుకున్నాను. చిన్నదైతేనేం గ్రామం, గదంటూ ఒకటుంది గదా! పద, పోదాం. ఈవానలో తడవడానికి మనకర్మమేమిటి కాలింది? రా" అంది, ఉత్సాహంగా.

"చూడమ్మాయి! నువ్వు మంచిదానవు. ఆకలివేళ అన్నంతెచ్చిపెట్టావు. నీమేలు మరిచిపోలేను. కాని, ఈరాత్రి నువ్వు నాతో రానూడదు. తెలిసిందా? నే నింక జల్లిపోతాను"అన్నాడు—కంగారుగా.

ఆమె తెల్లపోయింది. "నీతో రానూడదూ! ఎందుకు?" అంది జంకుతూ.

"పరాయి పడుచువు; ఒంటరిగా రాత్రి నాగదిలోఉంటే నలుసురూ ఏమంటారు? తప్పుకాదూ?"

"తెల్లవాళ్లూ వావలో తడుస్తూ ఇక్కడ కూచోనా?"

"ఇక్కడే కూర్చోమనడం లేదు. ఏ అరుగుమీదికేనా వెళ్లి పడుకో. పన్నెండు కొట్టా రప్పుడే..."

"అయితే, నీగదిలో నాకు చోటు లే దన్నమాట!"

"ఆ మలుపు తిరిగితే పెట్టిగారిమేడ. పెద్దపెద్ద అరుసు లున్నాయి. జల్లుకూడా తగ్గింది. త్వరగా వెళ్లు..." అంటూ రెండడుగులు ముందుకి వేశాడు. ఆదికొట్టింది ఈదర. అతనాగి వెనక్కి చూశాడు. ఆమె అలాగే నిలబడింది...అక్కడనుంచి వెళ్లిపోయాడు, కేశవరావు. అతను వెళ్లినదారినే చూస్తూ, అడుగుల చప్పుడుకూడా తగ్గిపోయాక ఒక్కసారి నిట్టూర్చి పెట్టిగారి మేడవైపు పోయిం దామె.

ఆమెను చూసి చీకటిమాత్రం జాలిగా చూశారింది.

[కథ]

పిరికివాడు

శ్రీ వింజమూరి శివరామారావు

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

అక్టోబరు 22 మొదలు 23 వరకు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాపుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

గ్రహస్థితి

రవి, కుజ, బుధులు (తులు), గురువు (సింహం), శుక్రుడు (వృశ్చికం), శని (మకరం), చంద్రుడు (వృశ్చిక ధనుర్మకర కుంభాల్లో). 24 నుండి శనివక్రం, 28 శని చంద్ర, 28 గురుచంద్ర (అభిముఖం).

ధరలు

పట్టు, వస్త్రి, జారిల్లా, నూలు, వస్త్రాలు

ప్రతి స్పెక్యులేషన్ ధరలూ 26 వరకూ ప్రోత్సాహకరం కావు. 27,28 గమనించి యుండండి. నూలూ, వస్త్రాలూ యథాతథంగా ఉంటవి.

వెండి – బంగారాలు

22, 23, 24 ల్లో చలామణి అస్థిమితం 24 కొనండి, లాభిస్తుంది.

వాటాలు

చలామణి 23, 24 తగ్గి మరల స్వల్ప ప్రోత్సాహం కలుగుతుంది.

ధాన్యములు – ఆహారవస్తువులు

పొట్టుధాన్యాలల్లో మార్పులుండవు. క్రమేణా పప్పుదినుసులు దొరకడం కష్టం. నూనెలూ, పెరుశనగలూ, అవిశలూ క్రమేణా కొంత ప్రోత్సాహకరం. మసాలాదినుసులకు నిలకడ.

ముహూర్తములు

26 గురువారం రాత్రి 4 గంటలకు (27 ఉదయం). శతభిషం, సింహలగ్నమునకు వివాహ, గృహప్రవేశాదులకు సంగీతం. కుంభం.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో సప్తమంలో గ్రహబలం మనోదౌర్బల్యానికి కారణం కావచ్చు. కొరగాని తలంపులు కలుగుతవి. వ్యాపారాదుల్లో ఇరుసులసలతో తప్పుమార్గానికి లాగవచ్చు. ఉద్యోగ, నౌకరీలూ, సామూహిక కార్యాలూ యథాతథంగానే యుంటవి. ప్రయాణం, పరిష్కారాలూ, నూతనయత్నం, వ్రాతలూ 25 నుండి మంచిఫలితం ఇవ్వగలవు. ముఖ్యకార్యక్రమంకూడా 24 వరకు సరిగా నడవదు. 23, 23 తగాదాలు. 26 శుభవార్త.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 2 పాదాలు)

అరవయింటిలో (ఉపచయంలో) కుజ రవులు యోగకారకులని శాస్త్రం సూచిస్తుంది. ఆత్మనీచుడుండటంవల్ల కుజుడూ నీచస్థితివల్ల రవి ప్రస్తుతం మీకు లాభించరు. అనుకూలురు బుగకక్రులే!

ఈవారంలో మీరు మీకోరికలను ఎంత తగ్గించుకుంటే అంత మంచిది. కార్యక్రమానికి అంతరాయాలు అనేకం. ప్రయాణం, కోర్టు వ్యవహారాలూ, ముఖ్యమైనవ్రాతలూ, రాప్పవారిని చూడడం 26 వరకు ఆలస్యం కోండి. ఆరోగ్యరంగానికి, అయినవారితో మనస్పర్థలకూ తీరండి. వారాంతంలో శుభవార్త. మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 22, 23, 24 మధ్యాహ్నం వరకూమాత్రమే మీకు గ్రహబలం అనుకూలంగా ఉంది. శుభప్రస్తావనలూ, వ్రాతలూ, ప్రయాణం పైకేదీల్లో కూడా అనుకూల ఫలితం ఇవ్వగలవు. వారాంతంలో అయిన వారితో, వ్యాపారాదుల్లో, అభిప్రాయభేదాలు కలుగుతవి. అనుకున్నవి అనుకున్నట్లు జరిగేసూచనలు లేవు. జాగ్రత్త అవసరం. ఆధ్యాత్మికచర్చా, పెద్దలసాంగత్యం మనశ్శాంతిని కలిగించగలవు.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో 27 నుండి శనివక్రం మీపరిస్థితుల్లో కొంత అనుకూలతను సూచిస్తుంది. కాని ధైర్యసాహసాల అవసరంలో ప్రదర్శించలేకపోతారు. ద్వితీయంలో గురువు 26 వరకు ఆర్థికంగా సద్దుబాట్లు చేస్తాడు. ముఖ్యకార్యక్రమం, పరిష్కారాలూ, ప్రయాణం, నూతనయత్నం 26 లోపుగానే ముగించుకోండి. శుభప్రస్తావనలూ, శుభకార్యాదుల్లో ప్రవేశం కలుగుసూచనలున్నవి.

సింహం (మఘ. పుబ్బ. ఉత్తర 1 పాదం),

లగ్నచక్రంలో గురుసంక్రమణ యత్నకార్యాల్లో కొంత కాలయాపన కలిగిస్తాడు. కాని క్రూరబలం అనుకూలంగా ఉండడం వల్ల చివరకు ఫలితం అందుతుంది.

ఈవారంలో 24 మధ్యాహ్నంవరకూ ముఖ్యకార్యక్రమంలో అడుగడుగుకూ అంతరాయాలు కలుగుతవి. 25 నుండి అన్నిరంగాల్లోకూడా సద్దుబాటు కలుగుతుంది. 25, 26 ల్లో కార్యవ్యవహారాలూ, పరిష్కారాలూ, వ్రాతలూ లాభకరం. వారాంతంలో ప్రయాణం, శుభప్రస్తావనలూ అనుకూలిస్తవి.

కన్య (ఉత్తర. 2, 3, 4 పాదాలు. హస్త. చిత్త 1, 2 పాదాలు)

ఆర్థికక్షేత్రంలో వ్యయాధిపతి చేరినా, నీచత్వంవల్లా, బుధుడు తృతీయంలో, కుజ శుక్రుల పరివర్తనవల్లా ప్రథమంలో ఎనుదినుడు ఏకొంతయుండినా పరిస్థితులను క్రమేణా సద్దుకోవడానికి వీలు కలిగిస్తాగు.

ఈవారంలో ఉద్యోగనౌకరీల్లో నెస్సుకోదగిన మార్పు లేమీయుండవు. వ్యాపారాదుల్లో, పరిష్కారా 25 వరకూ జాగ్రత్త అవసరం. ప్రయాణం నిలుస్తుంది. నూతనయత్నం, వ్రాతలూ వారాంతంలో మంచి ఫలితం ఇవ్వగలవు.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి. విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ముఖ్య కార్యక్రమంలో చాలాభాగం 24 మధ్యాహ్నం లోపుగా ముగించడం అవసరం. 25, 26ల్లో ప్రయాణంవల్లా, అనారోగ్యంవల్లా, భోజనశయనాదుల్లో కొంత అవరోధం కలుగుతవి. వారాంతంలో సమాజసంఘాల్లో అభిప్రాయభేదాలు కలుగుతవి. సౌందర్యోపాసనలేక కళారాధన కలుగుతుంది. ఆధ్యాత్మిక ఆముష్మిక చింతనలకు ఆటంకాలు కలుగుతవి. 22, 23 శుభవార్త, ప్రయత్నలాభం.

వృశ్చికం (విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ప్రస్తుతం ఉపచయాధిపతులందరూ అష్టమవ్యయాల్లో చేరారు. అన్నిరంగాల్లో కూడా మార్గం అగమ్యంగానే యుంటుంది. కేంద్రాల్లో శుభబలంకూడా ఐశ్వర్యంగా లాభించే సూచన లేమీ లేవు. ఆర్థికంగా కూడా అప్పటికప్పటికీ సద్దుబాట్లు కలుగుతవి. మనస్తిమితం అరుదు. ప్రయాణపరిష్కారాలూ, వ్రాతలూ త్వరపడి 25,26 ల్లో ముగించుకోవడం అవసరం. మొత్తం మీద క్రమే అధికం అనవచ్చు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో 25,23 ల్లో తప్ప ముఖ్యకార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. వృత్తివ్యాపారఉద్యమాల్లో లక్ష్యం సరిగా ఉండదు. ప్రయాణపరిష్కారాలూ, వ్రాతలూ రాప్పవారిసందర్శనం 27,28 ల్లో మంచిఫలితం ఇవ్వగలవు. అన్నిపరిస్థితుల్లో కూడా చక్కగా విమర్శించండి. అభిప్రాయాన్ని వెలిబుచ్చడం మంచిది కాదు. కుటుంబంలో విలాసవిహారాలకు భంగ హెచ్చుతుంది.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2, పాదాలు.)

ఈవారంలో 25,26 ల్లో తప్ప ముఖ్యకార్యక్రమం వృత్తి ఉద్యమాల్లో సరిగా నడవదు. ఉద్యోగనౌకరీలు యథాతథంగా ఉంటవి. ప్రయాణం సాగదు. తలపెట్టిన కార్యాలు కొంతే జరుగుతవి. కోర్టువ్యవహారాలూ, నూతనయత్నం 26 తర్వాత అనుకూలం కావు. పైవారానికి మార్చుకోవడం మంచిది. 23,24 ప్రయత్నభంగం, 26 శుభవార్త.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం. పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు.)

ఈవారంలో 27 నుండి ఆర్థికక్షేత్రానికి, ఆ అధిపతికి శనివక్రం తప్పదు. ప్రయాణాలను కార్యక్రమంలో ఉంచటం అవసరం 25,26 ల్లో తప్ప కార్యక్రమం, పరిష్కారాలూ, వ్రాతలూ నిర్విఘ్నంగా, ఫలవంతంగా ఉంటవి. తలపనితలంపుగా సహాయం అవసరానికి అందుతుంది. దూరాన్నుంచి ప్రోత్సాహకరమైన ఉత్తరాలు రాగలవు 27,28 శుభవార్త.

మీనం (పూర్వభాద్ర, 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

అష్టమంలో క్రూరబలం ఉన్నా గురువునకు తృతీయంలో అవస్థల్ల ప్రయత్నభంగం కలుగదు. 27 నుండి లగ్నానికి, లగ్నాధిపతికి శని (వక్రంల్ల) వీక్షణం తప్పడంవల్ల పరిస్థితుల్లో ప్రోత్సాహసూచనలు అనుపడుతవి. ప్రయాణం, ముఖ్యకార్యక్రమం, వ్రాతలూ, ముఖ్యులను చూడడం 27 లోపుగా ముగించండి. 25,26 శుభవార్త, ప్రయత్నలాభం.

నటీమణులవలె మీజతకు సౌందర్యమును కాపాడుకొనుడు!

నీనా

నీనా తన చర్మమును లావణ్యంగాను, అందంగాను, లక్స్ టాయిలెట్ సబ్బును ఎల్లప్పుడు వాడటంవల్ల వుంచుకోగలుగుతుంది. "నా చర్మాన్ని మృదువుగాను, నిర్మలంగాను వుంచుకోడానికి లక్స్ టాయిలెట్ సబ్బుయొక్క స్వచ్ఛమైన నురుగుపై ఆధార పడియుండుట నేర్చుకొంటి" నని ఆమె చెప్పుచున్నది.

లక్సు టాయిలెట్ సబ్బు

LTS. 121-111-40 TL LEVER BROTHERS (INDIA) LIMITED

హెచ్చరిక! హెచ్చరిక!!

ఇందువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిచోట్లనుండును మా ఏజంట్లద్వారా అమ్ముబడుచున్నవి. తప్రకారము "జండు" ఔషధములు అమ్ముబడుట కోర్వలేక, కొందరు యితరమందులను, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు. అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకేటిపైనను, బుడ్డిపైనను పైన కనుబరచిన "ధన్వంతరి' మార్కు" ముద్రను, యుండుట చూచిన ఎంతిమాత్రము మోసముకుండదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిచోట్లనుండును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్క్సు

మద్రాసు ఏజంట్లు: దామోదర్ & కంపెనీ, 118, నెలి మ్యుంగాయాన్ వీధి, పి. టి.

TONSO - CURE (Regd.)
(ఆపరేషన్ అవసరములేదు.)

గళగ్రంథులు అనువ్యాధి యీకాలములో తరుచుగా పుట్టుచున్నది. దీనికి అనవసరముగా ఆపరేషన్ చేయించి దేహారోగ్యమును చెడగొట్టుచున్నారు. టాన్సిల్స్ అనునవి మనశరీరములోనుండు రక్తమునందుగల అపరిశుద్ధ పదార్థమును శుభ్రపరచుటకున్నూ, బయటనుండి చెడుపదార్థములు లోనికి చొరకుండ చేయుటకును ఏర్పడిన అత్యావశ్యకమైన గ్రంథులు. ఆగ్రంథులు మనశరీరములోనుండు అనారోగ్యమువలన వృద్ధిచెందును. వానిని కోసివేయక ఎట్టికారణములచే నవి వృద్ధిచెందినవో అట్టివ్యాధికి ఔషధము వాడిన వృద్ధిచెందిన టాన్సిల్సుతగ్గి, వాని వలన కలిగిన యితరవ్యాధులనుకూడ నిస్సంశయముగా మాన్పి పుష్టినిచ్చును. వేనకు వేలుకుదిర్చి యోగ్యతాపత్రికలు పొందియున్నాము. అనేకమంది డాక్టర్లచే వాడబడుచున్నది.

వివరములకు నేడే వ్రాయుడు. వాడువిధానము సీసాపై నుండును.

శ్రీ చెన్న కేశవ ఆయుర్వేదఫార్మశీ, రాబర్టుసన్ పేట, మచిలీపట్నం.
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు దొరుకుచోట.

ఆత్రేయాశ్రమ గ్రంథమాల, అనంతపురము.
డాక్టరు చిలుకూరి నారాయణరావుగారి అమూల్య గ్రంథములు.
సొమ్ము ముందుగావంపితే పోస్టేజి లేదు.

సురాసు పరీవు	.... రు 4	Songs of Tyagaraja with Originals in English script and prose-poetical translation in Highly appreciated throughout India and abroad. Rs. 2.	నాటకములు
అశోకుని ధర్మశాసనములు	.... రు 2		అశ్వత్థామ (సంస్కృతము) .... అ 8
సంస్కృత లోకోక్తులు	.... రు 1		అంబ (మొదటిభాగము) .... అ 8
ఉపనిషత్తులు	.... అ 6		అశ్వత్థామ .... అ 6
ఉమార్ ఖయాం: రుబాయతు	.... అ 8		అచ్చి (రాప వలపు) .... అ 6
ముసలమ్మ (ఒక వీర కాపుపడుచు)	.... అ 1		పెండ్లి (హాస్యము) .... అ 4
			నాటక నాటకము .... అ 4
			నందుడు (మాలభక్తుడు) .... అ 4

బ్రిటానియా డైమండ్ కంపెనీ
రంగూన్ రకములు తయారీదారు. తిరుచినాపల్లి. ప్రస్తుతం నిల్వలు
బోనువర్తులకు 100 వజ్రములకు అ॥ 4 నుండి రూ 2-0-0 వరకు ఉదారంగా రకిషకాయివ్వగలము.

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్ ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	రంగూన్ ఎడుపు	సైజు	
3	రు.140	రు.130	123	80		
4.44	125	115	108	65		
5.6	100	90	83	55	5–6	75
7.8	90	80	73	50	7–10	65
9.10	80	70	63	45	11–20	50
11.15	70	60	53	40		
16.25	65	55	48	38	పుడుపు	
26.35	55	45	38	35	సైజు	
36.50	50	40	33	30	క్వా॥	4/8/-

శతమూలికాదిలేహ్యము &
లోహ భస్మసింధూరము
సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భుజంగరావైద్యశాల,
శాఖ: కాకినాడ, తూర్పుగోదావరి

నెరసిన వెండ్రుకలు

రంగులు వాడి విసిగి, మా వాసననూనె వాడి నెరసిన మీ వెండ్రుకలను 60 ఏండ్ల వరకు నల్లపడుట్లు సిద్ధానుకు. మీకంటి చూపుగూడ బాగుపడును. తలనొప్పి నయమగును. తల కొంచెం గా నస్తే రు 2-8, యింకా కొంచెం యెక్కువగా నెరిస్తే రు 3-3, తీంతా నెరిస్తే రు 5 లు బుడ్డి కొనుడు. మా నూనె పనిచేయకపోతే ఖరీదు రెండింతలు డబ్బు వాపసుచేస్తాం.

Vaidyara AKHIL KISHORE RAM,
No. 34, P. O. Karisarai (Gaya).

విజయసిద్ధియందు నమ్మకం జర్మనులకంతరించింది

మాస్కో సంభాషణలు సుముఖంగ లేవా?

క్రింద ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ ఫీల్డ్‌మార్షల్‌గా వున్న లార్డు క్రింగ్ ఇటీవల అన్నాడు: "జర్మన్ లక్ష్యం పద్ధతి అనన్యసామాన్యమైనది. కాని, దాని కొక్క లేలోటు. జర్మనీకి జయము టూ ఉండాలి. జర్మనుపరాజయం అనేది కలిగితే జర్మనుసేనలో పరిమ్మెళతలు జరుగుతు ది." ఈ మాటలలో చాలా నిజమున్నది. జూలై 20 వ తేదీని జర్మను సైన్యోద్యోగులు హిట్లర్ని చంపడానికి చేసిన ప్రయత్నమునకు, ఒకదానివెంబడి ఒకటి గోచ్చిన పరాజయములే కారణము. ఇప్పుడు, అన్నివైపులనుండి మిత్రసేనలు జర్మను సరిహద్దులను చేరబోవుచున్నవి. ఒకటో రెండో జర్మను పట్టణములను కూడ వశపర్చుకొన్నవి. ఇట్టి పరిస్థితులలో రెండురోజుల క్రిందట ప్రజాసైన్యం నిర్మాణమును నియమిస్తూ, హిట్లరు తన ప్రజలకు చేసిన ప్రకటన అంతిమ విజయసిద్ధియందలి నమ్మకము అరిగిందనట్లు తెలియజేయుచున్నది. "యుద్ధము మీదికి వేస్తూయు మహాగ్రహోగ్రులు నల్లజేయు దర్పోద్ధతియన్" విరోధులు "యున్నతి సైపనిచేయు"ను కలిగియుండిన హిట్లరు, మిత్రదాడులనుండి జర్మనీని రక్షించుకొనుటే పరమావధిగా తలంచుచున్నట్లు స్పష్టమగుచున్నది. అంతకుముందు మూడు నాలుగు రోజుల క్రిందట గోరింగ్ కూడ అట్లే అన్నాడు.

ప్రజాసైన్యం

16 మొదలు 60 సం॥ వరకు వయస్సు కలవారందరును "ప్రజాసైన్యము" పేర స్వదేశరక్షణకై చేరవలెనని హిట్లరు ఫర్మానా మాంజూరైనది. ఈ సైన్యమునకు ప్రధాననాయకుడుగా, గెస్టపో అధిపతియైన హిమ్మలరు నియమింపబడ్డాడు. జర్మనీకి యిని నిశ్చయముగా గడ్డుకాలములు. అన్ని దిక్కులనుండి శత్రువులు చుట్టుకొని వచ్చుచుండగా దేశములో నిరంకుశ ప్రభుత్వము ఇతోధికముగా జరుగుచును. ఈ కఠోర పరీక్ష దినములలో నాజీవర్గమువారు తమ దేశమునకు యెట్టి ముప్పు, ఉపద్రవము తెచ్చిపెట్టినారో జర్మనులు గ్రహింపగలరు. ఈ మధ్య ఇంగ్లండులో జరిగిన ఆంగ్లో-సోవియట్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుసర్గమువారు చేసిన ప్రకటనలు అంతర్జాతీయ విలేఖరిటన జర్మనులపట్ల ఉచితవైఖరిని ప్రదర్శించుటలేదు. నాజీనాయకులకే కాక జర్మనుప్రజలకు కూడా నాజీల క్రౌర్యములకు బాధ్యత గలదని వారు అభిప్రాయపడ్డారు. ఒక దేశము దేశమంతా దౌర్జన్యం చేసినదని ఖండనడం, విచక్షణారాహిత్యత. ఈ శతాబ్దములో, రెండు ప్రపంచ యుద్ధాలకున్న జర్మనీయే కారణమైవున్నా, ఇకముందు, అది కాకపోతే మరియొక దేశము కారణము కావచ్చును. కేవలం, ఆయుధములే యుద్ధకార్యములు కావు. కాబట్టి యుద్ధానంతరము, శత్రువులతో కాల్చలేకపోతే, కత్తులతో పొడుస్తారు. ప్రపంచములో శాశ్వతశాంతి కావలెనంటే సర్వదేశములలోను, ప్రజాసామాన్యానికి గల అసంతృప్తికారణములను నిర్మూలనం చేయవలెను.

ఏకప్రపంచం

వాలుకు, అయిదు పెద్దదేశములమాత్రమే ప్రపంచశాంతిని సంరక్షము చేయజాలవు. బ్రిటను, అమెరికా, రష్యాలు కలసి, పశుబలమును ఆధారముచేసుకొని, తక్కిన దేశములకు పోలీసు గారివలె వర్తించగలమని తలంచుచున్నట్లు సూచనలు పొడగట్టుచున్నవి. ఈ పెద్దరాజ్యములలో ఫ్రాన్సుకు ఉచితస్థానము నియ్యక, ఉదాసీనదృష్టితో చూస్తూన్నట్లు డిగాల్ ఈ మధ్య నే మొరపెట్టినాడు. తిరిగి సమదేశమునకు ప్రతిష్ఠా, ఔన్నత్యము పూర్వమువలెనే రావలెనని డిగాల్ కోరుచున్నాడు. ఆధునిక విజ్ఞాన ఫలితంగా యీ ప్రపంచములో పూర్వకాలములో వలె ఏ దేశానికి ఆ దేశమే తన భద్రత, తన క్షేమము, నిల్వుకోలేదని రాజకీయవేత్తలలో బుద్ధిమంతులు గ్రహించియున్నారు. కాని ఏ దేశములోనూ పరిపాలకవర్గంవారికి మాత్రం ఈ విషయము తెలిసినట్లుగా వారు నడచుకొనుటలేదు. ప్రపంచకములో ఏ ప్రాంతములో కలవరము, కాని అలజడికాని కలిగినా వాటి ఫలితములు ప్రపంచమంతా చుట్టుముట్టును. ప్రపంచశాంతి అవిభక్తమనే ప్రసిద్ధవాక్యములో, ఈ అర్థమే ఇమిడియున్నది. ఇతర దేశముల సహకారము లేకుంటే, ఏ దేశమునకును శాంతి, భద్రము కాదని ప్రతిదేశమును గ్రహించవలెను. పెద్ద రాజ్యములు, చిన్నరాజ్యములు; సామ్రాజ్యములు, బానిసరాజ్యములు; వేరువేరుగా ఉండేయెడల, ఈ ప్రస్తుతయుద్ధములాంటి లోకోపద్రవములు మలమరలకలుగుట నిస్సంశయము. ఈ మధ్య నే కీర్తిశేషుడైన అమెరికను ముఖ్యుడు వెండెల్ విల్కి "ఏక ప్రపంచము" అను పేర ప్రాచీన గ్రంథములో ప్రతిపాదింపబడిన సిద్ధాంతములు లోకనాయకులు మననము చేసకోలేదు. "మన జీవితకాలములో శాంతి" నెలకొల్పలకు మాత్రమే, యుద్ధశాంతి సమావేశమువారు ప్రయత్నించకూడదు. న్యూనిక్కు సమాధానము చెప్పకచ్చి "మన జీవితకాలములో శాంతి" స్థిరపరచితి నని చాటబల్లెగ నమ్మి ప్రస్తుతయుద్ధమునకు మీట కలుగజేసినాడు

మాస్కో సంభాషణలు

మాస్కో సమావేశములో సాలిన్ కూ కాండిక్ పోలిస్ ప్రధానమంత్రికి జరిగిన సంభాషణలు సుముఖముగా లేవని అనుమానము తట్టుచున్నది. అట్టి సమస్యలు తృప్తికరంగా పరిష్కరించుకొనుటకు రెండుదేశములవారికి విశాలదృష్టి వలదు. శాస్త్రజ్ఞానముతోపాటు సైతికజ్ఞానము ఈ ప్రపంచములో వృద్ధిపొందలేదు. దేశము యొక్క గౌరవమూ ప్రతిష్ఠకన్నా ఆ దేశములోని ప్రజలయొక్క సౌఖ్యమూ క్షేమమూ ముఖ్యమని దేశనాయకులు గ్రహించవలెను.

చిన్నదేశములలో చిన్నయైన గ్రీసు దేశముకూడ, పులిచూచి నక్కవాతపెట్టుకొన్నదన్నట్లు, గొంతెమకోరికలు కోరుచున్నది. ఆ దేశపు ప్రధానమంత్రి ఉత్తర కైప్రస, డొడెకనీసుదీవులు, దక్షిణ ఆల్బేనియా, బల్గేరియాలో కొంతభాగమును తన దేశమునకు యిచ్చివేయవలెనని నిన్నటిరోజున కోరినాడ!

ప్రపంచశాంతిసమావేశంలో ఐరిష్ విక్కతనిషయం చర్చకు తీసుకొనవలసినదని డివేలెరా చెప్పినట్లు క్రిందటివారము వ్రాసియున్నాను. ఆవార్తవల్ల ఇంగ్లండులో కలిగే సంచలనము శాంతిపరచుటకు పార్లమెంటులో ఆటి ఉపప్రధాని ఇట్లు చెప్పినాడు: "మిత్రమండలికి సహాయపడినూ యుద్ధములో పాల్గొనిన దేశాలకు మాత్రమే శాంతిసమావేశములో ప్రాతినిధ్యపు హక్కులు." ఇది ఇట్లుండగా, యుద్ధానంతరం కొచ్చు కొచ్చు ప్రపంచశాంతి స్థాపనకు ప్రయత్నము జరుగదని అనవలెను. ఆబుసేళములు తమలో ఐక్యతకోసము ప్రయత్నిస్తున్నవను వార్తలు ఆ ప్రయత్నములయెడ తిమకగల సానుభూతిని ఇస్తుంటలో మరి, నిజ దుర్దినాలు వచ్చినూ వాడు. యూరులూ ఆరుబుకు వుంటిన చేటీ ఎంతూడా పాడుకొంటి ప్రపంచశాంతి సమస్యలో యీ ప్రాంతములకు ప్రాతినిధ్య మివ్వకుండవలెను యుద్ధానంతర ప్రపంచశాంతి భద్రతా ప్రణాళికలలో, ఇండియా విషయము ఎవరూ ఎత్తుకొనుచున్నట్లు కనిపించదు ఏషియా ఖండములో శాశ్వతశాంతి సమకూడుటకు భారతదేశమునకు స్వాతంత్ర్యం, సమానరాజ్య సమాన్యలో సముచిత స్థానము, లేకూడవలెను. అమెరికను పెనేటరు గారు లో లెట్టో ఒక పత్రికలో ఇట్లు వ్రాసినారు: "ప్రజాస్వామ్యవృద్ధి కోసం చర్చలు ప్రధాని, అధికారపక్షపార్టనకొరకు సూర్యలు స్టాలిన్ కృషిచేయుచున్నారు. వీరిదేశములతో మనము సంబంధము వదులుకోవలసిన సమయము సమీపించినది..... యూరపులోని సమస్యలు తమ స్వంత వ్యవహారాలన్నీ, వాటిలో మనము ఎంతమాత్రము జోక్యము కలిగించుకోకూడదని నీ, ప్రపంచవ్యాపారములలో సహకారము వుండవలెనని ఉద్ఘోషించుచున్న రష్యనులే, మనకు చెప్పినారు. వారివలెనే బ్రిటిషువారుకూడా, తమ సామ్రాజ్యవిషయములలో మనకు సంబంధంలేదని వ్యక్తీకరించారు." జయప్రదంగా యుద్ధం సాగించడంలో నాయకత్వమునకు అగ్రస్థలయిన చర్చిలులాంటివారు యుద్ధానంతర ప్రపంచ మార్గనిర్ణయ సమావేశములలో ముఖ్యపాత్రలను ధరించుటకు వనికిరారు. యుద్ధకార్యదీక్షలో పెంపొందే గుణములు శాంతి నిర్మాణసమయంలో విషమించును. యుద్ధనుగోనేకాకుండా శాంతిలోకూడా జయాపజయములు కలవు. యుద్ధవ్యూహము వేరు, శాంతివ్యూహము వేరు. యుద్ధసైన్యనాయకులు శాంతిసైన్యనాయకులుగా మారుట సులువుకాదు. ఏ వ్యాపారమైనా సానుకూలం కావలెనంటే, రెండు తరహాల మనుష్యులు అవసరం: ఏది ఎట్లు చేయవలెనో తెలిసినవారు; ఏది చేయవలెనో తెలిసినవారున్నూ. శాంతి సమావేశంలో ఈ రెండు తరగతులవారున్నూ కలిస్తేనే, లోకంలో శాంతి సమకూర్చు ప్రయత్నం సఫలీకృతం కాగలదు

"కరకకణ పదమ జీవ
ధ్వనులు దిశల నొక్కరయ"

ప్రతిభావారి "సీతారామజనన" లోని నృత్యభంగిమ —సౌదామిని.

ప్రతిభావారి- శ్రీ సీతారామ జననం నవంబరు 3 వ వారంలో విడుదలచేయనున్నారు. ప్రొడ్యూసర్ డైరెక్టరు శ్రీ బలరామయ్యగారు చిత్రం షూటింగ్ అయిపోయిందనీ, ఫైనల్ ఎడిటింగ్‌లో వుందనీ అంటున్నారు.

ఈ వారపు చిత్రాలు

(మద్రాసులో)

క్రౌన్—"దాసి అపరంజి"
పారగన్—"లాంబావై"
బ్రాడ్వే—"జగదల ప్రతాపన్"
సినిమా సెంట్రల్, ప్రభాత్ } "మీరాదాసు"
సరస్వతి, గెయిటీ } "ప్రభావతి"
సెలెక్టు—"బాకీ - బాత్"
సాగర్—"లఖ్‌దీర్"
సిల్వర్—"శాల్మా"
స్టార్—"హమారీ - బాత్"
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—The Life & Death of Colonel Blimp
మినర్వా—Snow White and the Seven Dwarfs
రాక్సీ-Somewhere I'll Find You
న్యూగ్లోబ్-And the Angels Sing
వెస్టెండ్-The Constant Nymph

తెనాలి మునిసిపాలిటీ

శ్రీ రావి సత్యనారాయణగారి సభ్యత్వం

తెనాలి, అక్టోబరు 19: తెనాలి మునిసిపల్ చైర్మన్ శ్రీ రావి సత్యనారాయణగారు రాజమండ్రీ జైలులో డిటెన్యూగా నున్న కారణమున వారి మునిసిపల్ సభ్యత్వం రద్దుకాబడినది. తెనాలి మునిసిపల్ మీటింగులకు గాని పిటిషన్ పై సంతకాలు పెట్టుటకు గాని వారిని పిలువరాదు. సదరు కమీషనరుగారి పిటిషన్ కలెక్టరు గారికి సమర్పించుట కొరకు తమ జాబితాను జైలులో తమ కందనందున తమను పెరోలుపై విడుదల గావింపవలసినదిగా ప్రభుత్వవారికి తెలియజేసినను వారు పెరోలుపై విడుదల గావింపక లీగల్ ఎడ్వయిజరుద్వారా వ్యవహారము జరుపుకోవలసినదిగా తెలియజేసిన కారణమునను సదరు వాయిదాకు కోర్టుకు రాజాకపోయితిమనియు, అందువలన సదరు సభ్యత్వరద్దు గావించి తిరిగి విచారింపవలసినదిగా శ్రీ రావి సత్యనారాయణగారి పక్షమున పిటిషన్ జిల్లాకోర్టులో దాఖలు కాబడినది. (స్వ. వి)

తెనాలి, అక్టోబరు 19: తెనాలి తాలూకా సంగంజాగర్లమూడి వాస్తవ్యులు కొత్త కిష్టారావుచౌదరి యం. బి. బి. యస్ గారు తెనాలిలో టయిఫాయిడ్ జ్వరముచే అకాలమరణము నొందిరి.

కర్నలు బ్లింపు జీవితము

ఈ ఇంగ్లీషుచిత్రము శుక్రవారమునుంచి న్యూ ఎలిఫిన్‌స్టన్‌లో ప్రదర్శింపబడుచున్నది. ఈ కథానాయకుడు కర్నలు బ్లింపు బోయర్ యుద్ధములో సోల్జరుగా నుండి, ఈ యుద్ధములో హోంగార్డు కమాండర్ ఉద్యోగంలో ఉండి శత్రులచేతి చిక్కును, ఈతని పాత్రను రోజర్ లివెసే చక్కగా నటించాడు. కథానాయకి పాత్ర డెబోరా కెర్ నటించినది. ఈయుద్ధసంబంధమైన ఈ టెక్నికల్ చిత్రం చూతదగియున్నది.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 21:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగుల) క్రాత్తరకం పెషిన్‌పట్సు డిలివరీ 56-4-0. 57-8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1 కి తెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సుతో నహా 140-0-0 పెంకాయ నూనె 38 పౌను గల డబ్బా 1 కి 18-0-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాతేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వరకం 170-0-0

చక్కెర: కాన్పూరు 47-1-6 47-9-6 బంగారు, పెండి: సవరను 1 కి (చిల్లరధర) 46-12-0 పెట్టుబంగారు తులం 69-4-0. పీమరెండి తులము 100 కి (రెడి) 125-0-0 తులం వెండి 1 కి 1-5-0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం

అక్టోబరు 21: బొంబాయి ధరలు:

జరిలా ప్రతి నిస్సాయంత్రం నేటివుద్యాన్నం		
మార్చి	398-8-0	399-4-0
మే	407-0	407-4
వెండి హాజరు	123-13-0	123 12
,,పెటిట్మెంటులజువాదా	122-9-0	122-4
బంగారు హాజరు	67-12-0	67-10
,,పెటిట్మెంటులజువాదా	67-0-0	66-14
నవరను	46-0-0	46-12

న్యూయార్కు ప్రతిమార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 20:

న్యూయార్కు ఫర్తి: డిసెంబరు 21.78 / 21.79 జనవరి 21.71 / 21.71 మార్చి 21.75 / 21.75 మే 21.75 / 21.75 జూలై 21.48 / 21.48 అక్టోబరు 20 79 / 20.81 డిసెంబరు 20.62 / 20.63 జనవరి 20.58 / 20.58 మార్చి 20.50 / 20.56.

మిడ్లింగ్ హాజరు	22.30
డిసెంబరు (గరిష్టధర)	21.82
(కనిష్టధర)	22.78

డిసెంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21.81
నిన్న ..	21.87
నేటి ముగింపు వెల	21.78
నిన్న ..	21.84

ఆంధ్రరాష్ట్ర మోటారుట్రాన్స్‌పోర్టర్సు ప్రథమ మహాసభ

అక్టోబరు 24, 25 తేదీలలో బెజవాడలో జరుగుతుంది

అధ్యక్షులు: ఆచార్య ఎన్. జి. రంగాగారు (కేంద్రశాసనసభాసభ్యులు)

అఖిలభారత మోటారు యూనియన్సు ప్రెసిడెంటు జనాబ్ షేక్ హస్సాముద్దీన్ సాహెబుగారు కూడా వస్తారు. ఆంధ్రరాష్ట్రములో నున్న మోటారు ట్రాన్సుపోర్టర్సు అందరూ విచ్చేయగలందులకు కోరుచున్నాము. వ్యవధిలేనందున దీనినే ప్రత్యేక ఆహ్వానముగ పరిగణించగలందులకు ప్రార్థన. ఇట్లు,

ఆహ్వానసంఘము.

ప్రకటన

తాంకో టీ లిమిటెడ్,

అలెప్పి.

మా తాంకో బ్లూ టీ (ఆకు) తాంకో స్పెషల్ బ్లెండ్ మరియు తాంకో ఏ ఏ డస్టు టీలు వీలయిన ⅛ పౌ॥ ¼ పౌ॥ ½ పౌ॥ 1 పౌ॥ ప్యాకెట్లలో దక్షిణయిండియాయందు దిగువ డిస్ట్రిబ్యూటరులవద్ద దొరకును.

బొంబాయి, అహమ్మదాబాదు	ఇండో స్ట్రెయిట్సు లిమిటెడ్, 10-ఏ, బ్యూమన్ చెంబర్సు, 33-34 మెడోస్ వీధి, బొంబాయి.
హెచ్. యి. హెచ్. నైజామ్సు డొమినియనులు	పెనిన్సులర్ ప్రొడ్యూస్ కంపెనీ, ఆంధ్ర యిన్సూరెన్సు బిల్డింగు, కింగ్సువే, సికింద్రాబాదు.
ఉత్తరసర్కారులు, దత్తమండలములు, మద్రాసు సిటీ.	ఆంధ్ర యేజన్సీస్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మదరాసు.
హుబ్లి	టేజ్ టీ అండ్ కాఫీ డిపో, పో. బా. 4, హుబ్లీ.
మైసూరు సిటీ	బహదూర్ ట్రేడింగు కంపెనీ, పాతమైసూరు బ్యాంకురోడ్, మైసూరు.
సికందరాబాదు	ఎన్. జనార్ధనశెట్టి.
బెంగుళూరు	టీ అండ్ అలయిడ్ స్టోర్సు, 118 ఎస్. బ్రిగేడ్‌రోడ్.
కొచ్చిన్	హాజీహసన్ హాజీ అబ్దుల్ సతార్ సేఠ్, మట్టాంచెరి.
ఎర్నాకులం	హసాని స్టోర్సు, బ్రాడ్వే.
అలెప్పి	హాజీహసన్ హాజీ అబ్దుల్ సతార్ సేఠ్,
దిండిగల్, పళని అండ్ కొడైకెనాల్	ఏ. అవన నాడార్.
మధుర అండ్ రామనాడ్	కే. యిస్మాయిల్ భాయ్ సాహెబు, టౌన్‌హాల్‌రోడ్, మధుర.
శేలం	జే. ఎం. విశ్వనాథచెట్టి, షెవాపేట, శేలం.
తిరునల్వేలి	సి. కే. గుప్త అండ్ కో, నెం. 2, యంపోరియం బిల్డింగు, తిరునల్వేలి జంక్షన్.
త్రిచూరు	మూకెన్ దేవాసి హౌసెస్ అండ్ సన్సు.
తిరువేంద్రం	ఏ. వి. తామస్ అండ్ కో లిమిటెడ్.
నాగర్‌కోయిల్	ఏ. వి. తామస్ అండ్ కో లిమిటెడ్.
పుదుక్కోట	శ్రీ కృష్ణ కాఫీ అండ్ టీ వర్క్సు.

ప్రాతినిధ్యము లేనితావులలో డిస్ట్రిబ్యూటరులు నుండుటకు ఆఫరులు కోరబడుచున్నవి.

ప్రకటన

ఆయుర్వేదిక్ కాంపౌండ్ టించర్సు లి.

అలెప్పి.

(మేనేజింగు యేజంట్లు: ఏ. వి. తామస్ అండ్ కో (ఇండియా) లిమిటెడ్.)

అలోపతిక్ పద్ధతులలో ఆయుర్వేదిక్ కాంపౌండ్ టించర్లు తయారుచేయుటలో ప్రథములు.

ప్రజలకు, మెడికల్ ప్రాక్టీషనర్లకు, కెమిస్టులకు, డ్రగ్గిస్టులకు యిందుమూలమున సంతోషపూర్వముగా తెలియజేయునదేమన, తిరువాన్కూరుప్రభుత్వమువారి ఆయుర్వేదశాఖవారి పరిశీలనక్రింద ఆలెప్పిలో వారి ఫ్యాక్టరీయందు తయారుచేయబడుచున్న ఆయుర్వేద కాంపౌండ్ మరియు సింపుల్ టించరులు అమ్ముటకు దిగువ ఫరములు వారిడిస్ట్రిబ్యూటరులుగా నియమింపబడియున్నారు.

ఏరియా	ఫరములు
బొంబాయి, సింధు, పంజాబు రాష్ట్రములు	జనరల్ ట్రేడర్సు కార్పొరేషన్, 174, హార్నబీ బిల్డింగు, హార్నబీరోడ్, ఫోర్టు, బొంబాయి.
హెచ్. ఇ. హెచ్. నైజామ్సు డొమినియనులు	పెనిన్సులర్ ప్రొడ్యూస్ కంపెనీ, ఆంధ్ర ఇన్సూరెన్సు బిల్డింగు, కింగ్సువే, సికింద్రాబాదు.
మద్రాసు సిటీ, ఉత్తరసర్కారులు, ఉ॥ద॥ ఆర్కాటుజిల్లాలు, చెంగల్పట్టుజిల్లాలు	ఇండియన్ ట్రేడ్సు కార్పొరేషన్. 321, తంబుచెట్టి వీ., జి. టి, మదరాసు.
పాలఘాటు అండ్ కాలికట్	పి. ఎన్. నారాయణన్ మూస్‌గారు, ఆయుర్వేదిక్ ఫిషియన్, పాలఘాట్.
పతనాపురం, పతనాంతిట్ట తాలూకాలు	వి. ఎస్. పానికర్‌గారు, ప్రొప్రయిటరు, సదానంద ఆయుర్వేదిక్ ఫార్మసీ, పునలూరు.
నార్తు ట్రావెన్కూరు, కొచ్చిన్ స్టేటు	పున్నెన్ అండ్ కురుప్ (ఇండియా) లిమిటెడ్, కొట్టాయం.
అల్లెప్పి	సి. ఎం. అండ్ సన్సు, ముల్లకాల్, అల్లెప్పి
సౌత్ ట్రావెన్కూరు	సెంట్రల్ ట్రేడింగు అండ్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్, లిమిటెడ్, కొట్టార్, నాగర్‌కోయిల్.
తిరునల్వేలిజిల్లా	పి. ఎస్. నారాయణన్ మూస్‌గారు, నెం. 7, యెంపోరియం బిల్డింగ్సు, తిరునల్వేలి జంక్షన్.

దిగువవారివద్ద కూడ స్టాకులు దొరకును:

1. ఆయుర్వేదిక్ కాంపౌండ్ టించర్సు, లిమిటెడ్, అల్లెప్పి.
2. ఎ. వి. తామస్ అండ్ కో (ఇండియా) లిమిటెడ్, కోయంబత్తూరు.
3. ఎ. వి. తామస్ అండ్ కో (ఇండియా) లిమిటెడ్ శేల్సు డిపో, మధుర.

మైసూరుసంస్థానము, తిరుచునాపల్లి, తంజావూరు తదితర ప్రాతినిధ్యములేనితావులలో డిస్ట్రిబ్యూటర్లుగా నుండుటకు ఆఫర్లు కోరబడుచున్నవి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.